RNI TELTEL/2024/89620

నేటి
# శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక







ఇప్పుడైనా... ఎప్పుడైనా... అద్భుత విజయాలకు ప్రతీక...

RESONANCE

రెజొనెన్స్ VDO's Colony

RESONANCE

SSC-2026లో సాటిలేని మేటి ఫలితాలతో రెజొనెన్స్ విద్యార్థులు

583/600 S.DINESH H.T.No: 2631101298

576/600 SAI BUDHA KOWSHIK H.T.No: 2631101764

575/600 CH.VAMSHI TEJA H.T.No: 2631102741

570/600 B.VARSHITH H.T.No: 2631102242

568/600 P. SRUTHI H.T.No: 2631101362

568/600 B. YAMINI H.T.No: 2631102438

567/600 B. CHARAN H.T.No: 2631101144

567/600 MD. ETESHAM ALI KHAN H.T.No: 2631102340

566/600 K. POOJA H.T.No: 2631102651

565/600 J. JAGADHEESH H.T.No: 2631101146

562/600 M. SURAJ BHARGAV H.T.No: 2631101196

562/600 A. VISHAL H.T.No: 2631102775

558/600 Y. HARSHA CHAITHANYA H.T.No: 2609111531

553/600 G. HARSHITHA H.T.No: 2631102809

547/600 G. AJAY H.T.No: 2631101952

546/600 B. BARADWAJ H.T.No: 2631101648

546/600 B. VIVEK SURYA H.T.No: 2631101902

544/600 Y. GOWTHAM SAI H.T.No: 2631100998

543/600 CH. MRUDVIKA H.T.No: 2631101447

543/600 K. RAJAMAHESWARA REDDY H.T.No: 2631101184

543/600 P. LAXMAN RAM H.T.No: 2631101760

541/600 R. SAI GOWTHAM H.T.No: 2631102162

ADMISSIONS OPEN

ఇంతటి ఘనవిజయాన్ని సాధించిన మా విద్యార్థులకు, అందించిన అధ్యాపకులకు, అధ్యాపకేతర సిబ్బందికి మా హృదయపూర్వక శుభాకాంక్షలు

Nursery to X Day & Residential STRESS FREE EDUCATION హాస్టల్ సౌకర్యం కలదు.

ఖమ్మం జిల్లాలోనే ISO 9001:2008 Certificate కలిగిన ఏకైక విద్యాసంస్థ

Resonance Info School

VDO's Colony, KHAMMAM.


9989348202, 8886662282.

Adswans 9248004177

RNI TELTEL/2024/89620

నేటి
# శుభోదయం
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

ప్రచురణ : తెలంగాణ, సంపుటి 02, సంచిక 30, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, శుక్రవారం - 01 - మే - 2026 , వెల రూ.5/-






# రూ.వెయ్యి కోట్లు విడుదల

## పెండింగు బిల్లుల కోసం ఉత్తర్వులిచ్చిన ఆర్థికశాఖ: భట్టి విక్రమార్క వెల్లడి

★గత అక్టోబరు వరకూ ఉన్న జీపీఎఫ్ బకాయిల చెల్లింపు

★గతంలో నెలకు రూ.700 కోట్లు ఇవ్వగా.. ఈ నెల నుంచి ఆ మొత్తాన్ని రూ.1000 కోట్లకు పెంచింది

★పేద విద్యార్థులు ఎదుర్కొంటున్న స్కాలర్‌షిప్‌ల సమస్య పరిష్కారానికి ప్రభుత్వం సానుకూల దృక్పథంతో ఉంది



హైదరాబాద్: ఉద్యోగుల పెండింగు బిల్లుల చెల్లింపులపై రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాబోయే వంద రోజుల్లోగా రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలన్నీ చెల్లించాలని ఇటీవల మంత్రివర్గం తీసుకున్న నిర్ణయం అమల్లో భాగంగా తొలి విడతలో రూ.వెయ్యి కోట్లు విడుదల చేసింది. గతంలో నెలకు రూ.700 కోట్లు ఇవ్వగా.. ఈ నెల నుంచి ఆ మొత్తాన్ని రూ.1000 కోట్లకు పెంచింది. 2025 అక్టోబరు వరకు ఆర్థికశాఖకు సమర్పించిన రిటైర్డ్ ఉద్యోగుల జీపీఎఫ్ బిల్లులన్నింటికీ చెల్లింపులు పూర్తయ్యాయి. ఇక ఉద్యోగుల వైద్యఖర్చుల బిల్లులను పెండింగు లేకుండా ఏ రోజుకారోజే ఆర్థికశాఖ చెల్లిస్తోంది. పదవీ విరమణ ప్రయోజనాల కోసం ఎదురు చూస్తున్న వేల మంది రిటైర్డ్ ఉద్యోగులకు బకాయిలు విడుదలయ్యాయి. బకాయిల చెల్లింపులపై ప్రభుత్వ చిత్తశుద్ధికి నెలవారీ ఇచ్చే నిధుల పెంపుదలే నిదర్శనమని ఆర్థికమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఉద్యోగ వర్గాల సంక్షేమంపై ప్రభుత్వం సానుభూతితో మిగతా..2లో

# నేడు కృష్ణా జిల్లాలో చంద్రబాబు పర్యటన...

శుక్రవారం కృష్ణా జిల్లాలో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన

పమిడిముక్కలలో 'పేదల సేవలో' కార్యక్రమంలో పాల్గొననున్న సీఎం

మేడే సందర్భంగా భవన నిర్మాణ కార్మికులతో ప్రత్యేక ముఖాముఖి

గుడ్లవల్లేరులో ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రిని ప్రారంభించనున్న చంద్రబాబు

ఎన్టీఆర్ భరోసా లబ్ధిదారులకు పింఛన్లు అందించి వారితో ముచ్చటించనున్న ముఖ్యమంత్రి



అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు (మే 1) శుక్రవారం కృష్ణా జిల్లాలో విస్తృతంగా పర్యటించనున్నారు. ఒకే రోజు పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటూ బిజీబిజీగా మిగతా..2లో



# రైతుల బాధలు పట్టవా?

- కనీసం మహబూబ్‌నగర్ జిల్లాకైనా ఒక్క మంచి పని చేశారా?..
- "విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఇవ్వకుండా వారి భవిష్యత్తును సీఎం రేవంత్‌రెడ్డి గందరగోళంలోకి నెడుతున్నారు
- సీఎంపై కేటీఆర్ విమర్శలు
- కల్వకుర్తి నియోజకవర్గం నుంచి భారాసలో చేరికలు

## ఆపరేషన్ సిందూర్ నిలిపివేతపై రాజ్‌నాథ్ సింగ్ కీలక వ్యాఖ్యలు



ఆపరేషన్ సిందూర్ నిలిపివేత భారత్ సొంత నిర్ణయమని వెల్లడి

అవసరమైతే సుదీర్ఘ యుద్ధానికి సిద్ధంగా ఉన్నామన్న రాజ్‌నాథ్ సింగ్

ఆపరేషన్ నిలిపివేయడం వెనుక వ్యూహం ఉందన్న కేంద్రమంత్రి

2లో

## అమెరికాతో పాకిస్థాన్ డబుల్ గేమ్?.. ఇరాన్‌కు అండగా కీలక నిర్ణయం!




అమెరికా, ఇరాన్ మధ్య మధ్యవర్తిత్వం వహిస్తున్న పాకిస్థాన్

ఇరాన్‌తో వాణిజ్యం కోసం ఆరు భూమార్గాలను తెరిచిన పాక్

ట్రంప్ 'గరిష్ఠ ఒత్తిడి' వ్యూహాన్ని దెబ్బతీసే చర్యగా విమర్శలు

2లో

# 'టీఆర్ఎస్' నాకు రాసిపెట్టి ఉందేమో

తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్)కు ఈసీ ఆమోదం

టీఆర్ఎస్‌కు ఆమోదం లభించడం సంతోషంగా ఉందన్న కవిత

తెలంగాణ అస్తిత్వ పరిరక్షణ ధ్యేయంగా పనిచేస్తానని ట్వీట్




హైదరాబాద్: 'టీఆర్ఎస్ పార్టీ నాకు రాసి ఉందేమో' అని కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. కవిత ప్రకటించిన రాజకీయ పార్టీ 'టీఆర్ఎస్'కు కేంద్ర ఎన్నికల సంఘం ఆమోదముద్ర వేసింది. అయితే తెలంగాణ రాష్ట్ర సేనకు బదులు తెలంగాణ రక్షణ సేన పేరును ఆమోదించింది. టీఆర్ఎస్ పార్టీకి అనుమతిస్తూ బంజారాహిల్స్‌లోని కవిత నివాసంలో ఎన్నికల సంఘం అధికారులు ఆమెకు లేఖను అందజేశారు. ఈ నేపథ్యంలో, 'టీఆర్ఎస్'కు ఆమోదం తెలపడంపై కవిత 'ఎక్స్' వేదికగా స్పందించారు. తొలుత తాను సూచించిన తెలంగాణ రాష్ట్ర సేనకు బదులు తెలంగాణ రక్షణ సేనకు ఈసీ ఆమోదం తెలిపింది. అయితే రెండింటి సంక్షిప్త నామాలు 'టీఆర్ఎస్' కావడంతో కవిత హర్షం వ్యక్తం చేశారు. "తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్)కు కేంద్ర ఎన్నికల సంఘం ఆమోదం తెలిపిందని తెలంగాణ సమాజానికి తెలియజేస్తున్నాను. టీఆర్ఎస్‌కు ఆమోదం లభించడం సంతోషంగా ఉంది. రెండు దశాబ్దాలుగా తెలంగాణ సాంస్కృతిక పరిరక్షణ, పునరుజ్జీవం కోసం నేను చేసిన కృషిని కొనసాగిస్తూ, ఇక ముందు కూడా తెలంగాణ అస్తిత్వ పరిరక్షణే ధ్యేయంగా అంకితభావంతో పనిచేస్తానని తెలియజేస్తున్నాను" అని కవిత పేర్కొన్నారు. జనవరి 2026లో జాతీయ ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా ఐదు పేర్లతో దరఖాస్తు చేసుకున్నామని, అందులో మూడవ ప్రాధాన్యత గా మేము ఇచ్చిన పేరును ఈసీ ఆమోదించడం కేవలం యాదృచ్ఛికమని పేర్కొన్నారు. 'టీఆర్ఎస్' నాకు రాసి పెట్టి ఉందేమో అని పేర్కొన్నారు.



2లో

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన తెలంగాణ నూతన డీజీపీ సీవీ ఆనంద్

కొత్త డీజీపీగా బాధ్యతలను స్వీకరించిన సీవీ ఆనంద్

కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సీఎంను మర్యాదపూర్వకంగా కలిసిన డీజీపీ

శాంతిభద్రతలను కాపాడటంలో రాజీ పడకుండా పనిచేస్తానని సీఎంకు హామీ



## 'అమ్మఒడి' తల్లిపాల ఫీడింగ్ కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి సీతక్క

బహిరంగ ప్రదేశాల్లో శిశువులకు పాలు పట్టే సమయంలో ఇబ్బంది పడుతున్న తల్లులు

కాచిగూడ బస్ టెర్మినల్‌లో తల్లిపాల ఫీడింగ్ కేంద్రాన్ని ప్రారంభించిన సీతక్క

రాష్ట్ర వ్యాప్తంగా ఇలాంటి కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్న మంత్రి

దత్తత విషయంలో తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిక

హైదరాబాద్: పిల్లల దత్తత విషయంలో తల్లిదండ్రులు అత్యంత జాగ్రత్తగా ఉండాలని, మధ్యవర్తుల మాటలు నమ్మి మోసపోవద్దని తెలంగాణ మంత్రి సీతక్క సూచించారు. దత్తత తీసుకోవాలనుకునే వారు అధికారికంగా మిగతా..2లో



2లో

## ప్రజల కష్టాల కన్నా అమరావతి పనులకే ప్రాధాన్యమా?: షర్మిల

రాష్ట్రంలో ఇంధన కొరతపై ప్రభుత్వంపై వైఎస్ షర్మిల విమర్శలు

ప్రజలు, రైతులను కాదని కాంట్రాక్టర్లకు ప్రాధాన్యత ఇస్తున్నారని ఆరోపణ

అమరావతి కాంట్రాక్టర్ల కోసం డీజిల్ కోరడాన్ని తప్పుబట్టిన షర్మిల

ముందు ప్రజలకు ఇంధనం అందించాలని ప్రభుత్వానికి డిమాండ్



2లో

## మాజీ డీజీపీ శివధర్ రెడ్డిపై నూతన డీజీపీ సీవీ ఆనంద్ ప్రశంసలు

32 ఏళ్ల సర్వీసులో శివధర్ రెడ్డి సాధించిన విజయాలను కొనియాడిన సీవీ ఆనంద్

నక్సలిజం ప్రాబల్యం ఉన్న ప్రాంతాల్లో ఆయన పోషించిన పాత్రపై ప్రశంసలు

ఆయన అమలు చేసిన సంక్షేమ పథకాలు పోలీసు కుటుంబాలకు ఎంతో మేలు చేశాయన్న నూతన డీజీపీ

# మోదీ హైదరాబాద్ పర్యటన..

## కీలక విషయాలను వెల్లడించిన కిషన్ రెడ్డి

మే 10న హైదరాబాద్ వస్తున్న ప్రధాని మోదీ

రాష్ట్రంలో రూ. 7,823 కోట్ల విలువైన పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారన్న కిషన్ రెడ్డి

రూ. 85 వేల కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టులు వివిధ దశల్లో ఉన్నాయని వెల్లడి



హైదరాబాద్: తెలంగాణ అభివృద్ధిపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ మే 10వ తేదీన తెలంగాణలో పర్యటించనున్నట్లు ఆయన మీడియాకు తెలియజేశారు. మిగతా..2లో

## ఆమె వేదనను ఏదీ పూడ్చలేదు.. 15 ఏళ్ల బాలిక గర్భవిచ్ఛిత్తి కేసులో కేంద్రంపై సుప్రీంకోర్టు ఆగ్రహం



2లో

ఆమె పడిన వేదనను ఏదీ భర్తీ చేయలేదని చీఫ్ జస్టిస్ వ్యాఖ్య

కోర్టు తీర్పును సవాలు చేసే హక్కు ప్రభుత్వానికి లేదని స్పష్టీకరణ

## 62 మంది చిన్నారులకు సైకిళ్లు పంపిణీ చేసిన జగ్గారెడ్డి



నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి:పేర్లు నమోదు చేయించుకున్న చిన్నారులకు విడతల వారీగా సైకిళ్ల పంపిణీ కార్యక్రమం సంగారెడ్డి పట్టణంలోని వివిధ పాఠశాలల్లో చదువుతున్న 62 మంది చిన్నారులకు జగ్గారెడ్డి ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు తమ కార్యాలయంలో పేర్లను నమోదు చేయించుకున్న విద్యార్థులకు విడతల వారీగా సైకిళ్లు అందిస్తున్నామని వివరించారు. సైకిళ్ళ పంపిణీ సందర్భంగా చిన్నారులతో జగ్గారెడ్డి ముచ్చటించారు. తాము ఇంటి నుంచి పాఠశాలకు పోయి వచ్చేందుకు ఈ సైకిళ్ళు కావాలని అడిగినట్లు విద్యార్థులు జగ్గారెడ్డికి వివరించారు. 25మంది బాలికలు, 37 మంది బాలురకు సైకిల్స్ పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చేర్యాల ఆంజనేయులు, జార్జ్ మాథ్యూస్, కూన సంతోష్, కిరణ్ గౌడ్, శ్రీకాంత్, మహేష్ ముదిరాజ్, రాజు, సుదీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీ వలలో ఫారెస్ట్ బీట్ అధికారి

**– రూ పది వేలు లంచం తీసుకుంటు ఉండగా పట్టుకున్న ఏసీబీ డి ఎస్పీ వై. రమేష్**



ఖమ్మం, గుండాల, నేటి శుభోదయ ::: పోడు రైతు నుండి రూ పది వేలు లంచం తీసుకుంటు ఉండగా ఏసీబీ డి ఎస్పీ వై. రమేష్ ఆధ్వర్యంలో గురువారం దాడి చేసి ఓ ఫారెస్టు బీట్ అధికారిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. రైతు నుండి పది వేలు లంచం తీసుకుంటుండుగా గుండాల మండలం, నడిమిగూడెం ఫారెస్టు బీట్ అధికారి బానోతు నరేష్ ఏసీబీ కి పట్టుబడ్డారు. మారు మూల గ్రామాల నుండి ఏసీబీ కి ఫిర్యాదులు అందె స్థాయిలో ఏసీబీ ఉందని డి ఎస్పీ వై. రమేష్ తెలిపారు. ప్రజలను చైతన్య వంతులను చేస్తున్నామని చెప్పారు. ఫిర్యాదు రాగానే స్పందించడం తో ప్రజల్లో అవేర్నెస్ బాగా పెరిగింది. గుండాల మండలం సాయనపల్లి లో పోడు రైతును ఇబ్బంది పెట్టకుండా ఉండేందుకు ఈ లంచం తీసుకుంటున్న బీట్ అధికారి ఏసీబీ కి చిక్కారు.

## గాదరి హాసినికి మంత్రి లక్ష్మణ్ కుమార్ ఘనసన్మానం

**– ఎస్ఎస్సి ఫలితాలలో గౌలిదొడ్డి గురుకులంలో ద్వితీయ ర్యాంక్**



తిరుమలాయపాలెం, నేటి శుభోదయ ::: తిరుమలాయపాలెం మండల పరిధిలోని జల్లేపల్లి గ్రామానికి చెందిన గాదరి వెంకన్న, సుమలతల ద్వితీయ పుత్రిక గాదరి హాసిని ని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ ఘనంగా సన్మానించారు. గాదరి హాసిని హైదరాబాద్(రంగారెడ్డి ) గౌలిదొడ్డి గురుకుల పాఠశాల పదవ తరగతి చదివి బుధవారం వెలువడిన పరీక్షా ఫలితాలలో 600/581 మార్కులు సాధించి గౌలిదొడ్డి గురుకుల పాఠశాల యందు ద్వితీయ స్థానం పొందింది. ఈ సందర్భంగా గురువారం తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ విచ్చేసారు . కార్యక్రమంలో భాగంగా గురుకుల పాఠశాల ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచిన వారిని సన్మానించారు. ద్వితీయ స్థానంలో నిలిచిన గాదరి హాసిని కి మంత్రి పూల బొకే అందించి శాలువా కప్పి, గౌరవ సత్కార మెడల్ వేసి ఘనంగా సన్మానించారు. మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం జల్లేపల్లి గ్రామానికి చెందిన నిరుపేద దంపతులు (ఆటో డ్రైవర్) కూతురు గాదరి హాసిని గురుకులంలో ద్వితీయ స్థానం సాధించినందుకు ఎంతో సంతోషంగా ఉందని ప్రైవేటు పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలలు ఎంతో గొప్ప ఫలితాలు సాధిస్తున్నాయని ఇలాంటి వారు మంచి ప్రతిభ చూపించటం ప్రభుత్వానికే వన్నెతెచ్చే విధంగా ఇంకా గొప్ప చదువులు చదివి వారు అనుకున్నా లక్ష్యాన్ని చేరుకుని ఉన్నత అధికారులుగా కొలువులు పొందాలని ఆయన ఆకాంక్షించారు. మంత్రి లక్ష్మణ్ కుమార్ విద్యార్థినిని లక్ష్యం ఏమిటని అడుగగా సివిల్స్ సాధించడమే తన ఏకైక కోరికని హాసిని తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాలల( టీజీఎస్ డబ్ల్యు ఆర్ ఈ ఐ ఎస్ ) కార్యదర్శి విజయేంద్ర బోయి(ఐఏఎస్), ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్సీ డి విభాగం సబ్య సాచి ఘోష్ (ఐఏఎస్ ), ప్రిన్సిపాల్ కల్పన, హాసిని అన్న చింతమల్ల వంశీ, గురుకుల పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మెకానిక్ కూతురుకు మ్యారేజ్ కానుక



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం కార్పొరేషన్ టూ వీలర్ మెకానిక్ సోదరుడు బి కే బజారు కి చెందిన గరేపల్లి నరేందర్ గత 25 సంవత్సరాలుగా మెకానిక్ తో కొనసాగుతూ ఉన్నాడు. గర్రెపల్లి నరేందర్, నర్మదా దంపతుల కూతురు ఇషిత కూతురుకు పెళ్ళికానుకగా పదివేల రూపాయలు చెక్కును ఖమ్మం కార్పొరేషన్ టూ వీలర్ మెకానిక్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం అందించడం జరిగింది. ఖమ్మం కార్పొరేషన్ టూవీలర్ మెకానిక్ యూనియన్ అధ్యక్షులు వంగాల కొండలరావు మాట్లాడుతూ యూనియన్ లో సభ్యత్వం కలిగిన ప్రతి మెకానిక్ కూతురు పెళ్లికి పదివేల రూపాయలు చెక్కును అందించబడుతుంది అని తెలిపారు. గతంలో లక్ష ఇరవై వేలు పెళ్ళికానుక అందించామని తెలిపారు. మొత్తం ఇప్పటివరకు ఆడపిల్లల పెళ్ళికానుకగా 13 మందికి పెళ్ళికానుకగా ఒక లక్షా ముప్పై వేల రూపాయలు అందించాం అని తెలిపారు. ప్రతి ఒక్క మెకానిక్ యూనియన్ లో సభ్యత్వం కలిగి ఉండాలని కోరారు. సభ్యత్వం కలిగిన మెకానిక్ సోదరులకు యూనియన్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు తట్కునూరి బ్రహ్మచారి, సహాయ కార్యదర్శి గడ్డం లాలయ్య, ప్రచార కార్యదర్శి షేక్ అబ్బాస్, ఎర్రోజ్ నరేష్, మేడి పాండు, రమేష్, అశోక్, గాలిబ్, నరసింహారావు, రవి, మెకానిక్ సోదరులు పాల్గొన్నారు.

# నేడే ప్రపంచ కార్మికుల మే డే సంబరాలు

రాజేంద్రనగర్,ఏప్రిల్ 30(నేటి శుభోదయ):మే దినోత్సవం లేదా మే డే ప్రతి సంవత్సరం మే1వ తేదీన జరుపుకునే స్మారక దినం.ప్రజా శెలవుదినం.చాలా దేశాలలో మే దినం,అంతర్జాతీయ కార్మిక దినోత్సవం లేదా కార్మిక దినోత్సవంతో ఏకీభవిస్తాయి.ఇవి అన్నీ కూడా కార్మికుల పోరాటం,కార్మికుల ఐక్యతను గుర్తిస్తాయి.కొన్ని పురాణగాథలు కొన్ని రోజులను పండుగలుగా మార్చాయి.కొన్ని జాతీయ సంఘటనలు ఆ సమాజానికి పర్వదినాలు అవుతాయి.కొందరు మహనీయులు తమ రక్తాన్ని చిందించి కొన్ని రోజులను చారిత్రాత్మక రోజులుగా మారుస్తారు.మే డే ఒక చారిత్రాత్మక చైతన్య దినం. చికాగోలో వున్న కొంతమంది రక్తతర్పణం చేసి కేవలం తమ దేశంలో వుండే కార్మికవర్గానికే కాకుండా ప్రపంచానికంతటికీ కొత్త వెలుగును అందించారు.ప్రజల శ్రమను రోజుల తరబడి దోచుకున్న సమయంలో మేమూ మనుషులమే,మా శక్తికి కూడా పరిమితులుంటాయి.ఈ చాకిరీ మేం చేయలేమని పని ముట్లు కింద పడేసి ఎనిమిది గంటల పని దినం కోసం పోరాడటం,చివరకు ప్రాణాలను సైతం తృణప్రాయంగా త్యజించడం






కార్మిక వర్గ పోరాట పటిమకు నిదర్శనం.24 గంటలలో ఎనిమిది గంటలు పని,ఎనిమిది గంటలు విశ్రాంతి (రెస్టు),ఇంకా ఎనిమిది గంటలు రిక్రీయేషన్ అన్నవి ఈ పోరాటం ద్వారా సాధించుకున్నారు.ఇది పారిశ్రామిక యుగం ఏర్పడిన తర్వాత కలిగిన మార్పు.యాంత్రికయుగం రాకముందు మనిషి గంటలకొద్దీ పనిచేసేవాడు.అదొక బానిస బతుకు.మనిషి తన విజ్ఞాన పరిశోధనల మూలంగా యంత్రాలను సృష్టించుకున్నాడు.యాంత్రిక యుగంలో క్యాపిటలిజం ఏవిధంగా పెరిగిందో అదే స్థాయిలో సామాజిక స్పృహ,చైతన్యం కూడా పెరిగాయి.అందువల్లనే పనిగంటల పోరాటం వచ్చింది.కానీ భారతదేశంలో చికాగో కంటే ముందే,కలకత్తాలో కార్మికులు నిర్ణీత పనిగంటల కోసం హౌరా రైల్వేస్టేషన్‌లో 1862లో సమ్మెచేశారు.అప్పటివరకు ఆ రైల్వే కార్మికులు 10 గంటలు పనిచేసేవారు.అప్పుడే బెంగాల్ పత్రికల్లో పాలకవర్గానికి చెందిన అధికారులు ఎన్ని గంటలు పనిచేస్తారో మేము కూడా అన్ని గంటలే పనిచేస్తామని డిమాండ్ చేశారు.కాగా,అది విస్తృత స్థాయిలో ప్రజా పోరుగా మారలేదు.కాబట్టి ఆ సంఘటన ఉద్యమ స్వరూపాన్ని అందుకోలేదు.1923లో మొదటిసారి భారతదేశంలో ‘మే డే’ను పాటించడం జరిగింది.1920లో ట్రేడ్ యూనియన్ ఏర్పడటం మూలంగా అప్పటినుంచే కార్మికవర్గంలో చైతన్యం పెరగడం మొదలైంది.అప్పటినుండి ‘మే డే’ను పాటించడం జరుగుతుంది.కానీ అసంఘటిత కార్మికవర్గం అన్ని రంగాల్లో వచ్చింది.1985 తర్వాత చోటుచేసుకున్న ప్రైవేటైజేషన్,లిబరలైజేషన్,గ్లోబలైజేషన్ పరిణామాల వల్ల అసంఘటిత కార్మికవర్గాల కార్మిక చట్టాలు అమలుకు నోచుకోవడంలేదు.ముఖ్యంగా,ఐ.టి.రంగంలో ఎంతోమంది ఆడపిల్లలు,యువకులు పనిచేస్తున్నారు.ఈనాడు మార్కెట్ శక్తులు ఎక్కడ శ్రమను దోచుకునే అవకాశం వుంటే అక్కడ కంపెనీలు పెడుతున్నారు.అమెరికాలో వున్న కంపెనీలు అక్కడ ప్రజాచైతన్యం ఉన్నది కాబట్టి కార్మిక చట్టాలు అమలుకానటువంటి ఇండియాలో కంపెనీలు పెడుతూ వాళ్ళచే 10,12 గంటలు పనిచేయిస్తున్నారు.మాదాపూర్‌లోని హైటెక్ సిటీలో విద్యావంతులైన యువత ఈనాడు శ్రమ దోపిడీకి బలవుతున్నది.రాత్రుళ్లు ఆడపిల్లలను భద్రతలేకుండా ఇళ్ళకు పంపించడం మూలంగా నేరాల సంఖ్య కూడా పెరుగుతున్నది.పెట్టుబడిదారీ వ్యవస్థ వున్నంతవరకు శ్రమదోపిడీ,ఎక్కువ పనిచేయించుకోవడం సర్వసాధారణం.కార్మిక చట్టాలను ఐ.టి.రంగంలో కూడా అమలుకై పోరాటం ఈనాడు అత్యంత అవసరం.కార్మిక చట్టాలు అమలు చేయబోమని పాలకవర్గాలు బహుళజాతి కంపెనీలకు హామీలిస్తూ ద ే శ ం ల ో క ి స్వాగతిస్తున్నాయి.అసంఘటితరంగంలో అయితే సరేసరి.ఇటీవల ప్రభుత్వం కాంట్రాక్టు,పార్ట్‌టైం ఉద్యోగుల పేరుతో ప్రవేశపెట్టిన ఔట్--సోర్సింగ్‌లోను కార్మిక చట్టాల నియమాలు అమలులో లేవు.ఉదాహరణకు..ఇంటర్మీడియట్ వ్యవస్థలో రెగ్యులర్ ఉద్యోగుల కన్నా కాంట్రాక్టు ఉద్యోగులే అధికమైనారు.అంతేకాకుండా ప్రభుత్వరంగంలో పనిచేసే ఉద్యోగుల సంఖ్య కూడా క్రమంగా తగ్గిపోయింది.అందుకు నిదర్శనమే పై ఉదాహరణ.నిరుద్యోగాన్ని,బలహీనతలను ఆసరా చేసుకొని వాళ్ళచే 10,12 గంటలు పనిచేయిస్తున్నారు.ఇది విద్యా,వైద్య రంగాల్లో ప్రయివేటీకరణ పెరిగిన కొద్దీ సర్వీసు భద్రత తక్కువవుతుంది కాబట్టి శ్రమదోపిడీ కూడా పెరుగుతుంది. వెనుకటికి స్కూళ్ళు 10 నుండి 14గంటల వరకు పనిచేసేవి.పిల్లవాణ్ణి ఆరు గంటల కంటే ఎక్కువ చదివించకూడదని విద్యావేత్తలు,పరిశోధకులు చెబుతున్నా,సెమీ రెసిడెన్షియల్,రెసిడెన్షియల్ పేర పాఠశాలలు సర్వసాధారణమైపోయాయి.ఆ టీచర్స్ నోరు మెదపకుండా 12 గంటలు పనిచేయాల్సిన పరిస్థితి వచ్చింది.ప్రపంచీకరణ వలన వంద సంవత్సరాల క్రితం సాధించిన కనీస డిమాండ్లు కూడా ఈనాడు అమలుకు నోచుకోవడంలేదు.1886లో ఆరంభమైన ఈ ఉద్యమం వందేళ్ళ పండగ జరుపుకుంది.ప్రపంచంలో ఎనిమిది గంటల పనికోసం చేసిన పోరాటం పెట్టుబడిదారీ వర్గం పతనానికి ఆరంభమవుతుందనుకున్నాం. కానీ మళ్ళీ మార్కెట్ శక్తులు పాత పరిస్థితులకు ప్రాణప్రతిష్ఠ చేస్తున్నాయి.ఆనాటి కార్మికవర్గ చైతన్యం మరోసారి వెల్లివిరుస్తుందని, ఈ మే డే నాడు కొత్త స్ఫూర్తిని రగిలిస్తుందని ఆశిద్దాం.ప్రపంచీకరణ, సామ్రాజ్యవాదం, పెట్టుబడిదారులు, బహుళజాతి కంపెనీలు,మొదలైన పీడక వర్గాలు శ్రామిక దోపిడీకి, కార్మిక చట్టాల ఉల్లంఘనకు సంఘటితమవుతున్న ఈ తరుణంలోనే ప్రపంచ కార్మికవర్గం ఆ శక్తులను ప్రతిఘటించేందుకు ద్విగుణీకృత ఉత్సాహంతో పోరాడాలి. ప్రపంచ శాంతిని అసలు ఈ భూగోళాన్నే కాపాడుకోవాల్సిన అవసరం కూడా ఉంది.అందుకు కార్మిక శ్రేణులు ఏకం కావాల్సిన చారిత్రక సందర్భం కూడా ఇదే అని కార్మికు లోకం గొంతు ఎత్తి నినాదిస్తుంది.

## - నీట్ (యుజి) పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బిఎన్ ఎస్ ఎస్ అమలు

**పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు, పరిసరాలలో పోలీస్ పెట్రోలింగ్**

**– పోలీస్ కమిషనర్ సునీల్ దత్**

ఖమ్మం, నేటి శుభోదయ ::: మే 3వ తేదిన ఖమ్మం కమిషనరేట్ పరిధిలో నిర్వహించే నీట్ (యుజి) -2026 పరీక్షల సందర్భంగా అయా పరీక్ష కేంద్రాల వద్ద మధ్యాహ్నం 12 గంటల నుండి రాత్రి 7:00 గంటల వరకు సెక్షన్ 163 బిఎన్ ఎస్ ఎస్ యాక్ట్ -2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా వుండరాదని సూచించారు. అదేవిధంగా ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, దర్నలు, ప్రచారాలు నిర్వహించరాదని పెర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు ముసివేయాలని సూచించారు. పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు తో పాటు ట్రాఫిక్ ఆంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పకడ్బంది చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. నీట్ (యుజి) 2026 పరీక్ష కేంద్రాలు ఎస్ ఆర్ అండ్ బిజిఎన్ఆర్ డిగ్రీ కళాశాల, ఎన్ టి ఆర్ సర్కిల్, ఇల్లందు రోడ్డు, ఖమ్మం. ప్రభుత్వం హై స్కూల్, శాంతి నగర్, చర్చి కంపౌండ్, మిషన్ హాస్పిటల్ సమీపంలో, ఖమ్మం. ప్రభుత్వ హై స్కూల్, ఎన్ఎస్పి కాలనీ, ఎన్ఎస్టి రోడ్, నిర్మల్ హృదయ్ స్కూల్ సమీపంలో, ఖమ్మం, ప్రభుత్వం మహిళ డిగ్రీ కాలేజ్, రాధాకృష్ణ బ్లాక్, రైల్వే స్టేషన్, ఖమ్మం. యూనివర్శిటీ పిజి కాలేజ్ ఫర్ ఉమెన్, ఎన్‌టిఆర్ సర్కిల్, ఇల్లందు రోడ్డు, ఖమ్మం. కేంద్రీయ విద్యాలయం, కరుణగిరి సమీపంలో, పోలేపల్లి, ఖమ్మం రూరల్.గవర్నమెంట్ హై స్కూల్ నయాబజార్ ఖమ్మం.

## పెట్రోల్ బంక్ యజమానులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ అంకిత్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 29,( నేటి శుభోదయ), జిల్లాలో తలేత్తున్నటువంటి పెట్రోల్, డిజిల్ లబ్యత గురరింంచి కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ పెర్రోల్ బంక్ యజమానులతో ఎల్ పి జి డిస్ట్రిబ్యుటర్స్ తో సమీక్షా సమవేషము నిర్వహించి నారు, కలెక్టర్ సదరు పెట్రోల్ బంక్ యజమానులతో ప్రజలు పడుతున్నటువంటి అవస్థలను తెలియ చేసారు, పెట్రోల్ బంక్ లు నిర్వాహకులు ప్రజలకు అన్ని వేళల అందుబాటులతో ఉండి డిజిల్, పెట్రోల్ ఎల్ పి జి అందివ్వాలని తెలియ చేస్తారు. చమురు కంపెనీ ల నుండి ఉత్పత్తులు సకాలములో ఇండెంట్ లు పెట్టి ముందోస్తూగా పెట్రోల్ డిజిల్ బంక్ లలో సమృద్ధిగా ఉంచుకోవాలని సూచించారు. చమురు కంపెనీ లకు సంబందించిన బి పీ సీ ఎల్, ఐ ఓసీల్ సేల్స్ ఆఫీసర్ లు ఈ సమావేశానికి హాజరుకాగ హెచ్ పీ సీ ఎల్ సేల్స్ ఆఫీసర్ సమావేశానికి హాజరు కానందుకు సరియైన వివరములు తెలియలేదని వారురానందు కు కారణాలు అడిగారు. పెట్రోల్ బంక్ నిర్వాహకులు వారు తాము ఇండెంట్ లు పెట్టిన కూడా చమురు కంపెనీ లు సకాలములో పెట్రోల్, డిజిల్ పంపిణీ చెయ్యట్లేదు అని తెలియ చేసారు. పెట్రోల్ బంక్ నిర్వాహకులు వారు పెట్టిన ఇండెంట్ లను నిర్వాహకులకు తెలియ కుండానే ఇండెంట్ లను రద్దు చరేసి మరల కొత్తవి పెట్టమంటున్నారని దీని వల్ల వారికి పెట్రోల్ ఉత్పత్తులు సకాలములో అందట్లేదు అని తెలియ చేసారు. కలెక్టర్ ఈ వివరములు అన్ని తెలుసుకుని ప్రజలందరికి పెట్రోల్ ఉత్పత్తులు నిత్యవసరాలకు, వ్యవసాయ అవసరాల కు, పరిశ్రమల అవసరాలకు ఆటంకము లేకుండా అందచేయాలనీ ఈ ఉత్పత్తులు బ్లాకు మార్కెటింగ్ కాని, అక్రమముగా అధిక రేట్ లకు అమ్మడము కాని చేయరాదని హెచ్చరించారు, ఎవరైనా



ప్రజలకు ఇబ్బంది కలిగించే చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేసిన చో చట్ట ప్రకారము గ కట్టిన చర్యలు తీసుకుంటామని డీలర్లకు డిస్ట్రిబ్యుటర్స్ ని హెచ్చరించారు.ఈ కార్యక్రమము లో అంకిత్, కలెక్టర్ ౘ జిల్లా మేజిస్ట్రేట్, డి. వేణుగోపాల్, అదనపు కలెక్టర్, ఎ.ప్రేం కుమరోర్, జిల్లా పౌర సరఫరాల అధికారి పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ దివాకర ను కలిసిన జంతు సంక్షేమ సంఘం బాధ్యులు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా జంతు సంక్షేమ సంఘం సభ్యులు గురువారం జిల్లా నూతన కలెక్టర్ దివాకర ని ఖమ్మం కలెక్టర్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. జిల్లా వ్యాప్తంగా జంతు సంరక్షణకు సంబంధించి తీసుకుంటున్న పలు చర్యలు కలెక్టర్ దివాకర దృష్టికి తీసుకురావడం జరిగింది. ముఖ్యంగా జిల్లాలో కొన్ని ప్రాంతాలలో వీధి కుక్కలను సామూహికంగా హతమారుస్తున్నారని నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న కొన్ని చర్యలను కలెక్టర్ దృష్టికి తీసుకురావడం జరిగింది. భవిష్యత్తులో అటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. సభ్యుల అభ్యర్థులకు సానుకూలంగా స్పందించిన కలెక్టర్ త్వరలోనే జంతు సంరక్షణ సభ్యులతో సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ కి బృందం సభ్యులు పూల మొక్కను అందించడం జరిగింది. సభ్యులు శర్మ, లక్ష్మణ్, శ్రీనివాస్, విక్రం, లక్ష్మయ్య, కవిత తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తాం



రామగుండం, నేటి శుభోదయ ::: రామగుండం నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సహకారంతో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రజా సమస్యల పరిష్కారానికి క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ సేవలందిస్తున్న నగర మేయర్ మహంకాళి స్వామి సేవలు అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ యువసేన నాంపల్లి రాజ్ పేర్కొన్నారు.ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, పారిశుద్ధ్యం, తాగునీరు, రోడ్లు వంటి సమస్యలను వెంటనే గుర్తించి పరిష్కరించే దిశగా మేయర్ తీసుకుంటున్న చర్యలు ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయని అన్నారు. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ నాయకత్వంలో రామగుండం ప్రాంతం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని తెలిపారు. ఇలాగే మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు మరింత చేరువ కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు నాంపల్లి రాజ్ తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్లకు మొగ్గు పోసిన కాంగ్రెస్ నాయకులు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఏప్రిల్ 30 నేటి శుబోదయ: డొంకేశ్వర్ మండల కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాపంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగముగా ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గోడిసెరమ్ భూమేష్ రెడ్డి ఆధ్వర్యంలో లబ్ధిదారులు కండెల స్వాతి సాయి కిరణ్,కండెల లక్ష్మి రాజన్న ల ఇండ్లకు మొగ్గు పోయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అనిత శ్రీనివాస్,ఉప సర్పంచ్ దడిగే సాయన్న,హౌసింగ్ ఏ ఈ,గ్రామ పంచాయతీ సెక్రటరీ శేఖర్ గౌడ్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు,వార్డు మెంబర్లు, సాయినాథ్, బాపురావు,నాగరాజు, గంగాధర్, అశోక్, పోషన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సబ్ కలెక్టర్ సమీక్ష సమావేశం



ఏన్కూరు, నేటి శుభోదయ::ఏన్కూరు మండల కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. పలు అంశాలపై క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సమావేశంలో పెండింగ్ లో ఉన్న రిజిస్ట్రేషన్ స్లాట్లు, భూ భారతి--రెవెన్యూ సదస్సులు, ప్రజా వినతులు, మీ సేవా ధృవ పత్రాల జారీ, ఎన్నికల క్లెయిమ్స్, ప్రభుత్వ భూముల ఆక్రమణలు, పీ పీసీ కేంద్రాల ప్రస్తుత స్థితి తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించారు. సంబంధిత అధికారులతో సమగ్రంగా చర్చించి, పనితీరును మెరుగుపరచడానికి అవసరమైన మార్గదర్శకాలను జారీ చేశారు. ప్రజలకు వేగవంతమైన, పారదర్శక సేవలు అందించాలనే లక్ష్యంతో అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏన్కూర్ తాహ సిల్దార్ సిహెచ్ శేషగిరిరావు, ఆర్ ఐ శ్రీనివాస్, వివిధ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ ఎస్ సి- 2026 ఫలితాలలో టాప్ మార్క్స్ సాధించిన త్రివేణి విద్యార్థులను అభినందించిన కలెక్టర్ దివాకర, డి ఈ ఓ



ఖమ్మం, నేటి శుభోదయ :: 2025 పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన త్రివేణి విద్యార్థులను ఖమ్మం జిల్లా కలెక్టర్ టి ఎస్ దివాకర, డి ఈ ఓ చైతన్య జైనీ అభినందించారు. గురువారం కలెక్టర్ కార్యాలయం, జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో త్రివేణి పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్, డి ఈ ఓ ని కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఫలితాలు సాధించిన విద్యార్థిని, విద్యార్థులను కలెక్టర్, డి ఈ ఓ అభినందించారు. పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు సహకారంతో విద్యార్థులు చేసిన ఉత్తమ కృషి ఫలితంగానే ఈ ఫలితాలను సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ కలెక్టర్, డి ఈ ఓ కు వివరించారు. నగరంలోని త్రివేణి పాఠశాలకు సంబంధించి పరీక్షకు హాజరైన విద్యార్థులలో 600 మార్కులకు గాను 586 మార్కులు సాధించి హరిచందన, హర్షవర్ధన్ ఇద్దరూ టాప్ ప్లేస్ లో నిలిచారని అలాగే వరుసగా దేవీ వెంకట్ సాయి 585, అఖిల్,రోహన్ సాయి 583మార్కులు, శ్యాంశ్రీ ,రిషిత 582 మార్కులు,సాయి దీక్షిత్,రోహిత్ కృష్ణ 581 సాధించి టాప్ ప్లేస్ లో నిలిచారని తెలిపారు. అలాగే 570 కి పైగా 18 మంది విద్యార్థులు 560 కి పైగా 37 మంది విద్యార్థులు, 550 కి పైగా 52 మంది విద్యార్థులు 500 మందికి పైగా 159 మంది విద్యార్థులు, 70 శాతం విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించారని తెలియజేశారు. ఈ సందర్భంగా త్రివేణి పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి విద్యార్థులు సాధించిన విజయాల పట్ల హర్షం వ్యక్తం చేశారు. అంకిత భావం గల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థుల నిరంతర శ్రమ కారణంగానే ఉత్తమ ఫలితాలు సాధించగలిగామని ఆయన అన్నారు. ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ఎస్ఎస్సి లో టాప్ గ్రేడ్లు,మార్కుల సాధనకే పరిమితం కాక జాతీయస్థాయి పోటీ పరీక్షలైన ఐఐటి, నీట్ ,జె ఎస్ ఓ, ఎన్ టి ఎస్ సి ఒలంపియాడ్ వంటి రేపటి పోటీ పరీక్షల్లో కూడా విజయం సాధించేలా పటిష్టమైన పునాదిని ఏర్పరుస్తుందని వారి ఉజ్వల భవిష్యత్తుకు నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రివేణి, కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, త్రివేణి పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ,ముస్తఫా, క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్, ట్రాన్స్పోర్ట్ ఇంచార్జ్ సందీప్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# చావా శ్రీహరి జీవిత ప్రస్థానం



(ఒక స్నేహితుని జ్ఞాపకాలలో)ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం పరిధిలోని మూటాపురం గ్రామ నివాసులు అయిన చావా కృష్ణయ్య, సుశీలమ్మ దంపతులకు నాలుగో సంతానంగా చావా శ్రీహరి జన్మించారు. చిన్ననాటి నుంచే కష్టనష్టాలను ఎదుర్కొంటూ, తన జీవితాన్ని స్వయంగా తీర్చిదిద్దుకున్న వ్యక్తి ఆయన. తన ప్రాథమిక విద్యను మూటాపురం ప్రాథమిక పాఠశాలలో ఐదవ తరగతి వరకు అభ్యసించారు. అనంతరం ఆరవ తరగతి నుండి రాజేశ్వరపురం జడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో చదువును కొనసాగించారు. మూటాపురం నుండి రాజేశ్వరపురం సుమారు 4 కిలోమీటర్ల దూరం ఉండేది. అయినప్పటికీ చదువుపై ఉన్న ఆసక్తి, పట్టుదలతో ఆయన వెనుకడుగు వేయలేదు. తనతో పాటు మరికొంతమంది విద్యార్థులను తీసుకొని, ఆ రూట్ లో బస్సులను నడిపే డ్రైవర్, కండక్టర్లతో వాదులాడి, విద్యార్థులు ఉచితంగా బస్సులో ప్రయాణించే సౌకర్యం కల్పించుకొని స్కూల్‌కు వెళ్లడం ఆయనలోని నాయకత్వ గుణాలకు నిదర్శనం. పదవ తరగతి పూర్తిచేసిన అనంతరం, ఇంటర్మీడియట్ రెండు సంవత్సరాలు నేలకొండపల్లి కళాశాలలో అభ్యసించారు. ఆ తరువాత ఖమ్మంలో డిగ్రీ పూర్తి చేసి తరువాత కొంతకాలం నాయకన్ గూడెం పేపర్ మిల్లులో పనిచేసినా, విద్యపై ఉన్న తపన తగ్గలేదు. తిరిగి చదువును కొనసాగించి బీఈడీ పూర్తి చేశాడు . ఖమ్మంలో డిగ్రీ చదువుతున్న సమయంలో విద్యార్థి సంఘ నాయకుడుగా ఎదిగి ఖమ్మం ఎస్ ఆర్ అండ్ బిజీఎన్ఆర్ డిగ్రీ కళాశాలలో ప్రెసిడెంట్‌గా ఎన్నికై విద్యార్థుల నమ్మకాన్ని గెలుచుకున్నారు. 1981 మే 1వ తేదీన, తన అక్కయ్య కుమార్తె అయిన నంబూరి సరస్వతి ని ఆదర్శవంతంగా వివాహం చేసుకున్నారు. జీవితంలో ఎన్నో అటు పోట్లు ఎదురైనా, ఆయన వెనుదిరగలేదు. రాజకీయాల నుండి వైదొలిగిన అనంతరం కొత్తగా జీవితాన్ని మొదలుపెట్టి, కృషితో ముందుకు సాగి, చివరకు ప్రభుత్వ ఉపాధ్యాయునిగా ఉద్యోగం సంపాదించారు. వేరు వేరు ప్రాంతాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తూ తన స్వగ్రామం లాంటి మల్లెపల్లి పాఠశాలలో ఉపాధ్యాయునిగా సేవలందిస్తూ, అనేక మంది విద్యార్థులకు మార్గదర్శకుడిగా నిలిచారు. ఆయన ఒక విలువలతో జీవించిన ఆదర్శవంతమైన గురువు. నాకు వ్యక్తిగతంగా శ్రీహరి అత్యంత సన్నిహితుడు. ఆయనతో ఉన్న స్నేహబంధం నా జీవితంలో ఒక ప్రత్యేక స్థానం పొందింది. సుమారు మూడు సంవత్సరాల క్రితం ఆయనకు క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ కావడంతో, చికిత్స కోసం అనేక ప్రయత్నాలు చేశారు. ఆ సమయంలో ఆయన నన్ను సంప్రదించి మెడికల్ బిల్లుల విషయంలో సహాయం కోరారు. మేమిద్దరం కలిసి ఆ ప్రక్రియ పూర్తి చేసి, కొంత సహాయం అందింది. అలాగే ఆయనకు ఉన్న కోఆపరేటివ్ సమస్య పరిష్కారానికి సంబంధించి మంత్రి ని కలిసే అవకాశం కూడా కల్పించాను. ఆరోగ్యం క్షీణిస్తున్నప్పటికీ ఆయనలోని ధైర్యం ఎప్పుడూ తగ్గలేదు. నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందేందుకు నా పరిచయం ద్వారా వెళ్లి కొంతకాలం వైద్యం పొందారు. మరణానికి పది రోజుల ముందు కూడా "మరలా నిమ్స్‌కి వెళ్తాను" అని చెప్పిన ఆయన జీవనాశయం ఎంతో గొప్పది. కానీ జీవితం ఎవరి కోసం ఆగదు. 19 ఏప్రిల్ 2026న చావా శ్రీహరి ఈ లోకాన్ని విడిచిపెట్టారు. ఆయన మానవత్వం, కష్టపడే స్వభావం, పట్టుదల, నాయకత్వం, స్నేహబంధం, ఇవన్నీ ఎప్పటికీ మాకు ఆదర్శంగా నిలుస్తాయి. ఆయనతో గడిపిన క్షణాలు, పంచుకున్న అనుభవాలు నా హృదయంలో చిరస్థాయిగా నిలిచిపోతాయి. ఒక గొప్ప మనిషిని కోల్పోయిన బాధ ఉన్నా, ఆయన చూపిన మార్గం మాకు ఎప్పటికీ వెలుగుగా ఉంటుంది. స్నేహితుడు తెలగమళ్ళ గోవిందు.

# మే నెలలో బ్యాంకులకు 9 రోజుల సెలవులు

హైదరాబాద్, నేటి శుభోదయ ::: మే నెలలో బ్యాంకులు మొత్తం 9 రోజులు పాటు తెరుచుకోవు. మే 1న మేడే, మే 27న తేదీ బక్రీద్ సందర్భంగా బ్యాంకులు పనిచేయవు. దీనికి 2, 4 శనివారాలు, ఆదివారాలు అదనం. మే నెలలో 5 ఆదివారాలు రానుండడంతో మొత్తం 9 రోజుల పాటు బ్యాంకులు పనిచేయవు. తేదీలు: మే-1 శుక్రవారం, మే-3 ఆదివారం, మే-9 రెండో శనివారం, మే-10 ఆదివారం, మే-17 ఆదివారం, మే-23 నాలుగో శనివారం, మే-24 ఆదివారం, మే-27 బక్రీద్, మే-31 ఆదివారం సందర్భంగా బ్యాంకులు తెరుచుకోవు. కాబట్టి మిగిలిన రోజుల్లో మీ బ్యాంకు పనులు ప్లాన్ చేసుకోండి.

# నేడు సినీ సంగీత విభావరి



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రం నందు మే 1న మేడేను పురస్కరించుకొని స్వరమాధురి కల్చరల్ యూనిట్ వార్షికోత్సవం సందర్భంగా సినీ సంగీత విభావరి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు స్వరమాధురి కల్చరల్ యూనిట్ అధ్యక్షులు ఆదిరాజ పురుషోత్తం తెలియజేశారు . ఈ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను రిలీజ్ చేశారు . సాయంత్రం ఐదు గంటలకు జ్యోతి ప్రజ్వలన తో కొనసాగుతుందని తెలిపారు . స్వర్గీయ శ్రీ ఘంటసాల, బాలు ఆనాడు ఆలపించిన మధుర గీతాలు ఆలపించబడునని పేర్కొన్నారు . కావున అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో ఆరేపల్లి పున్నయ్య , ఎస్ ప్రకాష్ , పి జనార్దన్ , కమ్మర్తపు శ్రీధర్ , వంజా మాలతి నాయుడు పాల్గొన్నారు.

## పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా నూతన అక్రిడేషన్ కార్డుల పంపిణీ

**మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి**



హైదరాబాద్,ఏప్రిల్ 30(నేటి శుభోదయ):హైదరాబాద్ హిమాయత్ నగర్లోని హౌసింగ్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణం,సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా నూతన అక్రిడేషన్ కార్డుల పంపిణీ జరిగింది. మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాసరెడ్డితో పాటు అక్రిడేషన్ కార్డుల సెలక్షన్ కమిటీ సభ్యులు,పలువురు ప్రముఖ జర్నలిస్టులు కార్డులను అందుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజాప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ప్రస్తుతం హైదరాబాద్ లో నూతన అక్రిడేషన్ కార్డుల పంపిణీ ప్రారంభించామన్నారు. రేపటి నుంచి జిల్లాల్లో అర్హులైన జర్నలిస్టులందరికీ కార్డులను జారీ చేసేలా జిల్లా కలెక్టర్లను ఆదేశించామని వెల్లడించారు. కార్డుల పంపిణీ పూర్తయిన తరువాత జర్నలిస్టుల సంక్షేమానికి చేపట్టవలసిన వివిధ కార్యక్రమాల గురించి నిర్ణయం తీసుకుంటామన్నారు. అదే విధంగా ఒక సంస్థలో అక్రిడేషన్ కార్డు పొందిన జర్నలిస్టులు మరో సంస్థకు మారినప్పుడు వారు కార్డు రిప్లేస్మెంట్ చేసుకునే అవకాశాన్ని కూడా ప్రజాప్రభుత్వంలో కల్పిస్తున్నామని ప్రకటించారు. కార్డుల పంపిణీలో ఆలస్యమైనా కూడా పారదర్శకమైన విధానాలను అవలంబించడానికే ప్రాధాన్యమిచ్చామని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా సుమారు 46వేల మందికిపైగా జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులను జారీ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేశ్ షెట్కర్,ఎమ్మెల్సీ అంజిరెడ్డి,మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి,ఐఅండ్పీఆర్ కమిషనర్ ముకుందరెడ్డి,అక్రిడేషన్ సెలక్షన్ కమిటీ సభ్యులు,అధికారులు,జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

## వేప చెట్లను కాపాడండి- 5 కోట్ల ఏళ్ల చరిత్ర ఉన్న ఈ చెట్టును కాపాడుకోవడం మన అందరి బాధ్యత




ఖమ్మం, నేటి శుభోదయ ::: వేప చెట్టు కేవలం ఒక చెట్టు కాదు . అది మన సంస్కృతి , మన వైద్యం , మన వ్యవసాయం . 5 కోట్ల ఏళ్ల చరిత్ర ఉన్న ఈ చెట్టును కాపాడుకోవడం మన అందరి బాధ్యత . మనకు ఆరోగ్యాన్నిచ్చేది ఇదే వేప . దీన్ని పోగొట్టుకుంటే మనం ఒక తరం నీడను , ఒక వైద్యశాలను పోగొట్టుకున్నట్టే . లక్షల మందిలో చైతన్యం తీసుకురావాలని సంకల్పంతో ఈ కార్యక్రమం చేపట్టామని ఏకో క్లబ్ ఎన్విరాన్మెంటల్ సొసైటీ ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ డాక్టర్ కడవెండి వేణుగోపాల్ అన్నారు . ఉన్న వేప చెట్లను కాపాడుకోవాలి . వ్యాధి సోకిన కొమ్మలను కత్తిరించి , మందులు పిచికారీ చేయాలని ప్రతి ఇంట్లో , ప్రతి స్కూల్లో ఒక వేప మొక్క నాటాలని సూచించారు . వైద్య పరంగా చర్మ రోగాలకు , దంత సంరక్షణకు , మధుమేహంకు , క్రిమిసంహారిణి కి వాడుతారు . సంస్కృతి , సంప్రదాయాల్లో ఉగాది పచ్చడికి , పూజలకు , అమ్మవారు పోసినప్పుడు వేప ఆకుల మంచం మీద పడుకోబెడతారు . వేప గాలికి రోగం తగ్గుతుందని నమ్మకం . వ్యవసాయ పరంగా సహజ పురుగుమందుకు , భూసారం కు , గాలి శుద్ధి కి , పర్యావరణ పరంగా ఉపయోగిస్తారు అని అన్ని రకాలుగా ఉపయోగపడే వేప చెట్లను సంరక్షించవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు . ఈ కార్యక్రమంలో వాకర్స్ మిత్రుల సమూహము శ్రీరక్ష హాస్పిటల్ అధినేత గోంగూర వెంకటేశ్వర్లు , బొడ్ల నారాయణ రావు , పెద్దినేని కృష్ణమూర్తి , ఎర్రగుంట మధుసూదన్ రావు , మాధవరపు సీతారామచంద్రమూర్తి , ఎడ్ల నాగేశ్వరరావు , ఆర్ జె వెంకటేశ్వర్లు , కంది నాగాచారి , కోట రామకృష్ణ మరియు చిన్నారులు విద్యార్థులు అందరూ పాల్గొన్నారు .

# ఖమ్మం జిల్లా కలెక్టర్

## దివాకర టిఎస్ కి టీజీవో కార్యవర్గం ఘన స్వాగతం



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన దివాకర టిఎస్ కి తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు కొంగర వెంకటేశ్వరరావు, కార్యదర్శి మోదుగు వేలాద్రి అధ్యక్షతన స్వాగతం తెలియజేశారు, ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా రాష్ట్రంలో ముందు వరుసలో ఉంచడానికి గెజిటెడ్ అధికారులు పూర్తి సహకారం అందిస్తామని వివరించారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి టీజీవో ముందుండి పనిచేస్తుందని తెలియజేశారు. ములుగు జిల్లాలో టీజీవో రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగినప్పుడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సమ్మక్క సారక్క లను జాతర టైములో దర్శనమునకు ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేసిన సందర్భాన్ని గుర్తు చేసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండపల్లి శేష ప్రసాద్, హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ పి విజయ్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు కనపర్తి వెంకటేశ్వరరావు, బి. హరీష్, డి. బాలాజీ, తాజుద్దీన్, ఎం సతీష్, బి. శారద, ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ నారి విజయలక్ష్మి, బి. కిషోర్ బాబు, స్టాటిస్టికల్ ఆఫీసర్స్ శ్రీకాంత్, పొట్ట పెంజర రామయ్య, పవన్ కుమార్, డాక్టర్ వేణుమాధవ్, డి సి హెచ్ డాక్టర్ రాజశేఖర్ గౌడ్, సిపిఓ శ్రీనివాసరావు, డీఎస్ఓ చందన్ కుమార్, డిపిఓ రాంబాబు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, రైతుల భూముల సమస్యలపై మంత్రికి వినతి

**రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు నిర్వహించిన ఉమ్మడి మెదక్ జిల్లా ప్రజాప్రతినిధుల సమీక్ష సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే చింత ప్రభాకర్**




నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి: ఇందిరమ్మ ఇళ్లు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, రైతుల భూముల సమస్యలపై మంత్రికి వినతి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతి, లబ్ధిదారుల ఎంపిక, స్థల సమస్యలు, నిధుల అవసరాలపై ఎమ్మెల్యే చర్చించారు. ఎమ్మెల్యే కోటా కింద కేటాయించాల్సిన ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో జాప్యం జరుగుతోందని తెలిపారు. 40 శాతం కేటాయింపులు ఉంటాయని చెప్పినప్పటికీ, ఇందిరమ్మ కమిటీ ప్రమేయం లేకుండా , ఇళ్ల మంజూరు జరుగుతోందని పేర్కొన్నారు. అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని, ఎలాంటి ఆటంకాలు లేకుండా వెంటనే ఇళ్ల కేటాయింపులు జరిగేలా సంబంధిత శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు. నియోజకవర్గంలోని వివిధ మండలాలు, గ్రామాల రైతుల నుంచి భూములు సేకరిస్తోందని తెలిపారు. కనీస సౌకర్యాలు, అత్యవసర అవసరాలు, శ్మశాన వాటికల కోసం కూడా స్థలం లేకుండా మొత్తం భూములనూ అప్పగిస్తే భవిష్యత్తులో గ్రామాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి వస్తుందని పేర్కొన్నారు. గ్రామాల మౌలిక వసతుల కోసం తగిన స్థలం కేటాయించాలని కోరారు. అదేవిధంగా గతంలో మంజూరైన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో కొన్ని ఇప్పటికీ అసంపూర్తిగా ఉన్నాయని తెలిపారు. వాటి నిర్మాణానికి నిధులు విడుదల చేసి త్వరగా పూర్తి చేసి అర్హులకు కేటాయించాలని కోరారు. అక్రమంగా , అనర్హులుగా ఆక్రమించి నివసిస్తున్న వారిని తొలగించి, నిజమైన అర్హులకు ఇళ్లు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే డబుల్ బెడ్ రూమ్ కాలనీల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. ల్యాండ్ పూలింగ్ కింద కంది, ఆరుట్ల, పసల్వాది, ఇంద్రకరణ్ గ్రామాల్లో ఎవీణూ భూములు స్వాధీనం చేసుకుందని తెలిపారు. రైతులకు ఎకరానికి 600 గజాలు అభివృద్ధి చేసి ఇస్తామని హామీ ఇచ్చినా ఇప్పటివరకు అమలు కాలేదన్నారు. రైతులకు రైతుబంధు, రైతు బీమా వంటి ప్రయోజనాలు కూడా అందడం లేదని పేర్కొన్నారు. వెంటనే రైతులకు భూములు ఇవ్వాలని, లేదంటే అభివృద్ధి చేసి కేటాయించాలని కోరారు. సదాశివపేట మండలం పెద్దాపూర్ గ్రామానికి చెందిన సర్వే నెంబర్ 476లో 68 ఎకరాల భూమిపై కూడా ఎమ్మెల్యే సమస్యను వివరించారు. ఆ భూమిపై నర్సరీలు నిర్వహిస్తూ రైతులు జీవనం సాగిస్తున్నారని తెలిపారు. 2012లో భూ



స్వాధీనం సమయంలో రైతులు జీవనాధారం కోల్పోతామని ఆందోళన వ్యక్తం చేయగా, ఆ ఘటనలో భూమమ్మ అనే మహిళ మృతి చెందిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రస్తుతం కూడా రైతులకు అన్యాయం జరుగుతోందని, అదనంగా మరికొంత భూమి తీసుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. రైతులకు న్యాయం చేయాలని కోరారు. సంగారెడ్డి నియోజకవర్గం కొండాపూర్ మండలం అలియాబాద్ గ్రామ రైతుల భూముల సమస్యపై కూడా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. అలియాబాద్ గ్రామంలోని సర్వే నంబర్లు 3, 4, 83-89, 101-103 పరిధిలో సుమారు 44 ఎకరాల భూములు దాదాపు 40 మంది రైతుల ఆధీనంలో ఉన్నాయని తెలిపారు. అయితే ఈ భూములు పొరపాటున వక్ఫ్ బోర్డు రికార్డుల్లో నమోదు కావడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. రైతుల వద్ద చట్టబద్ధమైన పట్టాదారు పాస్ పుస్తకాలు, ఇతర భూ పత్రాలు ఉన్నాయని, రైతుబంధు, రైతు భరోసా వంటి ప్రభుత్వ పథకాల లబ్ధులు కూడా పొందుతున్నారని పేర్కొన్నారు. కాబట్టి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వక్ఫ్ బోర్డు రికార్డుల నుంచి ఈ భూములను తొలగించి సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని మంత్రి ని కోరారు. రైతుల హక్కులను పరిరక్షించే దిశగా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు.

# హిందూ సమ్మేళనం ను జయప్రదం చేయండి

**: ఉత్సవ కమిటీ అధ్యక్షులు పాకాల దుర్గాప్రసాద్**

భద్రాచలం, నేటి శుభోదయ ::: భద్రాచలం జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో మే 3 న




జరగనున్న "హిందూ సమ్మేళనం" కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఉత్సవ కమిటీ అధ్యక్షులు పాకాల దుర్గాప్రసాద్ పిలుపు ఇచ్చారు. భద్రాచలం, సారపాక, దుమ్ముగూడెం పరిసర ప్రాంత హిందూ బంధువులు అశేష సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. ఈ మేరకు గురువారం స్థానిక తెలంగాణ టూరిజం హోటల్ లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో హిందూ సమ్మేళనం ఉత్సవ కమిటీ అధ్యక్షులు పాకాల దుర్గాప్రసాద్ మాట్లాడుతూ "గడప లోపల కులం గడప దాటితే మనమంతా హిందువులం " అనే నినాదంతో ఈ సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. సమాజంలో ఉన్న భేదాలను పక్కన పెట్టి, ఐక్యంగా నిలబడే సందేశాన్ని ప్రతి ఇంటికీ చేర్చడం ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యమని చెప్పారు. గ్రామాల నుంచి పట్టణాల వరకు ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతో ఈ సమ్మేళనం చారిత్రాత్మకంగా నిలవాలని ఆకాంక్షించారు. శివనాగస్వామి మాట్లాడుతూ హిందూ సమాజంలో ఐక్యతను పెంపొందించడం, ధార్మిక




సాంస్కృతిక విలువలను రక్షించడం ఈ సమ్మేళనం ముఖ్య ఉద్దేశమని వివరించారు. భిన్నతలు ఉన్నా మనమంతా ఒకటే అన్న భావనతో ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఈ మహా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హిందూ సమ్మేళనం భద్రాచలం నగర ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి ఎం.వి. సుబ్రహ్మణ్యం, కోశాధికారి నాగభూషణ శాస్త్రి, కుంజా సంతోష్, గోపి కిషోర్, ఎ. శ్రీనివాస రెడ్డి, సిద్ధార్థ, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.


# కాల్వొడ్డు తీగలవంతెన నిర్మాణ పనులు వేగవంతంగా విస్తరించాలి

: జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

- మున్నేరు రిటైనింగ్ వాల్ ఇరువైపులా నిర్మాణం సకాలంలో నాణ్యతతో పనులు జరగాలి - మున్నేరు భూ నిర్వాసితులకు అందించే ప్రత్యామ్నాయ భూముల లేఔట్ అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం మున్నేరు నది పై చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని, ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ పూర్తి చేయడం పట్ల అధికారులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ అన్నారు.గురువారం ఖమ్మం కేంద్రంలో జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం, కాల్వొడ్డు తీగల వంతెన పనులు, మున్నేరు భూ నిర్వాసితుల కోసం ఏర్పాటు చేస్తున్న లేఔట్ వెంచర్ పురోగతి పనులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మున్నేరు నది పై ఉన్న రాజీవ్ గృహకల్ప, రంగనాయక గుట్ట, ప్రకాష్ నగర్ చెక్క్ డ్యాం లను క్షేత్రస్థాయిలో పరిశీలించి, సంబంధిత అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ మాట్లాడుతూ నిపుణుల కమిటీ చేసిన డిజైన్ ల ప్రకారం మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం పక్కాగా జరగాలని, సకాలంలో పూర్తయ్యేలా చూడాలని అన్నారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు క్రింద సేకరించిన భూములను అభివృద్ధి చేసి మున్నేరు నది రిటైనింగ్ వాల్ భూ నిర్వాసితులకు అందించేలా రైతులతో చర్చలు జరపాలని తెలిపారు. రిటైనింగ్ వాల్ నిర్మాణం పూర్తి స్థాయిలో నిర్మించాలని, రెండు వైపుల నుంచి ప్రణాళికాబద్ధంగా పనులు జరగాలని అన్నారు. బైపాస్ నుంచి తీగల వంతెన వరకు మున్నేరు రిటైనింగ్ వాల్ ఎడమ, కుడి వైపుల పనులు పూర్తవ్వాలని, చిన్న, చిన్న గ్యాప్ లు కూడా ఉండకూడదని స్పష్టం చేశారు. యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ ప్రాధాన్యతతో పూర్తి చేయాలని, .మున్నేరు నదీ రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ నిమిత్తం రైతులకు, నిర్వాసితులకు అందించే ప్రత్యామ్నాయ భూముల లేఔట్ వెంచర్ అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని, వెంచర్ కు ప్రధాన రహదారి, అంతర్గత రోడ్డు, నగరంకు సులుభతరం చేసే విధంగా ఓవర్ నిర్మాణం, ప్రత్యేకంగా కల్పించే వసతులతో ప్రత్యేక వెంచర్ తో భూ విలువ పెరిగి చుట్టు ప్రక్కల విస్తృతంగా అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. ఖమ్మం నగరంలో మున్నేరు పై నిర్మించే కేబుల్ బ్రిడ్జి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, నిర్ణీత గడుపులోపు ప్రజలకు



అందుబాటులోకి తీసుకువచ్చే నిర్మాణపనులు వేగంగా విస్తరించాలని అన్నారు. తీగలవంతెన నిర్మాణం వల్ల ఎవరు కూడా నష్ట పోకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ఆర్ అండ్ బీ ఎస్ఇ యాకుబ్, ఇరిగేషన్ డిఇ రమేష్ రెడ్డి, మిషన్ భగీరధ అధికారులు వాణి, పుష్పలత, ఆర్డీఓ శ్రీనివాస్, ఖమ్మం అర్బన్, రూరల్ మండల తహసీల్దార్లు జయచందర్, వినయేందర్ రెడ్డి, టి.ఎన్.ఓ.ఎస్ అధ్యక్షులు శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదవారి సొంతింటి కళను నిజం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించిన 12 వ వార్డు కౌన్సిలర్ పులిమామిడి మమత



నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి : సదాశివపేట పట్టణంలోని ఈశ్వర్ మందిర్ సమీపంలో మంగలి సురేఖ గోపాల్ దంపతులు నిర్మించుకున్న ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్య అతిథితులుగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మునిపల్లి సత్యనారాయణ మరియు 12 వ వార్డు కౌన్సిలర్ పులిమామిడి మమత ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. పేదవారి సొంతింటి కలను నిజం చేయడమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని 12వ వార్డు కౌన్సిలర్ పులిమామిడి మమత పేర్కొన్నారు. పట్టణంలోని 12వ వార్డులో నిర్మించిన ఇందిరమ్మ ఇల్లును పులిమామిడి మమత మరియు సత్యనారాయణ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల



కుటుంబాన్ని అభినందించిన మమత, గృహాన్ని పరిశీలించి అందుబాటులో ఉన్న సదుపాయాలపై ఆరా తీశారు. మన సి.ఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదలకు స్థిర నివాసం కల్పించడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఇల్లు అందేలా కృషి కొనసాగుతుందని, ఇంకా ఎవరైనా ఖాళీ స్థలం ఉండి ఇల్లు కట్టుకునే వారు ఇందిరమ్మ ఇల్లు కొరకు దరఖాస్తు పెట్టు కోవలసిందిగా వార్డు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ పథకం నిరుపేదల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, వార్డు ప్రజలు మారుతి, తాలెల్మ రాము, బిళ్ళకంటి శ్రీనివాస్, శ్రవణ్, పిల్లోడి చందు, శివ, అఖిల్, సోమ శంకర్, వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం సందర్భంగా కౌన్సిలర్ సేవలను ప్రజలు అభినందించారు.

# జిల్లాలో 10 వేల ఇందిరమ్మ ఇండ్లు గృహప్రవేశానికి సిద్ధం చేయాలి


: జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

- వేగంగా ఇళ్ల నిర్మాణ పనులు జరిగేలా చర్యలు చేపట్టాలి
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిని అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, నేటి శుభోదయ ::: జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి, పూర్తయిన ఇండ్లను గృహ ప్రవేశాలకు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ అన్నారు.గురువారం కలెక్టరేట్ లోని ప్రజ్ఞ మిటింగ్ హాల్ నందు జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీజ తో కలిసి హౌజింగ్ అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ మాట్లాడుతూ ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 10 వేల ఇండ్లు గృహప్రవేశాలకు లక్ష్యంగా కార్యాచరణ చేసినట్లు తెలిపారు. అధికారులు లబ్ధిదారులకు అన్నివిధాల సహాయ సహకారాలు అందించి, లక్ష్యసాధనకు చర్యలు చేపట్టాలన్నారు.జిల్లాలో 9199 ఇందిరమ్మ ఇండ్లు స్లాబ్ లు వేసినట్లు, 2018 ఫీనిషింగ్ పూర్తయినట్లు కలెక్టర్ అన్నారు. జిల్లాలో మొదటి విడతగా 16497 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినట్లు కలెక్టర్ అన్నారు. 2520 ఇండ్ల నిర్మాణాలు పూర్తయి, గృహ ప్రవేశాలు జరగగా, మిగతా ఇండ్లు వివిధ దశల్లో ఉన్నాయని తెలిపారు. లబ్ధిదారులకు కావాల్సిన అన్ని సహాయ సహకారాలు అందించాలని, క్షేత్ర అధికారులు క్రియాశీలకంగా ఉంటూ, పనుల్లో రోజువారీ ప్రగతి ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అధికారులు నిరంతర సమీక్షలు చేస్తూ, పనుల పురోగతిపై పర్యవేక్షణ చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం తీసుకుందని, 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ,అన్ని మండల, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు స్లాబ్ దశలో ఉన్న ఇళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టి వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమీక్ష లో హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, జిల్లాలోని హౌజింగ్ ఇంజనీర్లు, హౌసింగ్ ఏఈ లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆరూర్ వారి పెళ్లి వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులి మామిడి రాజు



నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి:సదాశివపేట పట్టణంలోని శ్రీ పంచాచార్య బసవ సేవాసదన్ ఫంక్షన్ హాల్ నందు జరిగిన ఆరూర్ లక్ష్మి శ్రీధర్ కుటుంబ సభ్యుల వివాహ వేడుకలు అంగరంగ వైభవంగా ఉత్సాహంగా, ఉల్లాసంగా, ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు హాజరై వధువు అన్నపూర్ణ, వరుడు దుర్గా ప్రసాద్ లను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఇట్టి సందర్భంగా పులిమామిడి రోజు వివాహ వేడుక అనేది రెండు కొత్త కుటుంబాల మరియి రెండు జంటల కలయిక అని అన్నారు. ఈ వేడుకను ఇంత చక్కగా నిర్వహించిన ఆరూర్ కుటుంబ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో 11వ వార్డు కౌన్సిలర్ వైద్యం గోపి ప్రియాంక పవన్ కుమార్, మిత్రులు నక్క ప్రభాకర్, బల్లెం లక్ష్మయ్య భారతమ్మ, రాజేష్, సతీష్, మన్నె విజయ్ యాదవ్, చిదానందం, మిత్రులు కూచి శ్రీనివాస్, మడుపతి కిరణ్, అల్లుడు మాలె శ్రీనివాస్, సోమ శంకర్ మొదలగు వారు పాల్గొన్నారు.

# 'తెలంగాణ రక్షణ సేన' (టీఆర్ఎస్) పార్టీకి కేంద్ర ఎన్నికల సంఘం ( ఈసీఐ ) అధికారిక ఆమోదం



( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 30:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలో.. టిఆర్ఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కప్పటి పాండురంగారెడ్డి మాట్లాడుతూ...?తెలంగాణ రాజకీయ ముఖచిత్రంలో నేడు ఒక చారిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతమైంది. సామాజిక తెలంగాణ సాధనే ఏకైక ధ్యేయంగా మనం స్థాపించుకున్న 'తెలంగాణ రక్షణ సేన' (టీఆర్ఎస్) పార్టీకి కేంద్ర ఎన్నికల సంఘం (సీఈసీ) అధికారికంగా ఆమోదముద్ర వేసిందని తెలియజేయడానికి నేను ఎంతో గర్విస్తున్నామని టిఆర్ఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగా రెడ్డి మేడ్చల్ రామిడి వెంకట్ రెడ్డి, జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు మంచిరెడ్డి విజయ్ కిరణ్ రెడ్డి అన్నారు మేడ్చల్ లోని అద్వయ కన్వెన్షన్ లో జరిగిన సభలో టీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావాన్ని జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, కల్వకుంట్ల కవితమ్మ ప్రకటించిన విషయం విదితమే. నాటి ఆ ప్రకటనకు నేడు చట్టబద్ధత లభించింది. ఈరోజు బంజారాహిల్స్ లోని కవితమ్మ నివాసంలో కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు స్వయంగా విచ్చేసి, పార్టీకి ఆమోదం తెలుపుతూ అధికారిక లేఖను.అందజేశారు. ఇది తెలంగాణ ప్రజానీకం ఆకాంక్షలకు దక్కిన తొలి విజయంసబ్బండ వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా 'తెలంగాణ రక్షణ సేన' పార్టీ "పాంచజన్యం" పేరుతో ఐదు ప్రధాన అంశాలతో ముందుకు వెళుతుంది: కేజీ నుంచి పీజీ వరకు ప్రతి బిడ్డకూ నాణ్యమైన ఉచిత విద్య.?పేదలందరికీ కార్పొరేట్ స్థాయి ఉచిత వైద్య సేవలు.అన్నదాతలకు 24 గంటల ఉచిత విద్యుత్, వ్యవసాయానికి పూర్తిస్థాయి మద్దతు.?సింగిల్ నోటిఫికేషన్ ద్వారా 4 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, మరియు యువతకు రూ. 2 లక్షల నుండి రూ. 20 కోట్ల వరకు స్వయం ఉపాధి రుణాలు.?అన్ని వర్గాలకు సమన్యాయం, రాజకీయ పాలనలో సమాన ప్రాధాన్యత.?ఈ చారిత్రాత్మక నిర్ణయానికి ఆమోదం తెలిపిన కేంద్ర ఎన్నికల సంఘానికి వారు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల గొంతుకను వినిపించేందుకు, వారి ఆకాంక్షలను నెరవేర్చేందుకు పుట్టిన ఈ 'టీఆర్ఎస్' పార్టీ తెలంగాణ భవిష్యత్తును పునర్నిర్మిస్తుందని రంగారెడ్డి జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కప్పటి పాండురంగారెడ్డి అన్నారు

# వెంకయ్య నాయుడు చే అన్నం కు ఘన సత్కారం




హైదరాబాద్, ఖమ్మం, నేటి శుభోదయ ::: హైదరాబాద్ శిల్పకళ వేదికలో శ్రీనివాస శ్రీ రామానుజన్ ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మ అమరేష్ సభాధ్యక్షులు మోతే చిరంజీవి సభాధ్యక్షులుగా హైదరాబాద్ లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో విద్యార్థినీ విద్యార్థులు జిల్లా స్థాయి రాష్ట్రస్థాయిలో ప్రథమ , ద్వితీయ స్థాయిలో ఉత్తమ ర్యాంకులు వచ్చిన విద్యార్థులకు మెమొంటోస్, ప్రశంసా పత్రాలు ఇచ్చే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, రాష్ట్ర మంత్రులు సీతక్క కొండా సురేఖ, కాజీపేట ఏసిపి పింగిలి ప్రశాంత్ రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ ఎస్ వెంకటనారాయణ, బ్లడ్ యాప్ సృష్టికర్త డాక్టర్ జై జగదీష్ బాబు ఎలమంచిలి ఖమ్మం నగరానికి చెందిన అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్నం శ్రీనివాసరావు చేస్తున్న సేవలకు మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు చే మెమొంటో బహుకరించి ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు, రాష్ట్ర మంత్రులు అన్నం శ్రీనివాసరావు సేవలను ప్రశంసించారు. రాష్ట్ర మంత్రులు సీతక్క, కొండా సురేఖ, ఈ కార్యక్రమంలో వేలాదిమంది విద్యార్థులు తల్లిదండ్రులు అధ్యాపకులు రెండు రాష్ట్రాల పరిధిలోని పలువురు పాల్గొన్నారు.






# ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా షీ టీమ్ ఆధ్వర్యంలో మహిళల భద్రత, బాలల రక్షణ, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు




నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి: ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ ఆదేశానుసారం గురువారం రోజున సంగారెడ్డి జిల్లా షీ టీమ్ ఆధ్వర్యంలో ఐటిఐ సంగారెడ్డి, గ్లోబల్ గ్రీన్ కంపెనీ జహీరాబాద్, బోరెంచ టెంపుల్ వద్ద మహిళల భద్రత, బాలల రక్షణ, సైబర్ నేరాలు అనే అంశాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా షీ టీం ఎస్ఐ పూలభాయ్ మాట్లాడుతూ.. జిల్లాలో మహిళల భద్రతకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ, షీ టీమ్ బృందాలు నిరంతరం వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది అన్నారు. ఈ సందర్భంగా మహిళలపై చూపుతున్న లింగ వివక్షత, పితృస్వామ్య వ్యవస్థ, పని ప్రదేశంలో మహిళలపై జరుగుతున్న లైంగిక వేదింపులు, బాల్య వివాహాలు, సైబర్ నేరాలు వంటి అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది. అత్యవసర పరిస్థితుల్లో సంప్రదించవలసిన నంబర్లు 100, 112, 1930, 1098 మరియు సంగారెడ్డి షీ టీమ్ నంబర్ 8712656772 గురించి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో షీ టీమ్ ఎస్ఐ పూలభాయ్, సిబ్బంది కలిసి మహిళల భద్రత, బాలల రక్షణపై ముఖ్యమైన అంశాలపై అవగాహన కల్పించారు.



# మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిల్ సమావేశం

మున్సిపల్ కమిషనర్ ఎన్.మనోహర్



మంథని, ఏప్రిల్ -30, నేటిశుభోదయ : మంథని మున్సిపల్ కార్యాలయములో బుధవారం మున్సిపల్ చైర్ పర్సన్ ఓడ్నాల శ్రీనివాస్ అధ్యక్షతన మున్సిపల్ కమిషనర్ ఎన్ .మనోహర్ కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమములో మున్సిపల్ కార్యాలయమునకు అవసరమగు అంశాలు కౌన్సిల్ సభ్యులతో చర్చించి అమోదించారు .ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి , పాలక సభ్యులు కుర్ర లింగయ్య, నూకల కమల్, మాచిడి రాజు గౌడ్, మద్దికట్ల స్రవంతి, పోతరబోయిన శ్రీలత, జంబోజు శ్రీమతి, మారుపాక నిహారిక, పెంటరి రాజు, వేముల లక్ష్మి, యేల్లంకి వంశీధర్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడిగా నాగరాజ్ గౌడ్ మాట్లాడుతూ!



నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి:నాపై నమ్మకం ఉంచి సదాశివపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా అవకాశం ఇచ్చినందుకు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీకి, మా ప్రియతమ నాయకుడు టిపిసిసి వర్కింగ్ ప్రటిపిసిసి జగ్గారెడి కి, టీజీఐఐసీ చైర్మన్, డిసిసి అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి కి, చేర్యాల అంజన్న కి,సిడిసి చైర్మన్ గడీల రామ్ రెడ్డి కి, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్,మున్సిపల్ కౌన్సిలర్ లకు, ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులకు, కార్యకర్తలకు మహిళా కాంగ్రెస్ నాయకులు ఎశీబ్ష్ట్ర జశీఅస్త్రతీవం౦ నాయకులు చీూఖ× నాయకులకు ... నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. సదాశివపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా విధి నిర్వహణలో పట్టణ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తల సమన్వయంతో అందరి సహాయ సహకారాలు ఉంటాయని ఆశిస్తున్నాను. ఇకముందు పార్టీ నిర్వహించే కార్యక్రమాల్లో అందరినీ కలుపుకుంటూ పోతూ పార్టీని మరింత బలోపేతం చేస్తానని అన్నారు.

# వికారాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా వార్షిక క్రీడోత్సవం





వికారాబాద్ 30 ఏప్రిల్ నేటి శుభోదయ :వికారాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వార్షిక క్రీడోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు వివిధ క్రీడా పోటీలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల్లో విజేతలైన వారికి కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పి.వి. గీతా లక్ష్మీ పట్నాయక్ బహుమతులు అందజేశారు.కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపల్ మాట్లాడుతూ




కళాశాలలో ఉన్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తూ విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులను అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. విద్యార్థులు విద్యలోనే కాకుండా వివిధ రంగాలలో సేవలు అందించే స్థాయికి ఎదగాలని, తమ తల్లిదండ్రులు మరియు గురువులను ఎప్పటికీ మరువకూడదని సూచించారు.ఈ కళాశాల 2021లో ప్రారంభమై గత నాలుగు సంవత్సరాలుగా వికారాబాద్ పట్టణంలోని పేద విద్యార్థులకు ఆశాజ్యోతి గా నిలుస్తోందని అధ్యాపక బృందం మరియు విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు మరియు ఇతర సిబ్బంది పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# కల్వకోల్ గ్రామంలో గుడిసెలు రేకుల ఇండ్లు లేకుండా చేయడమే లక్ష్యంగా ముందుకెళ్తాం

= సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ రవి మాదిగ. కల్వకోల్ గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేసిన = సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ



( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 30:) : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని కల్వకోలు గ్రామంలో.. గ్రామ సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ రవి ఆధ్వర్యంలో.. ఇందిరమ్మ ఇంటికి భూమి పూజ చేయడం జరిగింది.. గ్రామంలో జ్ఞానాది రమ్యకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరిగింది నిర్మాణం సర్పంచ్ మాట్లాడుతూ ఇంకా ఎవరైనా ఇందిరమ్మ ఇండ్లు కట్టుకోవాలి అనుకునే వాళ్ళు ముందుకు రావాలి.. గ్రామంలో గుడిసెలు రేకులు ఇండ్లు లేకుండా చేస్తాం.. అంటూ సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ రవి మాదిగ తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఉప సర్పంచ్ జనార్ధన్ గౌడ్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు సాయిని గోపాల్ రెడ్డి అరటి కుమార్ శ్రీనివాస్ చారి వినయ్ చారి పరమేష్ చారి ప్రభాకర్ తదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది...

## తెలంగాణ పబ్లిక్ పాఠశాలలో
## 10వ తరగతి ఫలితాల్లో ఉత్తమ ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు

**విద్యార్థులను సన్మానించిన గ్రామసర్పంచ్ మానిపాటి శోభా కుమార్**

**ఉపసర్పంచ్ నూకంరాజు ముదిరాజ్**



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి ఏప్రిల్ 30:మంచాల మండలం ఆరుట్ల గ్రామంలోనితెలంగాణ పబ్లిక్ పాఠశాలలో విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో మొత్తం154మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా వారిలో 141మంది విద్యార్థు లు ఉత్తీర్ణత సాధించారు ఈపరీక్షల్లో మొత్తం91.6 శాతంఉత్తీర్ణత నమోదైందిఈ సందర్భంగా మంచాల మండల టాపర్‌గా నిలిచిన ఇంద్రోజ్ శివసాయి551మార్కులు సాధించి తన ప్రతిభ ను చాటుకున్నారు అలాగే కొల్లోజు వైష్ణవి526 మార్కులు లక్ష్మీఐశ్వర్య 503 మార్కులు కావలి సా హితి502 మార్కులు సాధించి విశిష్ట ప్రతిభ కనబరిచారు ఈప్రతిభావంతులైన విద్యార్థులను పా ఠశాల ప్రాంగణంలో ఘనంగా సన్మానించారు ఈసన్మానకార్యక్రమం తెలంగాణ పబ్లిక్ పాఠశాల ప్ర ధాన ఉపాధ్యాయుడు సిద్ధగోని గిరిధర్ గౌడ్ ప్రిన్సిపాల్ రాములుగారి ఆధ్వర్యంలో ఆరుట్ల గ్రామ సర్పంచ్ మనిపాటి శోభ కుమార్ ఉపసర్పంచ్ నూకంరాజుముదిరాజ్ మరియు పేరెంట్స్ కమిటీ సభ్యుల సమక్షంలో నిర్వహించారు ఈసందర్భంగా సర్పంచ్ శోభ కుమార్ మాట్లాడుతూ మం చాల మండల టాపర్‌గా మన తెలంగాణ పబ్లిక్ స్కూల్ విద్యార్థి నిలవడం ఎంతో గర్వకారణం భ విష్యత్తులో కూడా మన ఆరుట్ల పాఠశాల రాష్ట్రస్థాయిలో నంబర్ వన్‌గాఎదగాలని ఆశిస్తున్నాం అని అన్నారు ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు విద్యార్థులు మాట్లాడుతూ తమకు కష్టపడి విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులకు అలాగే మెరుగైన సౌక ర్యాలు కల్పించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారుఅంతేకాకుండా తాము ఇంటర్మీడియట్‌ను కూడా ఇక్కడే చదివి తమ లక్ష్యాలను సాధిస్తామని అన్నారు ఈకార్యక్రమంలో ఆరుట్ల మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ జిలవర్న రాములు కె పాపిరెడ్డి ఉపాధ్యాయులు పేరెంట్స్ కమిటీ సభ్యులు వి ద్యార్థుల తల్లిదండ్రులు తదితరులుపాల్గొన్నారు.

# మహేశ్వరం మండల కేంద్రంలోనే శ్రీ విద్యా వికాస్ హై స్కూల్ ప్రభంజనం

( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 29:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో శ్రీ విద్యా వికాస్ పాఠశాల విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో మహేశ్వరం మండలంలోని అత్యధిక మార్కులు సాధించి విజయఢంక మోగించారు ఎండి. బుసర 570 మార్కులు, మంచె నికిత 545 మార్కులు యాదగిరి శ్వేత 530 మార్కులు మరో ముగ్గురు విద్యార్థులు 529, మార్కులు 513, 510, మార్కులు సాధించారు మిగతా విద్యార్థులు ఫస్ట్ క్లాస్ లో పాస్ కావడంతో పాటు నూటికి నూరు శాతం ఫలితాలు సాధించారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మంచె రాఘవేందర్ మాట్లాడుతూ మొదటి సంవత్సరంలోనే 100% ఫలితాలతో పాటు







మండలంలోని అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు తల్లిదండ్రులకు మరియు వారిని ప్రోత్సహించిన ఉపాధ్యాయులకు ప్రత్యేకమైన శుభాకాంక్షలు తెలియజేశారు ఈనెల 24వ తేదీన పాఠశాల వార్షికోత్సవం నిర్వహించడం జరిగింది విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు ఇందులో పిఎసిఎస్ చైర్మన్ మంచె పాండు యాదవ్ తో పాటు నాగారం గ్రామ సర్పంచ్ బండారి లింగం పడమటి తండా సర్పంచ్ వినోద్ రాథోడ్ మొదలగు వారు ముఖ్య అతిథులుగా విచ్చేసి వెంకటేశ్వర స్వామి వేషధారణలో తదితర పాత్రలో చాలా చక్కగా వేయించడం జరిగిందని ప్రశంసించారు నాగారం గ్రామంలో జరిగిన హిందూ సమ్మేళనం సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలలో చాలా ఉల్లాసంగా పాల్గొన్నారు మా పాఠశాల విద్యార్థులు ప్రతీ కార్యక్రమంలో మొదట ముందు ఉండటం మరియు వారి యొక్క సర్వ తోముక అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని తెలియజేయడం జరిగింది శ్రీ విద్యా వికాస్ హై స్కూల్ పెద్దపులి నాగారం




## మే 3న జరిగే నీట్ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు

**అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి**

**– 2762 మంది విద్యార్థులకు 7 పరీక్షా కేంద్రాలు సిద్ధం**

**– పరీక్షా కేంద్రాల గేట్లు మధ్యాహ్నం 1:30కు మూసివేత, అనంతరం ప్రవేశం లేదు**

**– నీట్ పరీక్ష నిర్వహణపై అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్**








ఖమ్మం, నేటి శుభోదయ ::: వైద్య కళాశాలల్లో ప్రవేశాల నిమిత్తం మే 3న నిర్వహించనున్న నీట్ యూజీ ప్రవేశ పరీక్షను జిల్లాలో పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేపట్టాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు.అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ సాంబరాజు తో కలిసి కలెక్టరేట్‌లో నీట్ పరీక్ష నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఖమ్మం జిల్లా పరిధిలో మే 3న నిర్వహించే నీట్ యూజీ పరీక్షకు మొత్తం 2,762 మంది విద్యార్థులు హాజరుకానుండగా, 7 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులు కల్పించినట్లు పేర్కొన్నారు.పరీక్షకు ఒక రోజు ముందే అన్ని కేంద్రాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, ఎలాంటి మాల్‌ప్రాక్టీస్ జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సీసీటీవీ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేసి పరీక్షను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.మే 3న ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1-30 గంటల వరకు మాత్రమే విద్యార్థులను పరీక్ష కేంద్రాల్లోకి అనుమతిస్తారని, మధ్యాహ్నం 1-30 గంటలకు గేట్లు మూసివేస్తారని తెలిపారు. విద్యార్థులు 1-40 గంటల లోపు తమ డాక్యుమెంట్ వెరిఫికేషన్ (×ఱ కార్డ్ పరిశీలన) పూర్తి చేసుకుని పరీక్షా మందిరంలో ప్రవేశించాలని సూచించారు.నీట్ పరీక్ష మధ్యాహ్నం 2:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు నిర్వహించ బడుతుందని తెలిపారు. విద్యార్థులు నిషేధిత వస్తువులు, స్మార్ట్ వాచ్‌లు, ఆభరణాలు ధరించకూడదని, ఫుల్ హ్యాండ్స్ షర్టులు ధరించరాదని సూచించారు. ప్రతి విద్యార్థి తప్పనిసరిగా 2 పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు, 1 పోస్ట్‌కార్డ్ సైజు ఫోటో, సరైన గుర్తింపు కార్డు తీసుకుని రావాలని తెలిపారు. ఈ సమావేశంలో నీట్ జిల్లా నోడల్ అధికారి నరేంద్ర కుమార్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవి బాబు, పరీక్ష కేంద్రాల సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ లో బాలికల హవా మండలంలో 2వ స్థానం

**ఞజిల్లా స్థాయిలో 14 కేజీబీవీలలో నందిత 1వ స్థానం దక్కించుకుంది**





ఏన్కూర్ , నేటి శుభోదయ::ఏన్కూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ) విద్యార్థినులు పదో తరగతి ఫలితాల్లో విశేష ప్రతిభ కనబరిచారు. ఈ విద్యాసంస్థ మండల స్థాయిలో 2వ స్థానం సాధించగా, జిల్లా స్థాయిలో 14 కేజీబీవీలలో కోరివి నందిత 575/600 మార్కులతో 1వ స్థానం దక్కించుకుంది.ఇతర ప్రతిభావంతులలో హలావత్ జిషితా నాయక్, గుగ్గులోత్ మేఘన శ్రీ తలా 538 మార్కులు సాధించగా, పద్దం అనుహ్య 530 మార్కులు సాధించింది.ఫలితాల విశేషాలు పరిశీలిస్తే 500కు పైగా మార్కులు సాధించిన వారు 10 మంది, 450 నుంచి 499 మధ్య 13 మంది, 400 నుంచి 449 మధ్య 11 మంది, 350 నుంచి 400 మధ్య 5 మంది, 300 నుంచి 349 మధ్య 1 విద్యార్థిని ఉన్నారు.మొత్తం 40 మంది విద్యార్థినులు పరీక్షలకు హాజరై అందరూ ఉత్తీర్ణులై 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. పాఠశాల స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ విద్యార్థినుల కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం, తల్లిదండ్రుల సహకారంతో ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు.

## 23వ డివిజన్‌లో నూతన గ్రంథాలయం ఏర్పాటు

**– కార్పొరేటర్ షేక్ మక్బుల్ ప్రత్యేక చొరవ**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలోని 23వ డివిజన్‌లో ప్రజలకు జ్ఞానవేదికగా నిలిచే గ్రంథాలయం ఏర్పాటైంది. కార్పొరేటర్ షేక్ మక్బుల్ ప్రత్యేక చొరవతో ఎస్పీ ఆఫీస్ సమీపంలోని పార్కులో ఈ గ్రంథాలయాన్ని సకల సదుపాయాలతో ఏర్పాటు చేశారు. ప్రజలకు సులభంగా అందుబాటులో ఉండేలా ఈ గ్రంథాలయాన్ని రూపొందించగా ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వాకింగ్‌కు వచ్చే వయోవృద్ధులు, యువత చదువుకునే విధంగా పుస్తకాలు, పత్రికలు సమృద్ధిగా ఏర్పాటు చేశారు. ప్రశాంత వాతావరణంలో చదువుకునే అవకాశం కల్పించడం ఈ గ్రంథాలయ ప్రధాన లక్ష్యంగా ఉంది.స్థానిక దాతల సహకారంతో కుర్చీలు, బల్లలు వంటి అవసరమైన సదుపాయాలను సమకూర్చారు. సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చిన దాతల సహకారంతో ప్రభుత్వ నిధులతో అన్ని హక్కులతో ఈ గ్రంథాలయం నిర్మాణం చోటుచేసుకుంది. ఈ గ్రంథాలయాన్ని నగర మేయర్ పునుకొల్లు నీరజతో కలిసి కార్పొరేటర్ షేక్ మక్బుల్ ప్రారంభించారు. 22, 23, 24 డివిజన్‌ల ప్రజలకు ఈ గ్రంథాలయం అందుబాటులో ఉండనుంది.ప్రజల్లో చదువుపై ఆసక్తిని పెంపొందించడమే లక్ష్యంగా ఏర్పాటు చేసిన ఈ గ్రంథాలయం భవిష్యత్తులో జ్ఞాన కేంద్రంగా మారాలని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



## బోనకల్‌లో హెచ్‌పీవీ వ్యాక్సిన్ కార్యక్రమం ప్రారంభం
## గర్భకోశ క్యాన్సర్ నివారణకు ఉచిత టీకాలు



బోనకల్, ఏప్రిల్ 30:బోనకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెచ్‌పీవీ (హెచ్ పి వి) వ్యాక్సిన్ కార్యక్రమాన్ని ఈరోజు ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి , ఉప సర్పంచ్ భానోత్ కొండ ప్రారంభించారు.హెచ్‌పీవీ వైరస్ వల్ల కలిగే గర్భకోశ క్యాన్సర్ నివారణ కోసం ప్రభుత్వం ఈ వ్యాక్సిన్‌ను ఉచితంగా అందజేస్తోంది. ముఖ్యంగా 14-15 సంవత్సరాల మధ్య వయస్సు గల ఆడపిల్లలకు ఈ టీకాను వేయడం జరుగుతుందని వైద్య సిబ్బంది తెలిపారు. గ్రామంలోని తల్లిదండ్రులు, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డా. శ్రావంతి, పీడీఎంఓ డా. కావ్య, నర్సింగ్ అధికారులు ఉదయశ్రీ, అనూష, ఫార్మసీ ఆఫీసర్ రాధాలత, ఏఎన్ఎం సరస్వతి, ఆశ కార్యకర్తలు లీల, దుర్గ, తులసి, విజయ పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో బాలికల ఆరోగ్య రక్షణకు మరింత బలం చేకూరుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు.

## దేశానికి వెలుగులిచ్చేది సింగరేణి కార్మికులే

**– సింగరేణి కార్మికుల సేవలు మరువలేనవి**

**– మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



మంథని, ఏప్రిల్-30,నేటి శుభోదయ:సింగరేణి కార్మికుల శ్రమ, త్యాగానికి ఫలితంగానే దేశానికి వెలుగులు అందుతున్నాయని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. ఓసీపీ 1 సీహెచ్‌పీ ఆర్జీ 3లో ఉద్యోగం చేసి పదవీ విరమణ పొందుతున్న కోండ్ర రాధాకృష్ణగౌడ్ సన్మాన సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. 35సంవత్సరాలు సింగరేణి సంస్థ భవిష్యత్ కోసం నీతిగా నిజాయితీ పని చేసిన రాధాకృష్ణ గౌడ్ సేవలు మరువలేనివని కొనియాడారు. సంస్థ మనుగడ కోసం నిరంతరం శ్రమించి పదవీ విరమణ పొందుతున్న రాధాకృష్ణగౌడ్ ను సన్మానించి ఈ సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

## పెన్షనర్ల జిపిఎఫ్ చెల్లింపులు పూర్తికాలేదు






ఖమ్మం, నేటి శుభోదయ ::: 2025 అక్టోబర్ వరకు రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు సమర్పించిన జిపిఎఫ్ బిల్లుల చెల్లింపులు పూర్తిఅయినట్లు ప్రభుత్వం చేస్తున్న ప్రచారం లో ప్రచారం తప్ప వాస్తవాలకు చాలా దూరంగా ఉన్నదని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం (ఎస్జిపిఏటి) ఖమ్మం జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య, ప్రధాన కార్యదర్శి రాయలరవికుమార్ నేడొక ప్రకటనలొ తెలిపారు.ఖమ్మం జిల్లాలో 2025 అక్టోబర్ లోపల జిపిఎఫ్ బిల్లులు సమర్పించిన పెన్షనర్లు తమ జిపిఎఫ్ నిధులు జమ అవుతాయనుకున్న వారి ఆశలు అడియాశలయ్యాయని ఎస్జిపిఏటి జిల్లా నాయకులు తమ ప్రకటనలో ఆవేదన వ్యక్తంచేసారు.2025 అక్టోబర్ కు ముందుగానే మా జిపిఎఫ్ బిల్లులు సమర్పించామని, అయినా మా జిపిఎఫ్ బకాయిలు జమకాలేదని పెన్షనర్లు ఆవేదన చెందుతున్నారని సంఘ నాయకులు తమ ప్రకటనలో తెలిపారు ప్రతినెలా పెన్షనర్ల బకాయిలు కోసం వందల కోట్లు విడుదల చేస్తున్నామని చెప్పే ప్రకటనలకు ఆచరణలో పొంతనకుదరటం లేదని పరిశపుల్లయ్య, రాయలరవికుమార్ తమప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల బకాయిలను సత్వరం చెల్లించి ఆదుకోవాలనే చిత్తశుద్ధి రాష్ట్ర ప్రభుత్వానికి ఉంటే ఇప్పటికైనా 2025 అక్టోబర్ లోగా ఉన్న జిపిఎఫ్ బిల్లులు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం(ఎస్జిపిఏటి) ఖమ్మం జిల్లా శాఖ డిమాండ్ చేస్తున్నదని పరిశపుల్లయ్య, రాయల రవికుమార్ తమ ప్రకటనలో తెలిపారు.

## వివాహ వార్షికోత్సవం శుభాకాంక్షలు
## తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 30:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రానికి చెందిన గదాగూటి మహేందర్ ముదిరాజ్ దంపతుల 17 వ వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్ మరియు మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా. శివగంగ ఆలయ కమిటీ డైరెక్టర్ పేయ్యల దేవేందర్. సేవాదళ్ నియోజకవర్గ అధ్యక్షులు గదగూటి హరికృష్ణ ముదిరాజ్. మైనార్టీ డిపార్ట్మెంట్ మండల్ చైర్మన్ మహమ్మద్ ఇర్షాద్. యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు స్వర్ణగంటి ఆకాష్. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహేశ్వరం 14 వ వార్డ్ ఇన్చార్జ్ పుట్లగారి చందు.10 వ వార్డు ఇంచార్జ్ కాకి మల్లేష్ ముదిరాజ్. యువ నాయకులు గదగూటి నరేష్ ముదిరాజ్. వంగూరి లక్ష్మయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## కొల్లూరి వారి పెళ్లికి హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు



( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 30:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ...ఇబ్రహీంపట్నం మండలం కొంగరకలాన్ గ్రామం కల్వకోల్ భూపాల్ రెడ్డి గార్డెన్స్ లో జరిగిన రిత్విక వెడ్స్ సాత్విక్ ముదిరాజ్ గారి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్ మరియు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షులు బంగారుగళ్ల లాజర్. మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా . కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం గ్రామ 10.వ వార్డు ఇన్చార్జి కాకి మల్లేష్ ముదిరాజ్. తదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.


## మాజీ ఎంపీపీ సోమేశ్వరమ్మ కుమారుడి వివాహానికి హాజరైన

**మాజీ మంత్రివర్యులు ఎమ్మెల్యే హరీష్ రావు,**

**టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్,**

**కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి .రాష్ట్ర నాయకులు రంగినేని**

**అభిలాష రావు .కొల్లాపూర్ మాజీ ఎంపీపీ గాదెల సుధారాణి**



వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం నేటి శుభోదయ : చిన్నంబావి మండల మాజీ ఎంపీపీ సోమేశ్వరమ్మ ప్రథమ పుత్రుడు గణేష్ రెడ్డి వివాహ కార్యక్రమం ఆగరంగా వైభవంగా జరిగింది. హైదరాబాద్ లోని ప్రమీద కన్వెన్షన్లో ఫంక్షన్ హాల్ లో చిన్నంబావి మండల ఎంపీపీ సోమేశ్వరమ్మ మధుసూదన్ రెడ్డి ఆహ్వానం మేరకు వారి ప్రథమ కుమారుడు గణేష్ రెడ్డి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగినది. ఈ యొక్క పెళ్లి వేడుకలో కొల్లాపూర్ తాలూకాలోని వివిధ గ్రామాల బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, చిన్నంబావి మండల అన్ని గ్రామాల భారత రాష్ట్ర సమితి ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలాల ఇన్చార్జి గోవిందు శ్రీధర్ రెడ్డి, గజ్జె ఏదన్న యాదవ్, చిన్నంబావి మండల సీనియర్ నాయకులు ఇంద్రసేనారెడ్డి, కేశిరెడ్డి చిన్నారెడ్డి, మాజీ సర్పంచ్ పసుపుల రంజిత్ కుమార్, అమ్మాయి పల్లి మాజీ సర్పంచ్ చక్రధర్ గౌడ్, సంపంగి మద్దిలేటి, వడ్డేమాన్ రామకృష్ణ, కురుమయ్య, ఉపసర్పంచ్ బిచ్చన్న, సర్పంచు శరత్ కుమార్ రెడ్డి, గూడెపు శివారెడ్డి, మియాపూర్ శివ, పెద్ద దగడ పాండు, ఉగ్ర నరసింహ, హిట్లర్ నరసింహ, కే వంశి, తగరం నాగరాజు, ఎస్ కుర్మయ్య, టీ మద్దిలేటి, టి కృష్ణ, టీ డ్రైవర్ కురుమయ్య, తదితరులు ఈ వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు..



Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

## 60 రూపాయలు పెట్టి ప్రతి ఐదు సంవత్సరాలకు లేబర్ కార్డు రెన్యూవల్ చేసుకోవడం మర్చిపోతే ఆపద సమయంలో కార్మికుడికి తీవ్ర నష్టం

**కార్మికుడు లేబర్ కార్డు రెన్యువల్ చేసుకోలేదని అధికారులు అదే సాకు చూపి చనిపోయిన కార్మికుడికి తీవ్ర నష్టం చేయడం భావ్యం కాదు:ఎర్ర హరినాథ్.**



రాజేంద్రనగర్,ఏప్రిల్ 30(నేటి శుభోదయ):భవన నిర్మాణ కార్మికులు గుర్తుకుండి గుర్తుకు లేక 60 రూపాయలు పెట్టి రెన్యువల్ చేసుకోవాల్సిన గుర్తింపు కార్డును రెన్యువల్ చేసుకోవడం మర్చిపోతే ఆపద సమయంలో కార్మికుడికి తీవ్రంగా నష్టం జరుగుతుందని బిజెపి పార్టీ మజ్దూర్ సేల్ రంగారెడ్డి జిల్లా మాజీ కో కన్వీనర్ ఎర్ర హరినాథ్ తెలిపారు.గురువారం భవన నిర్మాణ కార్మికులు తమ లేబర్ కార్డు రిన్యూవల్ విషయంలో జాగ్రత్త వహించకుండా నిర్లక్ష్యం చేయడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ప్రతి 5సంవత్సరలకు ఒక్కసారి కేవలం రూ.60 చెల్లించి రిన్యూవల్ చేయించుకోవాల్సి ఉన్నప్పటికీ,అనేక మంది కార్మికులు అది మరిచిపోవడం వల్ల ప్రభుత్వ పథకాల లబ్ధిని కోల్పోతున్నారు.ఇలా రిన్యూవల్ చేయించుకోకపోవడం కారణంగా ఒక్కో కార్మికుడు సుమారు రూ.2.60 లక్షల వరకు నష్టపోతున్నట్లు తెలుస్తోంది.ఈ నేపథ్యంలో కార్మికులు ప్రభుత్వాన్ని కోరుతూ రూ.60 రిన్యూవల్ విధానాన్ని రద్దు చేసి,లేబర్ కార్డులను శాశ్వతంగా (పర్మనెంట్‌గా)జారీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు.ఇప్పటికే రిన్యూవల్ చేయించుకోకపోవడం వల్ల అనేక మంది అర్హులైన కార్మికులు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను పొందలేకపోయామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అందులో ముఖ్యంగా ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ వర్గాల కార్మికులు తీవ్రంగా నష్టపోవడం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా కార్మిక శాఖ ఉన్నతాధికారులు స్పందించి లేబర్ కార్డు ఐదు సంవత్సరాల రెన్యూవల్ కు బదులు శాసితంగా కార్డు ఇచ్చే విధంగా చర్యలు చేపడితే కార్మికులకు ఎలాంటి నష్టం జరగకుండా ఉంటుందని ఆయన కోరారు.

## సాజీ రాజు మృతికి నివాళులర్పించిన బాలాజీ



ఏన్కూర్, నేటి శుభోదయ:::ఏన్కూరు మండల పరిధిలోని పైనంపల్లి తండాకు చెందిన ధారావత్ సాజీ రాజు మరణవార్త తెలిసిన వెంటనే వైరా నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, జిల్లా మాజీ దిశ కమిటీ సభ్యులు బాదవత్ బాలాజీ ఆయన నివాసానికి చేరుకుని పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో మంగయ్య, భూక్య బాలాజీ, ధరావత్ శ్రీను, బాదవత్ నాగేష్ తదితరులు పాల్గొని మృతుడి కుటుంబానికి తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.

## డివిజన్లలో పర్యటించిన మున్సిపల్ కమిషనర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఏప్రిల్ 30 నేటి శుభోదయ :నిజామాబాద్ నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ గురువారం ఆయా డివిజన్లలో పర్యటించారు.53వ డివిజన్ పరిధిలోని హష్మీ కాలనీ,శాంతినగర్,పీలా స్కూల్ తదితర ప్రాంతాలను కాలినడకన సందర్శిస్తూ క్షేత్రస్థాయిలో నెలకొని ఉన్న సమస్యలను పరిశీలించారు.ప్రధానంగా శానిటేషన్ నిర్వహణ,తాగునీటి సరఫరా గురించి స్థానికులను ఆరా తీశారు.అవసరమైన చోట సీ.సీ రోడ్లు,డ్రైనేజీల నిర్మాణాల కోసం ప్రతిపాదనలు రూపొందించాలని అధికారులకు సూచించారు.అక్కడక్కడా రోడ్లపై పేరుకుని ఉన్న చెత్త కుప్పలను గమనించి,వెంటనే తొలగింపజేయాలని ఆదేశించారు.వేసవిలో తాగు నీటి ఇబ్బందులు ఏర్పడకుండా ముందస్తుగానే జాగ్రత్తలు తీసుకుంటున్నామని,ఎక్కడైనా సమస్య ఉంటే తమ దృష్టికి తేవాలని స్థానికులకు సూచించారు.కాగా నీటి సరఫరా తీరును నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు.అనంతరం కమిషనర్ 9వ డివిజన్ లోని ఆయా ప్రాంతాలను సందర్శించారు.కమిషనర్ వెంట సంబంధిత డివిజన్ల కార్పొరేటర్లు,డిప్యూటీ కమిషనర్ రవి బాబు,అధికారులు ఇనాయత్,సాజిద్ తదితరులు ఉన్నారు.

## నీట్ ఎంట్రెన్స్ ఎగ్జామ్ సెంటర్లను సందర్శించిన కలెక్టర్

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఏప్రిల్ 30 నేటి శుభోదయ :మే 3వ తేదీన జరగనున్న నీట్ ఎంట్రన్స్ ఎగ్జామ్ ను పురస్కరించుకుని కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం పరీక్షా కేంద్రాలను సందర్శించారు.డిచ్పల్లి లోని తెలంగాణ యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్,కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగాలతో పాటు నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని యూజీ బ్లాక్,ఆర్ట్స్ అండ్ హ్యూమానిటీస్ బ్లాక్ లను సందర్శించి అందుబాటులో ఉన్న సదుపాయాలు పరిశీలించారు.కట్టుదిట్టమైన బందోబస్తు మధ్యన పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని అధికారులకు సూచించారు.విద్యార్థులు ఇబ్బంది పడకుండా పరీక్షా కేంద్రాల్లోని ఆయా గదుల వివరాలను తెలియజేసేలా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు.వేసవి తీవ్రత దృష్ట్యా తాగునీటి వసతితో పాటు ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లను తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలని,ప్రతి పరీక్షా కేంద్రం వద్ద ఏఎన్ఎం లను నియమించాలని ఆదేశించారు.అభ్యర్థులు కూడా తమ వెంట గాజు సీసాలలో మంచినీటిని తెచ్చుకోవచ్చని కలెక్టర్ సూచించారు.ఎండ తీవ్రత నుండి రక్షణ పొందేందుకు వీలుగా గొడుగులను కూడా తెచ్చుకోవచ్చని తెలిపారు.అయితే పరీక్షా కేంద్రాల్లో సెల్ ఫోన్లు,ఇతర ఎలక్ట్రానిక్ ఉపకరణాలు అనుమతించబోమని స్పష్టం చేశారు.ఏ చిన్న తప్పిదానికి సైతం అవకాశం లేకుండా నీట్ ప్రవేశ పరీక్షలను పక్కాగా నిర్వహించాలని,సీ.సీ కెమెరాల నిఘాలో పరీక్షలు జరగాలని అధికారులకు సూచించారు.మే 3వ తేదీన మధ్యాహ్నం 2.00 గంటల నుంచి 5.00 గంటల వరకు కొనసాగే నీట్ ఎంట్రన్స్ ఎగ్జామ్ కోసం జిల్లాలో 7 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు.డిచ్పల్లి లోని తెలంగాణ యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ భవనంలో,అదేవిధంగా కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ భవనంలో,నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని యూజీ బ్లాక్ లో,ఆర్ట్స్ అండ్ హ్యూమానిటీస్ బ్లాక్ లో,బోధన్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో,బోధన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో,నిజామాబాద్ కంటేశ్వర్ లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో,మాక్లూర్ లోని ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు.ఉదయం 11.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు విద్యార్థులను కేంద్రాల్లోకి అనుమతిస్తారని అన్నారు.విద్యార్థులు ఒరిజినల్ గుర్తింపు కార్డు,ఆధార్ కార్డుతోహాజరుకావాలని సూచించారు.కలెక్టర్ వెంట డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ,సంబంధిత అధికారులు ఉన్నారు. అదనపు కలెక్టర్ సందర్శన నీట్ ఎంట్రన్స్ ఎగ్జామ్ నేపథ్యంలో అదనపు కలెక్టర్ దిలీప్ కుమార్ నిజామాబాద్ నగరంలోని కంటేశ్వర్ లో గల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల పరీక్షా కేంద్రాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు.అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు.

## ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సహజమే

**:మార్కెట్ కమిటీ చైర్మన్ గుగులోత్ లచ్చిరాం నాయక్.**




ఏన్కూర్, నేటి శుభోదయ:: ప్రతి ప్రభుత్వఉద్యోగికి పదవి విరమణ అనేది సహజమేనని ఏన్కూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ గుగులోత్ లచ్చిరాం నాయక్ అన్నారు. స్థానిక మార్కెట్ కమిటీ కార్యాలయంలో పనిచేస్తున్న మాలోత్ హర్జ గత 41 సంవత్సరాలుగా వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తూ ఏన్కూర్ మార్కెట్లో ఆఫీస్ సబార్డినేట్ గా పనిచేస్తూ గురువారం పదవి విరమణ పొందారు. ఈ సందర్భంగా చైర్మన్ లచ్చిరాం నాయక్ పూలమాలలువేసి శాలువాలతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ....గత 40 సంవత్సరాలుగా మాలోత్ హర్జ ఎన్నో ఒడిదొడుకులు అధిగమించి ఉద్యోగ విరమణ పొంతనందుకు ఎంతో సంతోషకరమని అన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో హాయిగా గడపాలని ఆయన కోరారు. హర్జ కు ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు ఇవ్వాలని ఆయన కోరారు. హర్జ కుటుంబ సభ్యులు హాజరై జ్ఞాపికలు అందజేశారు .ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆన్ గెజిటెడ్ జిల్లా అధ్యక్షుడు కిరణ్ కుమార్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిఎమ్ఓ నరేంద్ర, మార్కెట్ డైరెక్టర్లు శోభ నాయక్, వెంకయ్య, రమణ,మార్కెట్ కమిటీ సెక్రటరీలు అనూష, వెంకటేశ్వర్లు, బబ్లు, సూపర్వైజర్ రామారావు, మార్కెట్ కమిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మే డే మహోత్సవాన్నికి ప్రతి కార్మికుడు విచ్చేసి సంబరాలు ఘనంగా నిర్వహించుకుందాం:జే ఆనంద్ గౌడ్




రాజేంద్రనగర్,ఏప్రిల్ 30)నేటి శుభోదయ):కార్మికులు ఏకమై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తమ హక్కులను నెరవేర్చే వరకు పోరాటం చేయడానికి సిద్ధంగా ఉండాలని సిపిఐ పార్టీ రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు జే ఆనంద్ గౌడ్ పిలుపునిచ్చారు.గురువారం ప్రపంచ కార్మికుల మే డే మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు తప్పకుండా రాజేంద్రనగర్ సిపిఐ పార్టీ కార్యాలయానికి విచ్చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## జర్నలిస్టులకు ముఖ్య గమనిక



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఏప్రిల్ 30 నేటి శుభోదయ :అక్రిడిటేషన్ కార్డుల గడువు 30-04-2026 తో ముగియనున్న నేపథ్యంలో,2026-2028 కాలానికి సంబంధించిన కొత్త అక్రిడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియ కొనసాగుతున్నందున,జర్నలిస్టుల సౌకర్యార్థం ప్రస్తుతం అమల్లో ఉన్న బస్ పాస్‌ల గడువును మరో నెల రోజుల పాటు అంటే 31-05-2026 వరకు పొడిగించాలని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థను సమాచార,పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ కోరడం జరిగింది.కొత్త అక్రిడిటేషన్ కార్డులు జారీ అయ్యే వరకు,ప్రస్తుతం ఉన్న బస్ పాస్‌లను చూపించి జర్నలిస్టులు ప్రయాణించేందుకు అనుమతించాలని కోరడం జరిగింది.కావున జర్నలిస్టులు ఇట్టి విషయాన్ని గమనించగలరని డిపిఆర్ఓ పద్మశ్రీ తెలిపారు.



## ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవం లబ్ధిదారులతో గృహ ప్రవేశాలు

**ప్రారంభించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్**








వికారాబాద్ ఏప్రిల్ 30 నేటి శుభోదయ:వికారాబాద్ నియోజకవర్గంలోని వికారాబాద్ మండలం బురంతపల్లి, ధారూర్ మండలం గురుదొట్ల మరియు కుక్కింద గ్రామాలలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను రాష్ట్ర శాసనసభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యుడు గడ్డం ప్రసాద్ కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా కొత్త ఇళ్లలో నివాసం ప్రారంభించిన లబ్ధిదారులతో కలిసి గృహ ప్రవేశాలు నిర్వహించారు. పేదల స్వంతింటి కల సాకారం కావడం ఆనందదాయకమని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న గృహ పథకాల ద్వారా నిరాశ్రయ కుటుంబాలకు భద్రమైన నివాసం కల్పించడం ప్రధాన లక్ష్యమని తెలిపారు.ఇళ్ల యజమానులకు శుభాకాంక్షలు తెలియజేసి నూతన వస్త్రాలను అందజేశారు. కొత్త ఇళ్లలో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని పేర్కొన్నారు.

## ఆర్టీసీ బస్సులో బంగారు గొలుసు దొంగతన యత్నం

**అప్రమత్తతతో మహిళ చేతికి చిక్కిన నిందితురాలు,**

షాద్ నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఫిబ్రవరి 30:ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న సమయంలో బాలిక మెడలో ఉన్న బంగారు గొలుసును కట్ చేసి దొంగతనం చేయడానికి యత్నించిన మహిళను ప్రయాణికురాలు ధైర్యంగా పట్టుకుని పోలీసులకు అప్పగించిన ఘటన రంగారెడ్డి జిల్లా నందిగామ మండల పరిధిలో చోటుచేసుకుంది పోలీసుల వివరాల ప్రకారం నందిగామ గ్రామంలోని అయ్యప్ప టెంపుల్ ప్రాంతానికి చెందిన శ్రీమతి పుర్ర లక్ష్మి (40) తన కుమార్తె మహేశ్వరితో కలిసి గురువారం హైదరాబాద్‌లోని గాంధీ హాస్పిటల్ నుండి ఆర్టీసీ బస్సులో స్వగ్రామానికి బయలుదేరారు మధ్యాహ్నం సుమారు 3 గంటల సమయంలో ఓ మహిళ వచ్చి మహేశ్వరి పక్కన కూర్చుంది బస్సు కొత్తూరు సమీపానికి చేరుకున్న సమయంలో ఆ మహిళ బాలిక మెడలో ఉన్న బంగారు గొలుసును కట్ చేసి దొంగతనం చేయడానికి ప్రయత్నించినట్లు తెలిసింది వెంటనే అప్రమత్తమైన పుర్ర లక్ష్మి ఆ మహిళను అడ్డుకుని పట్టుకున్నారు ఆమె వద్ద నుండి బంగారు గొలుసును స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం పట్టుబడిన మహిళ పేరు ఎరగడిండ్ల భారతి అని ఆమె నాగర్‌కర్నూల్ జిల్లా లింగాల ప్రాంతానికి చెందినదిగా గుర్తించారు అనంతరం బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

## వేదాద్రి గుట్టపై శ్రీ లక్ష్మి నరసింహ స్వామి జయంతి

**-నరసింహ స్వామిని పూజించడం వల్ల కష్టాలు తొలగి, ఇంట్లో శుభాలు కలుగుతాయి**

**-వేద పండితులు గూడ నరసింహ శాస్త్రి -ఆలయ ధర్మకర్త గూడ శ్రీనివాసమూర్తి**



నేటిశుభోదయ: తలకొండపల్లి( ఏప్రిల్ 30):నరసింహ జయంతి ప్రత్యేకం.. ఈ ఆచారం పాటిస్తే మీ కష్టాలన్నీ మాయం! నరసింహ జయంతి, వైశాఖ మాసం చతుర్దశి నాడు జరుపుకుంటారు. రంగారెడ్డి జిల్లా పాలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలోని వేదాద్రి గుట్టపై స్వయంభుగా వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో స్వామివారి జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఆలయ ధర్మకర్త శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ.. జ్యోతిష శాస్త్రం ప్రకారం నరసింహ స్వామి భారతదేశానికి ఉపాస్య దైవం.ఈ పవిత్రమైన రోజున నరసింహ స్వామిని పూజించడం ద్వారా కష్టాలు తొలగి, ఇంట్లో శుభాలు కలుగుతాయి.పానకం, వడపప్పు నివేదించడం ఆచారం.నరసింహ జయంతి ప్రత్యేకం.. ఈ ఆచారం పాటిస్తే మీ కష్టాలన్నీ మాయం!వైశాఖ మాసం, శుక్ల పక్ష చతుర్దశి తిథి నాడు శ్రీమహావిష్ణువు నరసింహావతారంలో ఆవిర్భవించిన పవిత్ర దినాన్ని నరసింహ జయంతిగా భారతదేశం అంతటా భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు. జ్యోతిష శాస్త్రాన్ని అనుసరించి,నరసింహ స్వరూపం సనాతన భారతదేశానికి,భారతీయులందరికీ ఉపాస్య దైవం. మాఘ మాసం నుంచి వైశాఖ మాసం చివరి వరకు వివిధ క్షేత్రాలలో నృసింహ ఉత్సవాలు నిర్వహించబడతాయి.భక్తుల పట్ల అపార కరుణ..ప్రహ్లాద చరిత్ర నరసింహావతారానికి మూలం. తన తండ్రి హిరణ్యకశ్యపుడు దైవం లేదని, తానే దైవమని వాదిస్తున్నప్పటికీ, ప్రహ్లాదుడు నారాయణుడే సర్వోన్నతుడని బలంగా విశ్వసించాడు. కలడందురు దీనులయెడ అనే పద్యం ద్వారా స్తంభంలో కూడా దైవం ఉన్నాడని ప్రహ్లాదుడు నిరూపించాడు.భగవంతుడు అడిగిన వెంటనే ఆ స్తంభం నుండి నరసింహ రూపంలో ఆవిర్భవించి, హిరణ్యకశ్యపుడిని సంహరించి ప్రహ్లాదుని రక్షించాడు. ఈ సంఘటన దైవ ఉనికిని, భక్తుల పట్ల ఆయనకున్న అపారమైన కరుణను స్పష్టం చేస్తుంది.నరసింహావతారం మన మనసులో నిరంతరం మెదులుతున్న కష్టాలు, దైవం ఉనికి గురించిన ప్రశ్నలకు సమాధానం. దుఃఖంలో ఉన్న మనల్ని కాపాడే ఆపన్న హస్తం నరసింహుడిదే అని ఆలయ ధర్మకర్త శ్రీనివాసమూర్తి వివరించారు. కార్యక్రమంలో




## ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలలో పాల్గొన్న ఎమ్మెల్యే మున్సిపల్ చైర్మన్



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఏప్రిల్ 30 :షాద్ నగర్ పట్టణం లో ,7వార్డులో సూర్య కాలనీ లో పిట్టల సురేష్ మనీషా, పిట్టల శంకర్- స్వప్న, యాదగిరి నిర్మించుకున్న నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి హాజరై దంపతులకు నూతన పట్టు వస్త్రాలు పెట్టిన ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ గారు, మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్,ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా సొంత ఇంటి నిర్మాణం కోసం కలలు కన్నామని అయినా తమ ఆర్థిక స్తోమత సరిగా లేక అద్దె ఇళ్లల్లో ఉంటూ చాలీచాలని జీవనం గడిపేమని, ఇక సొంత ఇంటి కల నెరవేరదు అనుకుని నిరాశ చెందిన మాకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించి రూ.5 లక్షల రూపాయలు అందజేసిందని ఇలాంటి ప్రభుత్వం పదికాలాలపాటు చల్లగా ఉండాలని స్వప్న, మనీషా యాదగిరి కుటుంబ సభ్యులు వారి మనోభావాలను వ్యక్తం చేశారు. అలాగే ఎమ్మెల్యే ఎల్లప్పుడు నిరుపేదల గురించి ఆలోచించే వ్యక్తి అని తామెప్పుడు ఫోన్ చేసిన మా బాధలు వివరించిన క్షణాల్లో స్పందించి పరిష్కరించాడని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ కొప్పునూరి ప్రవీణ్, పెంటయ్య, రాజు నాయక్, మురళీమోహన్(అప్పి), దిలీప్ బచ్చలి నరేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్ ముబారక్ అలీఖాన్ , సుజీవన్, చందు నాయక్ ,చందు, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బెక్కెం గ్రామంలో ఉపాధి హామీ పనులను వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం ఆంజనేయులు సందర్శించారు

**నాలుగు వారాలైనా కూలీ డబ్బులు లేవు. పని ప్రదేశంలో తాగునీరు, నీడ లేక ఇబ్బందులుం. కూలీ పెంపు, పనిదినాలు పెంచాలని డిమాండ్**



చిన్నంబావి ఏప్రిల్ 30 నేటిశుభోదయ:చిన్నంబావి మండలము బేక్కెం గ్రామములో ఉపాధి పని ప్రదేశాన్ని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఏం.ఆంజనేయులు సందర్శించడం జరిగింది.ఈ సందర్భంగా వ్యవసాయ కూలీలను తమ సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది.గ్రామంలో గత నాలుగు వారాల నుంచి ఉపాధి పనులు చేస్తున్నా, నేటికి కూడా కూలీ డబ్బులు రాలేదని పని ప్రదేశంలో మంచినీళ్ల సౌకర్యం కల్పించలేదని, కంటి ఫోటో మూలంగా అదనంగా రెండు గంటలు పని ప్రదేశంలో ఉండవలసి వస్తుందని,కూలీలకు రాకపోకలకు ఎలాంటి వాహన సౌకర్యాలు లేవని, ప్రస్తుతం ఉపాధి కూలీకి 300 అయినా,పెరిగినధరలకు ఏ నిత్యవసర వస్తువు కూడా రావటం లేదని / సరిపోవడం లేదని,వ్యవసాయంలో యంత్రాల మూలంగా మరియు కలుపు నివారణ మందు మూలంగా కూలీలకు సంవత్సరం పొడుగునా పనులు దొరకడం లేదని, కాబట్టి, ఉపాధి కూలీలకు తక్షణమే పనిచేసిన రోజుల డబ్బులను విడుదల చేయాలని, 300 నుంచి 800 రూపాయలకు కూలి పెంచాలని,వందరోజుల పని నుంచి 200 రోజుల పని దినాలకు పెంచాలని, ఉపాధి పని ప్రదేశానికి రాకపోకలకు ప్రభుత్వమే వాహన సౌకర్యం కల్పించాలని, నీడనిచ్చే టెంట్లు, మంచినీరు సౌకర్యం కల్పించాలని, కంటి ఫోటో సిస్టాన్ని రద్దు చేయాలని మరియు తదితర డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## బస్సులో చైన్ స్నాచింగ్... మహిళా నిందితురాలు అరెస్ట్




షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఏప్రిల్ 30 కొత్తూరు: హైదరాబాదు నుండి కొత్తూరుకు వస్తున్న బస్సులో మహిళ మెడలోని బంగారు పుస్తెల తాడు దొంగిలించిన ఘటన కలకలం రేపింది. బస్సు కొత్తూరుకు చేరుకునే సరికి తన చైన్ కనిపించకపోవడంతో బాధిత మహిళ ఆందోళనకు గురైంది. వెంటనే బస్సును నిలిపి ప్రయాణికులను తనిఖీ చేయగా అనుమానాస్పదంగా ప్రవర్తిస్తున్న ఓ మహిళపై అనుమానం వ్యక్తమైంది.ఆమె నాగర్ కర్నూల్ జిల్లాలోని లింగాల నగర్‌కు చెందిన ఇరగదేండ్ల భారతి అని గుర్తించారు. స్థానికులు ఆమెను పట్టుకుని పోలీసులకు సమాచారం అందించారు. అనంతరం కొత్తూరు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని నిందితురాలిని అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక



## సంగెంలో టీబీ నివారణకు ఉచిత ఎక్స్‌రే శిబిరం



కేశంపేట, నేటి శుభోదయ:టీబీ ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా సంగెం గ్రామంలో ప్రత్యేక ఎక్స్‌రే క్యాంప్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ వేణుగోపాల చారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి, గ్రామ ప్రజలకు ఉచితంగా ఛాతీ ఎక్స్‌రే పరీక్షలు నిర్వహించారు. క్షయవ్యాధి నిర్మూలన లక్ష్యంగా నిర్వహించిన ఈ శిబిరంలో వైద్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పిస్తూ, అనుమానాస్పద లక్షణాలపై పరీక్షలు చేపట్టారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..క్షయవ్యాధి ప్రారంభ దశలో గుర్తిస్తే పూర్తిగా నయం చేయవచ్చని, ఎక్కువకాలంగా దగ్గు, బరువు తగ్గడం, అలసట వంటి లక్షణాలు ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. రంగారెడ్డి జిల్లా నుండి వచ్చిన మొబైల్ ఎక్స్‌రే యూనిట్ ద్వారా గ్రామస్థులకు ఆధునిక వైద్య సేవలు అందించటం విశేషంగా నిలిచింది.వైద్యాధికారి డాక్టర్ నికిత మాట్లాడుతూ, టీబీ నిర్మూలనలో ప్రతి ఒక్కరి సహకారం అవసరమని, ప్రభుత్వ సేవలను ప్రజలు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ క్యాంప్ ద్వారా గ్రామ ప్రజలు ఆరోగ్యంపై మరింత జాగ్రత్తగా ఉండాలని, అవసరమైన పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, ఆరోగ్య సిబ్బంది మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం..



కేశంపేట, నేటి శుభోదయ: కేశంపేట మండలం వేముల నర్వ గ్రామానికి చెందిన మోటె బుచ్చమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ కుటుంబానికి ఆర్థిక సహాయంగా ఐదువేల రూపాయలను గ్రామ సర్పంచ్ పల్లె ముని సువర్ణ నరసింహులు అందించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిర్ర చంద్రయ్య, ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు చిర్ర శ్రీను, టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు చిర్ర రాజు, సెల్ ఓ జి రామచంద్రయ్య, పెద్ద కుర్మ ఆవ ఆంజనేయులు,కటిక యాదయ్య లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యా...!- ఇప్పటికైనా మాకు న్యాయం చేయండి

### - పువ్వాడ ఉదయ్ నగర్ బాధితుల ఆక్రందన



ఖమ్మం, నేటి శుభోదయ ::: అయ్యా.. ఇకనైనా మాకు న్యాయం చేయండి అంటూ పువ్వాడ ఉదయ్ నగర్ కు చెందిన బాధిత మహిళలు వేడుకుంటున్నారు. గతంలో పుష్కర కాలం క్రితం సాగర్ కాల్వ పైన గుడిసెలు వేసుకున్న తమను అక్కడి నుంచి తొలగించి కోయచెలక రెవెన్యూ సర్వే నంబర్ 192లో, పువ్వాడ ఉదయ్ నగర్ లో సుమారు 72 గజాల స్థలాన్ని ఆ నాటి అధికార యంత్రాంగం తమకు ప్లాటు ఇచ్చిందని బాధిత మహిళలు కాశబోయిన అలివేలు మంగ, ఓర్సు రంగమ్మ, బత్తుల సుభద్ర, బత్తుల నాగేంద్ర, జోగు భాగ్యమ్మలు తెలిపారు. మాలో కొంతమందికి 58 జీఓను అనుసరించి క్రమబద్ధీకరణ చేయగా మరి కొంత మందికి ఇందిరమ్మ పథకం క్రింద ఇళ్లు మంజూరు చేశారని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా తమలో కొందరు ఇంటి నిర్మాణాలు చేసుకోగా అందులో కొందరికి ఇంటి నెంబర్లు జారీ అయ్యాయని, మరి కొందరికి నిర్మాణంలోనే ఉన్నాయని చెప్పారు. తమ పక్కనే ఖాళీ జాగా ఉండగా రత్నకుమారి అనే మహిళ ఇది తన ప్రైవేటు స్థలం అని ప్రకటించగా రెవెన్యూ, పంచాయతీ, పోలీస్ వర్గాలు ఆ స్థలం ఆమెదంటూ సపోర్ట్ చేశారు. ఆ స్థలం పొందిన సదరు మహిళ తమ ప్లాట్లు కూడా కబ్జా చేసేందుకు తమ ప్లాట్లు కూడా ప్రైవేటు భూ భాగంలో ఉన్నాయని ఆమె నోటీసులు పంపించిందని ఆందోళన వ్యక్తం చేశారు. పువ్వాడ ఉదయ్ నగర్ వెలసిన నాటి నుంచి నేటి వరకు పువ్వాడ ఉదయ్ నగర్ లో భూ సంబంధిత వివాదాలే రాజ్యమేలుతున్నాయని ఆరోపించారు. అధికార పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, తమ లాంటి బాధితులు ఇంకో వైపు ఉన్నారని తెలిపారు. తమలో కొందరికి ఇప్పటి వరకు ఇంటి నెంబర్లు కేటాయించక పోవడం దారుణమని అదే విధంగా పూర్తయిన ఇళ్లకు ఫొటోలు తీసి నిధులు మంజూరు కాకుండా నిత్యం తమను పంచాయతీ కార్యాలయానికి కార్యదర్శి తిప్పుకుంటున్నాడని విమర్శించారు. పంచాయతీ కార్యదర్శి అడిగిన విధంగా తాము డబ్బులు సమర్పించక పోవడం వల్లనే ఈ దుస్థితి ఏర్పడిందని అన్నారు. ఇటీ వల తమపై అకారణంగా రత్నకుమారి అనే మహిళ పోలీస్ స్టేషన్ లో కేసు వేయడం జరిగిందని పేర్కొన్నారు. రత్నకుమారి కుమారుడు నిర్మాణ పనులు చేస్తున్న సమయంలో తాము అడ్డుకున్నట్లు ఆరోపిస్తూ.. రత్న కుమారి చేత కేసులు పెట్టారని వాపోయారు. ఆ నిర్మాణాల సమయంలో తాము ఈ అంశం కోర్టులో ఉండగా నిర్మాణాలు ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించిన పాపానికి కేసులు ఎందుకు పెట్టారని అడిగినందుకే కసులు పెట్టారని ఆరోపించారు. రెవెన్యూ, పంచాయతీ అధికారులే కాకుండా పోలీసు అధికారులు సైతం తమకు అండగా ఉండకుండా రత్నకుమారికి మద్దతుగా నిలుస్తున్నారని ఆరోపించారు. అయ్యా ఇప్పటికైనా తమకు న్యాయం చేయాలని పువ్వాడ ఉదయ్ నగర్ కు చెందిన మహిళలు పేర్కొంటున్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా రావాణా శాఖ కార్యాలయం నందు వేసవి తీవ్రత దృష్ట్యా కార్యాలయానికి వచ్చే ప్రజల కోసం తెలంగాణ రాష్ట్ర రీజినల్ ట్రాన్స్ పోర్ట్ అథారిటీ మెంబర్ గజ్జెల్లి వెంకన్న అధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గురువారం రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ, డిసిసి మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జేఎన్ శ్రీనివాసరావు, ఇంచార్జి ఆర్ టి ఓ ఏఓ రవి, ఎం విఐ స్వర్ణలత, టి నాగభూషణం, వెంకటప్పయ్య, హరి, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దోబ్బల సౌజన్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వెజండ్ల సాయి కుమార్,యస్.సి.సెల్ అధ్యక్షులు బోడ్డు బోందయ్య,బాలాజీ నాయక్,మూడుమూంతల గంగారాజు,అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## దత్తత తీసుకోవడం చట్ట విరుద్ధం ఎంపీడీవో బన్సీ లాల్

**హాస్పిటల్ నుంచి లేదా దళారుల ద్వారా పిల్లల్ని అనధికారికంగా.దత్తత తీసుకోవడం చట్ట విరుద్ధం... ఎంపిడివో బన్సీలాల్. అనధికార దత్తత వల్ల వచ్చే ప్రమాదాల గురించి అవగాహన కార్యక్రమం దత్తత అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఫరూక్నగర్ ఎంపీడీవో బన్సీలాల్ మరియు సిడిపిఓ ఉదయ**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఏప్రిల్ 30 :హాస్పిటల్స్ నుండి లేదా దళారుల ద్వారా పిల్లల్ని అనధికార దత్తత తీసుకోవడం చట్ట విరుద్ధమని స్థానిక ఎంపీడీవో బన్సీలాల్ అన్నారు. ఈరోజు ఫరూక్ నగర్ మండల్ ఎంపీడీవో కార్యాలయంలో షాద్ నగర్ సిడిపిఓ ఉదయ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దత్తత అవగాహన సదస్సుకు ముఖ్యఅతిథిగా ఫరూక్నగర్ మండల్ ఎంపీడీవో బనిసిలాల్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో చట్టబద్ధ దత్తత ప్రక్రియ మరియు అనధికార దత్తత వల్ల వచ్చే ప్రమాదాల గురించి మరియు వాటి రక్షణ ల గురించి ఐసిడిఎస్ సూపర్వైజర్లు విజయ మరియు సంధ్య విపులంగా వివరించారు. పిల్లల్ని దత్తత తీసుకోవాలనుకునే పెళ్లయిన జంట కనీసం 2 ఏళ్ల కలిసి ఉండాలని, ఇద్దరి వయసు కలిపి పిల్లవాడి కన్నా 25 ఏళ్లు ఎక్కువ ఉండాలని , ఒంటరి మహిళ ఏ వయసు బిడ్డనైనా దత్తత తీసుకోవచ్చునని, ఒంటరి పురుషుడు మాత్రం ఆడపిల్లను దత్తత తీసుకోవడం వీలు కాదని ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయ చెప్పారు. దత్తత తీసుకునే వారి వయసు కనీసం 25 ఏళ్లు నుండి గరిష్టం 55 ఏళ్ల లోపు ఉండాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ సంధ్య చెప్పారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ ఉదయ మాట్లాడుతూ పిల్లల్ని దత్తత తీసుకునేవారికి ఆ పిల్లలను పోషించే స్తోమత ఉందా లేదా, పిల్లల్ని చదివించే స్తోమత ఉందా లేదా అని బాలల సంరక్షణ కేంద్రం వారు అన్ని ఎంక్వయిరీలు చేసి పిల్లలని దత్తతగా ఇస్తారని చెప్పారు. కొంతమంది పిల్లల్ని దత్తత తీసుకొని వారిని చదివించలేక పోషించలేక ఇతరులకు అమ్ముకునేవారు ఉంటారని అలాంటి వారితో జాగ్రత్తగా ఉండాలని తెలియజేసారు.తదుపరి హెల్త్ ఎడ్యుకేటర్ జె. శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామాలలో, తండాలలో కొంతమంది తల్లితండ్రులకు ఎక్కువ మంది ఆడపిల్లల సంతానం ఉంటే , వారు వాళ్ళ పిల్లలని వేరే వాళ్లకు అమ్ముతున్నారని , అలాంటి విషయాలు గ్రామాల్లో పనిచేస్తున్న ఆశాలకు, అంగన్వాడీ టీచర్లకు, విలేజి సెక్రెటరీ వాళ్లకి తెలిస్తే అట్టి విషయాన్ని వెంటనే హెల్ప్ లైన్ నెంబర్ 1098 వారికి లేదా పోలీసు శాఖ వారికి తెలియజేయాలని సూచించారు. పిల్లల్ని చట్ట విరుద్ధంగా అమ్మడం మరియు కొనడం రెండు కూడా తప్పేనని, వారి ఇద్దరికీ కూడా సెక్షన్ 80 & 81 ప్రకారంగా మూడు సంవత్సరముల జైలు శిక్ష, మరియు లక్ష రూపాయలు జరిమానా విధించబడుతుందని జె.శ్రీనివాసులు హెల్త్ ఎడ్యుకేటర్ తెలియజేశారు. తదుపరి ఎంపీడీవో బన్సీలాల్ మాట్లాడుతూ అనాధ పిల్లల్ని , పిల్లలు లేని తల్లిదండ్రులు వారికి కావలసిన పిల్లల్ని, డైరెక్ట్ గా హాస్పిటల్ నుంచి లేదా దళారుల ద్వారా పిల్లల్ని అనధికార కంగా దత్తత తీసుకోవడం అనేది చట్ట విరుద్ధమని చెప్పారు. అలా తీసుకున్న వారికి సెక్షన్ 80 ప్రకారంగా మూడు సంవత్సరంల జైలు శిక్ష మరియు లక్ష రూపాయల జరిమానా, మరి ఒకసారి రెండు కూడా వర్తిస్తాయని ఎంపీడీవో బన్సీలాల్ చెప్పారు. అందువలన పిల్లలు లేని వారు ఎవరైనా పిల్లలు కావాలంటే బాలల సంరక్షణ కేంద్రం నుండి అధికారకంగా, చట్టబద్ధతగా పిల్లల్ని దత్తత తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫరూక్ నగర్ మండల్ ఎంపీడీవో బన్సిలాల్, సిడిపిఓ ఉదయ, హెల్త్ ఎడ్యుకేటర్ జె .శ్రీనివాసులు , ఏ ఈ ఓ జంగయ్య, రజియా సుల్తాన, ఐసిడిఎస్ సూపర్వైజర్లు విజయ, సంధ్య, మరియు అంగన్వాడీ టీచర్లు , విలేజ్ సెక్రటరీ లు మరియు ఆశలు మొదలగు వారు పాల్గొన్నారు..

## ఖమ్మంలో భగ్గుమంటున్న ఎండలు.

## పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, ప్రజల జీవనంపై తీవ్ర ప్రభావం

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో వేసవి ఉష్ణోగ్రతలు రోజురోజుకు ప్రమాదకర స్థాయికి చేరుకుంటున్నాయి. ఉదయం 11 గంటలు దాటితేనే సూర్యుడు బగ్గుమంటూ మండిపోతుండగా మధ్యాహ్నం సమయానికి బయట అడుగుపెట్టడం కూడా కష్టసాధ్యంగా మారింది. తీవ్ర ఎండల కారణంగా ప్రజలు అవసరం లేకుండా బయటకు రావడాన్ని పూర్తిగా తగ్గించుకున్నారు. ఫలితంగా నగరంలోని ప్రధాన రహదారులు కూడా మధ్యాహ్న వేళల్లో నిర్మానుష్యంగా కనిపిస్తున్నాయి.ఈ ఏడాది ఎండలు గత సంవత్సరాలతో పోలిస్తే మరింత తీవ్రంగా ఉన్నాయని స్థానికులు చెబుతున్నారు. ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల పైబడి నమోదవుతుండగా వేడి గాలులు ప్రజలను తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. ఉదయం నుంచే ఎండ కిరణాలు గట్టిగా పడటంతో రోజువారీ పనులు కూడా అంతరాయం చెందుతున్నాయి. చిరు వ్యాపారులు, తోపుడు బండ్లపై వ్యాపారం చేసే వారి పరిస్థితి అత్యంత దయనీయంగా మారింది. కస్టమర్లు లేకపోవడంతో రోజువారీ ఆదాయం దాదాపు నిలిచిపోయింది. ఎండలో గంటల తరబడి నిలబడలేక చాలామంది వ్యాపారులు మధ్యాహ్నం దుకాణాలు మూసివేస్తున్నారు. కొన్ని చోట్ల చల్లని పానీయాలు, జ్యూస్, ఐస్‌క్రీమ్ విక్రయాలు కొంతవరకు పెరిగినా, ఇతర చిన్న వ్యాపారాలు తీవ్ర నష్టాలను చవిచూస్తున్నాయి. ఇక వ్యవసాయ రంగంపైనా ఎండల ప్రభావం పడుతోంది. భూగర్భ జలాలు తగ్గిపోవడం, బావులు ఎండిపోవడం వంటి సమస్యలు రైతులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. సాగు నీటి కొరతతో పంటలు ఎండిపోతాయేమో అన్న భయం వ్యక్తమవుతోంది. పశువులకు నీరు, మేత కొరత కూడా పెరుగుతోంది.విద్యార్థుల పరిస్థితి మరింత క్లిష్టంగా మారింది. పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే సమయంలో ఎండ తీవ్రతను తట్టుకోవడం కష్టంగా మారుతోంది. కొందరు విద్యాసంస్థలు ఉదయం వేళల్లోనే తరగతులు నిర్వహించేలా సమయాలను మార్చుతున్నప్పటికీ, పూర్తి ఉపశమనం మాత్రం కనిపించడం లేదు. తల్లిదండ్రులు పిల్లల ఆరోగ్యంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.వైద్య నిపుణులు ఎండల ప్రభావంపై హెచ్చరికలు జారీ చేస్తున్నారు. డీహైడ్రేషన్, సన్‌స్ట్రోక్, తలనొప్పి, అలసట వంటి సమస్యలు పెరుగుతున్నాయని చెబుతున్నారు.

ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు, గర్భిణీలు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు ఎక్కువ జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. తరచుగా నీరు తాగడం, కొబ్బరి నీరు, మజ్జిగ వంటి ద్రవాలను తీసుకోవడం, తేలికపాటి దుస్తులు ధరించడం, నేరుగా సూర్యకాంతికి గురికాకుండా ఉండడం వంటి సూచనలు ఇస్తున్నారు. ఎండల తీవ్రత కారణంగా విద్యుత్ వినియోగం కూడా భారీగా పెరిగింది. కూలర్లు, ఎయిర్ కండిషనర్లు, ఫ్యాన్లు ఎక్కువగా ఉపయోగించడం వల్ల విద్యుత్ డిమాండ్ అధికమైంది. కొన్నిచోట్ల విద్యుత్ అంతరాయాలు ఏర్పడి ప్రజలు మరింత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నీటి అవసరం కూడా పెరగడంతో మున్సిపల్ సరఫరాపై ఒత్తిడి పెరిగింది. పాలకవర్గాలు ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని కొన్ని చర్యలు చేపట్టాలని భావిస్తున్నాయి.

ముఖ్య ప్రాంతాల్లో తాగునీటి సదుపాయాలు, నీడ ఏర్పాట్లు, హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయడం వంటి చర్యలు అవసరమని ప్రజలు కోరుతున్నారు. అలాగే నగరంలో చెట్ల పెంపకం, పచ్చదనం పెంచడం ద్వారా భవిష్యత్తులో ఉష్ణోగ్రతలను తగ్గించే చర్యలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. మొత్తంగా ఖమ్మంలో పెరుగుతున్న ఎండలు ప్రజల దైనందిన జీవితాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి, అవసరమైన జాగ్రత్తలు పాటించడం తప్పనిసరిగా మారింది. వేసవి కాలం ముగిసే వరకు ఈ తీవ్రత కొనసాగవచ్చని భావిస్తున్నారు.

## వడదెబ్బ నివారణ పోస్టర్ల ఆవిష్కరణ

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఏప్రిల్ 30 నేటి శుభోదయ :జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వడదెబ్బ నివారణ పోస్టర్ల ఆవిష్కరణను జిల్లా అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ కె.కిరణ్ కుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి.రాజశ్రీ తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లా అడిషనల్ కలెక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ....జిల్లాలో తీవ్రమైన వడగాలులు వేస్తున్నయని,వేసవికాలం ఎండ తీవ్రత రోజు రోజుకు పెరుగుతూ ఉండడం,వడగాలులు తీవ్రత పెరగడం వల్ల జిల్లా ప్రజలు వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ రాజశ్రీ మాట్లాడుతూ..ముఖ్యంగా వడదెబ్బ సంబవిశీచినప్పుడు తీవ్రమైన శరీర ఉష్ణోగ్రత పెరగడం,తీవ్రమైన తలనొప్పి,నాడి వేగంగా కొట్టుకోవడం,నాలుక ఎండిపోవడం,శరీరంలో నీటి శాతం కోల్పోవడం,పాక్షిక లేక పూర్తిగా ఆపస్మారకానికి చేరుకొని స్పృహ కోల్పోవడం జరుగుతుందని తెలియజేశారు.ప్రథమ చికిత్సలో భాగంగా వడదెబ్బకు గురి అయిన వ్యక్తిని త్వరగా నీడ గల ప్రదేశానికి చేర్చి శరీరాన్ని చల్లని నీటిలో ముంచిన గుడ్డతో తుడవాలి,వడదెబ్బ తగిలిన వారికి ఉప్పు కలిపిన మజ్జిగను,కొబ్బరి నీళ్లను,నిమ్మరసంలో గ్లూకోజు,ఓఆర్ఎస్ కలిపిన నీటిని త్రాగించాలన్నారు.ప్రథమ చికిత్స చేసిన వెంటనే ఏమాత్రం ఆలస్యం చేయకుండా దగ్గరలో ఉన్న ఆరోగ్య కేంద్రానికి లేదా ప్రభుత్వాసుపత్రికి తరలించాలని సూచించారు.ఎండాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు ప్రధానంగా బయట తిరగడం,ఆడటం చేయరాదు తప్పనిసరి పరిస్థితిలో ఎండలోకి వెళితే గొడుగు,టోపీ,చల్లని రుమాళ్లను తప్పక ధరించాలి,తేల్లని నూలు వస్త్రాలు మాత్రమే వాడాలి.నీరు,ఇతర ద్రవ పదార్థాలు వీలైనంత ఎక్కువగా తీసుకోవాలి,మత్తుపానియాలు తీసుకోరాదు,వడదెబ్బకు గురైన వారికి ఏమాత్రం ఆలస్యం చేయకుండా దగ్గరలో ఉన్న ఆరోగ్య కేంద్రం లేదా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలి అత్యంత అవసరం అయితేనే బయటకు వెళ్లాలని ముఖ్యంగా పిల్లలు వృద్దులు గర్భిణీ స్త్రీలు అనారోగ్యంతో బాధపడేవారు జాగ్రత్తగా ఉండాలి.ఎండ తీవ్రత వేడిగా ఉన్న రోజులలో తప్పనిసరిగా చేయవలసినవి ఏమిటంటే గొడుగు వాడడం,తెలుపు రంగు గల పలుచటి కాటన్ వస్త్రాలు ధరించడం,టోపీ,రుమాలు పెట్టుకోవడం ఉప్పు కల్పిన మజ్జిగ లేదా గ్లూకోజు కలిపిన నీరు త్రాగలి,ఓరల్ డిహైడ్రేషన్ ద్రావణం త్రాగడం,వడదెబ్బకి గురైన వారిని శీతల ప్రాంతానికి వెంటనే తీసుకువెళ్లడం.తడి గుడ్డతో శరీరం అంతా రుద్దుతూ ఉండడం,ఐస్ నీటిలో బట్టలు ముంచి శరీరం అంత తుడవాలి,శరీర ఉష్ణోగ్రత 101 డిగ్రీల లోపల వచ్చేవరకు ఐస్ వాటర్ బట్టతో శరీరాన్ని తుడుస్తూ ఉండాలి.ఫ్యాన్ కింద ఉండాలి,వడదెబ్బకు గురి అయిన వారిలో మంచి మార్పులు లేనిచో,శీతాకాల వాతావరణంలో దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించాలి,మంచినీళ్లు ఎక్కువసార్లు తీసుకోవాలి,ఇంటి నుంచి బయటకు వెళ్లే ముందు ఒక గ్లాస్ మంచినీళ్లు త్రాగి వెళ్లాలి,ఎండలో బయట నుంచి వచ్చిన వెంటనే ఒక మాదిరైన చల్లని నిమ్మరసం గాని,కొబ్బరి నీళ్ళు లేదా చల్లని మజ్జిగ త్రాగాలి,తీవ్రమైన ఎండలో బయటకు వెళ్ళినప్పుడు తల తిరుగుట మొదలైన అనారోగ్య సమస్యలు ఏర్పడితే దగ్గర్లో ఉన్న



వైద్యుల్ని సంప్రదించి ప్రాథమిక చికిత్స పొంది వడదెబ్బ బారిన పడకుండా జాగ్రత్త పడాలి.తప్పనిసరి పరిస్థితుల్లో ఎండలో బయటకు వెళ్లాల్సి వచ్చినప్పుడు తల తిరుగుట మొదలైన అనారోగ్య సమస్య ఏర్పడితే దగ్గర్లో ఉన్న వైద్యుల్ని సంప్రదించాలి. వడ దెబ్బకు గురి అయిన వారు చేయకూడని పనులు వ ం ం ఖ ్య ం గ ా సూర్యకిరణాలకు,వేడిగాలికి ఉదయం 11 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు గురికాకూడదు,గొడుగు లేకుండా ఎండలో తిరగరాదు,వేడి నీటిలో ముంచిన బట్టతో తుడవరాదు,దగ్గర్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకు వెళ్లడంలో నిర్లక్ష్యం,ఆలస్యం,చేయరాదు.ఎండలో బయట నుండి వచ్చిన వెంటనే ఇంటిలో తీపి పదార్థాలు,తేనె తీసుకోరాదు,శీతల పానీయములు,మంచు ముక్కలు తీసుకుంటే గొంతుకు సంబంధించిన అనారోగ్యము ఏర్పడుతుంది.వడదెబ్బ నివారణకై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతున్నది. క్షేత్రస్థాయిలో వైద్య సిబ్బందిని అప్రమత్తం చేసి ప్రజలు వడదెబ్బకు గురి కాకుండా జాగ్రత్తలు తీసుకునేలా సిద్ధం చేయడం జరిగింది.జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు,పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో రాపిడ్ రెస్పాన్స్ టీమ్లను ఏర్పాటు చేయడం జరిగింది.క్షేత్రస్థాయిలో ఏఎన్ఎంలు ఆశాలు వారి వారి గృహ సందర్శనలో ప్రథమ చికిత్స మందులతో పాటు ఓఆర్ఎస్ ప్యాకెట్లను తమ వద్ద ఉంచుకొని గృహ సందర్శనం లో వడదెబ్బకు గురైన వ్యక్తులకు ఓఆర్ఎస్ ప్యాకెట్స్ అందజేయడం జరుగుతుంది అన్నారు.ఉపాధ...

## ప్రజావాణి కి విశేష స్పందన : కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు

: నూతి ఖమ్మం, నేటి శుభోదయ ::: జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశానుసారం టి పి సి సి అద్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు, తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ల సహకారంతో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానకి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ లు జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా లోని ప్రజల సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేసే ఉద్దేశంతో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశానుసారం , టి పి సి సి అద్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ల సహకారంతో ఈ ప్రజా దర్బార్ కార్యక్రమమును నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు వ్యవహరిస్తారని అన్నారు. తదనంతరం హాజరైన ప్రజలు,కార్యకర్తలు విజ్ఞాపన పత్రాలు అందజేశారని ఆయా ప్రాంతాల్లో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, ఈ ప్రజా ధ్బర్భార్ పేరును ప్రజావాణి గా మార్పు చేస్తున్నామని అన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర గిడ్డంగులు సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ మంచి ఉద్దేశంతో ప్రజా సంక్షేమం



కొరకు కార్యక్రమం తీసుకొన్న జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ని అభినందించారు. అదే విధంగా జిల్లా ప్రజలు,కార్యకర్తలు ఈ ప్రజావాణి కార్యక్రమమును వినియోగించుకోవాలని కోరారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ముందుగా ప్రజావాణి కార్యక్రమం తీసుకొన్న జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ కు అభినందనలు తెలిపారు, ఈ కార్యక్రమం ఆశామాషీ కార్యక్రమం కాదని జిల్లా ప్రజలు వారి సమస్యలపై కాంగ్రెస్ ఆఫీస్ కు వస్తారని అటువంటి వారికోసం, ప్రజా అవసర నిమిత్తం ఈ కార్యక్రమం తీసుకున్నారని , ఈ కార్యక్రమంలో వచ్చిన అర్జీలను ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు, టి పి సి సి అద్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ల దృష్టికి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ద్వారా వివరించి సమస్యల పరిష్కరనకు పాల్పడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న,జిల్లా ఐ యన్ టి యు సి అద్యక్షులు కొత్తా సీతారాములు, జిల్లా మహిళా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజండ్ల సాయి కుమార్, పి సి సి సభ్యులు జిల్లా ఓబీసీ సెల్ అద్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, జిల్లా ఎస్ సి సెల్ అద్యక్షులు బొడ్డు బొందయ్య, జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు తూములూరి లక్ష్మీ నరసింహారావు, కళ్ళెం వెంకటరెడ్డి,పసుపులేటి దేవేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శులు వల్లూరి పట్టాభి,కిలారి అనిల్,మహ్మద్ హఫీజుద్దీన్, పులిబండ్ల చిట్టిబాబు,కంచర్ల వెంకటనర్సయ్య,మామిడి వెంకన్న,ధారావత్ బాబు, జిల్లా అధికార ప్రతినిధులు కల్వకుంట్ల గోపాల్, కర్నాటి రామారావు, జిల్లా కార్యదర్శులు చింతమల్ల రవి, బోజెడ్ల సత్యనారాయణ, దామా స్వరూప, ఇజ్జగాని శ్రీలత, నర్రా భద్రకాళి, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏలూరి రవికుమార్,రంగా జనార్ధన్, గజ్జి సూర్యనారాయణ తదితర నాయకులు పాల్గొన్నారు.



## హస్నాబాద్‌లో "రైతుతోటి ఈ ముంగిట్లు శాస్త్రవేత్తలు

– అన్నదాతల అవగాహన కార్యక్రమం" నిర్వహణ




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం హస్నాబాద్ గ్రామంలోని రైతు వేదికలో గురువారం "రైతుతోటి ఈ ముంగిట్లు శాస్త్రవేత్తలు – అన్నదాతల అవగాహన కార్యక్రమం" విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కృషి విజ్ఞాన కేంద్రం, వైరా కు చెందిన ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ వి. చైతన్య ముఖ్య అతిథిగా హాజరై రైతులకు వివిధ వ్యవసాయ అంశాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా యూరియా వినియోగాన్ని తగ్గించి నేల ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని సూచించారు. అవసరానికి అనుగుణంగా రసాయన ఎరువుల వినియోగం, పంట మార్పిడి విధానం, మార్కెట్‌లో డిమాండ్ ఉన్న వరి రకాల సాగు, సాగునీటి సంరక్షణ, సేంద్రియ వ్యవసాయం ప్రాముఖ్యతపై వివరించారు.మండల వ్యవసాయ అధికారి ఎన్. సీతారామ్ రెడ్డి మాట్లాడుతూ అధిక మోతాదులో ఎరువుల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలను వివరించడంతో పాటు రాబోయే వానాకాలంలో సాగు చేయవలసిన పంటలపై సూచనలు చేశారు. గ్రామ సర్పంచ్ కె. పద్మ రైతులను ఉద్దేశించి సాలు పుత్తి విధానాన్ని అవలంబించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొనగా, వ్యవసాయ విస్తరణ అధికారులు కళ్యాణ్, ప్రదీప్ తదితరులు హాజరయ్యారు.



## సెలవుల్లో యోగాను అలవర్చుకోవాలి

**భారత స్వాభిమాన్ ట్రస్టు యోగా శిబిరంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్...**




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఏప్రిల్ 30 నేటి శుబోదయ :ప్రతి విద్యార్థి వేసవి సెలవులను వృధా చేయకుండా యోగాను నేర్చుకోవాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా తెలిపారు.భారత్ స్వాభిమాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నగరంలోని హరిచరణ్ పాఠశాలలో ఉచిత ధ్యాన,యోగా శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..యోగా చేయడం ద్వారా ఆరోగ్యంతో పాటు మానసిక,శారీరక దృఢత్వం పెంపొందుతుందన్నారు.ధ్యానం,సూర్య నమస్కారం నిత్య జీవనంలో భాగం చేసుకోవాలన్నారు.ప్రస్తుత జీవన విధానంలో ఒత్తిడిను దూరం చేసుకునేందుకు యోగా సాధన ఎంతగానో దోహదపడుతుందన్నారు.అంతకుముందు పూజ్య శ్రీ స్వామి డాక్టర్ పరమార్థ దేవ్ యోగాలో శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కార్యక్రమ అధ్యక్షుడు సాయన్న,పతంజలి యోగ సమితి అధ్యక్షులు బుచ్చన్న,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఇంజనీర్ గంగాధర్,యోగరత్న ప్రభాకర్,పతంజలి యోగ రాష్ట్ర అధ్యక్షుడు శివుడు,భారత్ స్వాభిమాన్ ట్రస్ట్ ఉపాధ్యక్షుడు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



**నారీ శక్తి..దేశ శక్తి**

నారీశక్తి దేశాభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తుందని అర్బన్ ఎంఎల్ఏ ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు.మాధవస్మారక సేవా సమితి మహిళా స్వయం ఉపాధి శిక్షణ ముగింపు కార్యక్రమం గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....మహిళల కోసం ఆయా అంశాల్లో ఉచిత శిక్షణ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయం అన్నారు.అన్ని రంగాల్లో మహిళలు ముందుంటున్నారని,ఇది గర్వించదగ్గ విషయమన్నారు.ప్రస్తుతం అందించిన ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకొని,స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయాలన్నారు.అనంతరం శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో మాధవ స్మారక సేవాసమితి అధ్యక్షుడు కృష్ణారెడ్డి,కార్పొరేటర్ బొబ్బిలి సువర్ణ వేణుగోపాల్,జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు మధుసూదన్,ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్,హితేన్ భీమాని తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సీతక్క చేతులమీదుగా పోస్టర్ కేర్




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఏప్రిల్ 30 నేటి శుబోదయ :మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు దనసరి అనసూయ సీతక్క చేతుల మీదుగా పోస్టర్ కేర్ ఇవ్వటం జరిగింది.నిజామాబాద్ జిల్లా బాలసదనంలో ఆశ్రమం పొందుతున్న అమ్మాయిని హైదరాబాద్లో జరిగినటువంటి సమావేశంలో మంత్రివర్యుల చేతులు మీదుగా పోస్టర్ కేర్ ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ....ఆరు సంవత్సరాలలోపు పిల్లలను దత్తత ప్రక్రియలో భాగం చేయాలని,దత్తత వెళ్లలేని ఆరు సంవత్సరాలు పైబడిన పిల్లలను కుటుంబ వాతావరణం కల్పించే విధంగా పోస్టర్ కేర్ ఉపయోగపడుతుందని తెలిపారు.పిల్లలు కుటుంబంలో పెరగాలని దీనివల్ల సంస్కృతి సంప్రదాయాలు నేర్చుకుంటారని మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు.పోస్టర్ కేర్ తీసుకోవడానికి కుటుంబాలు ముందుకు రావాలని ఈ సందర్భంగా కోరారు.తెలంగాణ రాష్ట్రంలోనే మొట్టమొదటి పోస్టర్ కేర్ ఇచ్చిన జిల్లాగా నిజామాబాద్ ఘనత సాధించడం జరిగిందని తెలపడంలో సంతోషిస్తున్నాను ఈ ఘనత సాధించడంలో సహకరించిన నిజామాబాద్ జిల్లా అధికారులకి ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మహిళ శిశు సంక్షేమ శాఖ సెక్రెటరీ అనిత,రామచంద్రన్ డైరెక్టర్ శృతి ఓజ,తెలంగాణ రాష్ట్రం బాలల హక్కుల కమిషన్ సభ్యులు వందన,అపర్ణ,జాయింట్ డైరెక్టర్ మోతి,జిల్లా బాలల పరిరక్షణ అధికారి చైతన్యకుమార్,గణేష్,ప్రత్యూష డైరెక్టేట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## దళిత క్రైస్తవుల ఐక్యతతోనే ఎస్సీ హోదా సాధిస్తాం

**ఆర్ పి ఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్, ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్**



వరంగల్ ప్రతినిధి : ఏప్రిల్ 30 నేటి శుభోదయ: దళిత క్రైస్తవులు ఐక్యంగా ఉండి పోరాడితే ఎస్సీ హోదా తప్పకుండా సాధిస్తామని గాలి వినోద్ కుమార్ అన్నారు. వరంగల్ పోచమ్మ మైదాన్ ఓ హోటల్ లో గురువారం అన్ని రాజకీయ పార్టీల నాయకులతో ఐక్య రౌండ్ టేబుల్ సమావేశం ను దళిత క్రైస్తవ ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు ఈర్ల కుమార్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ , ప్రొఫెసర్ ఆర్ పి ఐ రాష్ట్ర అధ్యక్షులు గాలి వినోద్ కుమార్, కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ ఆయుబ్ , సీపీఎం జిల్లా నాయకులు సింగారపు బాబు,ఎం సీ పీ ఐ నగర అధ్యక్షులు మాలోతు సాగర్, తెలంగాణ రాష్ట్ర ద్రావిడ ప్రజా సమితి అధ్యక్షులు పూసల శ్రీకాంత్ హాజరయ్యారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి గాలి వినోద్ కుమార్ మాట్లాడుతూ భారతదేశంలో రాజ్యాంగం అమలు అయినప్పటి నుండి ఇప్పటివరకు దళిత క్రైస్తవులకు అన్యాయం జరిగిందన్నారు. దళిత క్రైస్తవులు 60 లక్షల మంది ఉన్నప్పటికీ ఒక్క పార్టీ టికెట్ కూడా ఇవ్వలేదు అన్నారు. దళిత క్రైస్తవ జనాభాను లెక్కలు చేయడం ఇష్టం లేకనే జనాభా లెక్కించడం లేదన్నారు. 30 ఏళ్ల వర్గీకరణ పోరాటంలో దళిత క్రైస్తవులు ఎక్కువగా ఉన్నారు. వారికి వర్గీకరణ చట్టంలో స్థానం లేదన్నారు దళిత క్రైస్తవులకు క్రీమియర్ లేకపోవడంతో 30 ఏళ్ల పోరాట ఫలితంగా వర్గీకరణ ద్వారా సంపన్నులకే న్యాయం జరిగిందన్నారు క్రిమిలేయర్ పెట్టాలని మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయి చెప్పిందు కానీ క్రిమిలేయర్ పెట్టలేదని అన్నారు. 16 రాష్ట్రాలలో మతమార్పిడి వ్యతిరేక చట్టం బిజెపి ప్రభుత్వం తెచ్చి, ఇతర మతాల దేవాలయాలకు వెళ్తే ఎస్సీ హోదా రద్దు అవుతదని ఎస్సీలను భయభ్రాంతులకు చేస్తున్నారని కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ అయుబ్ మాట్లాడుతూ దేశంలో జరుగుతున్న అసమానతలు పెరిగిపోతున్నాయి. కులాల మధ్యలో మతాల మధ్యలో చిచ్చులు పెట్టి బిజెపి పాలిస్తుందన్నారు. అసంఘటితం కానప్పుడే అప్పుడే ఓడిపోతామని అన్నారు క్రైస్తవుల మీద జరిగే అన్యాయంపై ఐక్యతతో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని అన్నారు . దళిత క్రైస్తవులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఉన్నారు కేజీ బాలకృష్ణ నివేదికను వెంటనే ప్రవేశపెట్టాలని అన్నారు. సిపిఎం జిల్లా నాయకులు సింగారం బాబు మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత దళిత క్రైస్తవులపై దాడులు పెరుగుతున్నాయని అన్నారు. దళిత రిజర్వేషన్లు రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వం కుట్రలు పన్నుతున్నది. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వకుండా మతాల కులాల మధ్య రెచ్చగొడుతుంది పెట్రోల్ డీజిల్ ధరలు పెరుగుతున్నది ఎస్సీ ఎస్టీల మీద ఆర్థిక స్థితిగతులపై దాడి జరుగుతున్నది 15% పేద పిల్లలకు రాయితీ ఇవ్వాలి అంతిమంగా రాజ్యాంగం పై దాడి చేయుటకు పుట్టలు జరుగుతున్నాయి. దళితులను చంపే ప్రయత్నాలు ఆర్ఎస్ఎస్ కుట్రలు పన్నుతున్నది. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎం సిపిఐ నగర అధ్యక్షుడు మాలోతిసాగర్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు స్వతంత్ర కొనసాగి స్తున్న రాజ్యాంగంలో డెమోక్రసీ ఉందా అని ప్రశ్నిస్తున్నామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వానికి అనుకూలమైన చట్టాలు తీసుకువస్తున్నారు. దళితులను ఎస్సీలుగా గుర్తించడం లేదు. దళితుల పైన వివక్షత ఇప్పటికి కొనసాగుతూ ఉంది హిందూ మతం అందరికీ న్యాయ పరమ పరమైనదైతే దళితులు క్రిస్టియన్ మతంలోకి ఎందుకు వెళ్తున్నారు అక్కడ లోపం ఉన్నది కాబట్టే క్రైస్తవులు మతంలోకి మారవలసిన అవసరం ఏర్పడింది క్రిస్టియన్లు ముస్లింలపై దాడులు జరుగుతున్నాయి మణిపూర్ లో విధ్వంసం జరిగింది దేశానికి సేవ చేస్తున్న సైనికుని భార్యని కూడా వదలలేదు ఆర్ఎస్ భావాజాలంతో పాలన ఈ దేశంలో కొనసాగిస్తుంది రాజ్యాంగం ఉండడం వల్లనే ప్రశాంతంగా ఉన్నాం దాన్నే తొలగించాలని ఆర్ఎస్ఎస్ చూస్తుంది సుప్రీంకోర్టును కూడా బిజెపి ఆర్ఎస్ఎస్ అనుకూలంగా చేసుకుంటున్నారు దళిత క్రైస్తవులు ఐక్యమై పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాలు అక్కినపెల్లి యాదగిరి సిపిఎం లిబరేషన్ జిల్ల కార్యదర్శి, గడ్డం శరత్ , దళిత క్రైస్తవ నేతలు లింగాల ఇమ్మానియల్, దొమ్మటి ప్రవీణ్,దక్కా ప్రభాకర్, పాస్టర్లు ఈసెంపెల్లి అబ్రహం, కొర్లపాటి రేవ జేమ్స్, ఎర్ర ఏలీయా, మంద కుమార్, నర్మెట్ట ప్రేమ్ కుమార్, జూపాక యాకోబ్, డాక్టర్ సింగారపు సునీల్, జన్ను ప్రభాకర్, సందేలా లాజర్, పోలేపాక సీతయ్య, తుమ్మల కుమార్, జన్ను రవి,తదితరులు పాల్గొన్నారు.

## దత్తత,పోస్టర్ కేర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహణ




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఏప్రిల్ 30 నేటి శుబోదయ :99 రోజుల ప్రజా పాలన -ప్రగతి ప్రణాళికలో భాగముగా స్పెషలైజ్ అడాప్షన్ ఏజెన్సీ నందు పిల్లల దత్తత కొరకు ధారకస్తూ చేసుకున్నా తల్లి దండ్రులతో అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా జిల్లా సంక్షేమ అదికారి పద్మ హాజరై దత్తత తీసుకోబోయే తల్లి దండ్రులతో దత్తత యొక్క నియమ నిబందనల గురించి అవగాహన కల్పించడం జరిగింది.ఇందులో భాగముగా పోస్టర్ కేర్ గురించి మాట్లాడుతూ..ఆరు సంవత్సరాల పైన పిల్లలు దత్తత వెళ్లలేని పరిస్థితిలో ఉంటే పోస్టర్ కేర్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.పిల్లలు కుటుంబంలో పెరగాలని దీనివల్ల సంస్కృతి సంప్రదాయాలు నేర్చుకుంటారని మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు.పోస్టర్ కేర్ తీసుకోవడానికి కుటుంబాలు ముందుకు రావాలని ఈ సందర్భంగా కోరారు.పిల్లలను ప్రభుత్వ నియమ నిబంధన ప్రకారం దత్తత తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో శిశు గృహం మేనేజర్ అనిత,సోషల్ వర్కర్ అనిల్,డిసిపియు చైల్డ్ లైన్ సిబ్బంది,దత్తతకు దరఖాస్తు చేసిన దంపతులు పాల్గొన్నారు.

## "హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ " విద్యార్థులు విజయకేతనం

**– టెన్త్ రిజల్ట్స్ లో "హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్." విద్యార్థుల సత్తా**

**– 595 మార్కుల తో మొదటి స్థానం సాధించగా**

**– 85మంది విద్యార్థులు 550మార్కులు సాధించారు**

**– 185 మంది విద్యార్థులు 500 పై మార్కులు సాధించారు**








అనంతపురం, నేటి శుభోదయ ::: గురువారం వెలువడిన పదో తరగతి ఫలితాలలో హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు రికార్డు స్థాయి లో రిజల్ట్స్ ను సాధించారు. విడుదలైన 2025-26 విద్యా సంవత్సరానికి గాను పదవ తరగతి పరీక్షా ఫలితాలలో హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచారు. 220 మంది విద్యార్థులకు గాను 220 మంది విద్యార్థులు 100 శాతం పాస్ పర్సంటేజ్ గా నమోదైనది. మటం కృతిక – 595/600 మార్కులతో అగ్ర స్థానంలో నిలుచుంది.

బి . తను శ్రీ – 593/600

జి . మోక్షితా రెడ్డి– 593/600

బి జ్ఞాన మహిత–593/600

సి . హేమంత్ సాయి రెడ్డి–592/600

జి . అరుణ్ కుమార్ రెడ్డి–591/600

ఐ పూర్వికారెడ్డి – 591/600

యూ . భావేష్ –590/600

. సుస్మిత – 590/600

85 మంది విద్యార్థులు 550 పైబడి మార్కులు సాధించారు.

185 మంది విద్యార్థులు 500 పైబడి మార్కులు సాధించారు.గొప్ప మార్కులు సాధించి విద్యార్థిని విద్యార్థులను తమ ప్రతిభ, కృషి, పట్టుదలను నిరూపించారు.గొప్ప మార్కులు సాధించి విద్యార్థిని విద్యార్థులను తమ ప్రతిభ, కృషి, పట్టుదలను నిరూపించారు. ఈ సందర్భంగా సీఈఓ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ నేడు ప్రకటించినటువంటి 10వ తరగతి ఫలితాల్లో మా పాఠశాల విద్యార్థులు ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం సైతంపై చేయి సాధించడమే కాకుండా అద్భుతమైన ఫలితాలను సాధించడం మా స్కూల్ విద్యార్థులు విద్యా విధానానికి ఒక గొప్ప పథకాన్ని వారు గుర్తు చేశారు. విద్యార్థులు ప్రతి ఒక్కరూ లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవడమే కాకుండా తల్లిదండ్రులు ఆశయాలు అనుగుణంగా కృషి చేస్తూ తరగతి గదులు బోధించినటువంటి విషయాలు ఎప్పటికప్పుడు విశ్లేషిస్తూ అద్భుతమైనటువంటి ఫలితాలు వైపు పయనించాలని వారు సూచించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు.ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జీఎం రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో విద్య అంటే మార్కులు మాత్రమే కాదు. భవిష్యత్తును నిర్మించే శక్తి అని , మా పాఠశాలలో ప్రతి విద్యార్థిలో ప్రత్యేక ప్రతిభ ఉందని మేము నమ్ముతున్నామని , ఆ ప్రతిభాను వెలికి తీసి విజయంగా మలచడం మా లక్ష్యం నాణ్యమైన విద్యతోపాటు నైతిక విలువలు నాయకత్వ లక్షణాలు ఆత్మవిశ్వాసం జీవిత నైపుణ్యాలను పెంపొందిస్తున్నామన్నారు. మేము విద్యార్థులను కేవలం పరీక్షల కోసమే కాదు, భవిష్యత్తు జీవితాన్ని కూడా సిద్ధం చేస్తున్నామన్నారు. ఈ విజయంతో మా సంస్థకు గౌరవం గుర్తింపు మరింత పెరిగింది అని ఈ సందర్భంగా మా మీద విశ్వాసం ఉంచిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఏజీఎం శంకర్ నారాయణ మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షల్లో మా పాఠశాల విద్యార్థులు సాధించిన మార్పులే మా పాఠశాల నైపుణ్యాలకు నిదర్శనం అన్నారు. బాగా చదివే విద్యార్థులను అత్యుత్తమంగా సగట విద్యార్థిని ఉత్తమ విద్యార్థిగా తీర్చిదిద్దటంలో మా టీచర్లకు కృషి అభినందన ఏమన్నారు చదువుతోపాటు జీవితం లో అన్ని ఒడిదలుకులను తట్టుకునే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దటం హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు సొంతమని అన్నారు.




## నరసింహ స్వామి జయంతి వేడుకలో అర్బన్ ఎమ్మెల్యే



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఏప్రిల్ 30 నేటి శుబోదయ :నరసింహ స్వామి జయంతిని పురస్కరించుకొని గురువారం నగరంలోని పలు ఆలయాలను అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా దర్శించుకున్నారు.మల్లారంలోని మందిరంలో నిర్వహించిన నరసింహ స్వామి డోలారోహణ కార్యక్రమంలో కుటుంబ సమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం వినాయక్ నగర్ లోని లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకున్నారు.హోమం, అన్నప్రసాద కార్యక్రమాల్లో పాల్గొన్నారు. స్వామి వారి కృపా కటాక్షాలు అందరిపై ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, కార్పొరేటర్ స్రవంతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పర్యటన

ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర మాజీ రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ శుక్రవారం ఖమ్మం ఉమ్మడి జిల్లాలో పర్యటించనున్నారని అజయ్ కుమార్ వ్యక్తిగత సహాయకుడు సిహెచ్ కిరణ్ కుమార్ తెలిపారు. ఉదయం 7.30 గంటలకు ఖమ్మం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ప్రక్కన రైతు బజార్ ఆటో అడ్డా వద్ద మేడే సందర్భంగా బిఆర్ టియు జెండాను ఆవిష్కరిస్తారు.8.00 గంటలకు ఖమ్మం నుండి బయలుదేరి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగర్ చేరుకుంటారు.11.00 గంటలకు లక్ష్మీనగర్ నందు భద్రాచలం నియోజకవర్గం బిఆర్ ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొంటారు.సాయంత్రం 5.00 గంటలకు ఖమ్మం చేరుకుంటారు.అనంతరం ఖమ్మం నందు పలు కార్యక్రమాలకు హాజరుకానున్నారని తెలిపారు.

## 11 మందిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు

**డ్రంక్ డ్రైవ్ కేసులలో భారీ జరిమానా**



వరంగల్ ప్రతినిధి ఏప్రిల్ 30 నేటి శుభోదయం: వరంగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో వీకెండ్--స్పెషల్ డ్రంక్ ఉ డ్రైవ్ తనిఖీలలో 11 మంది మందుబాబులుపై పోలీసులు కేసులు నమోదు చేశారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వీకెండ్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్‌లో భాగంగా వరంగల్ ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారని వరంగల్ ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కోదూరు సుజాత తెలిపారు. ఈ డ్రైవ్‌లో భాగంగా 11 మందిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేశారు. మద్యం తాగి వాహనాలు నడిపిన 11 మందికి కోర్టు భారీ జరిమానా విధించింది.నిందితులను గురువారం మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపరుచగా ఒక్కరికి రూ" 1000 జరిమానాతో పాటు 2 రోజుల సామాజిక సేవ శిక్ష, మిగిలిన వారికి రూ"8000 జరిమానా విధించినట్లు ట్రాఫిక్ సిఐ సుజాత తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడిపిన నలుగుకి రూ"4000 జరిమానా విధించారు.మద్యం సేవించి డ్రైవింగ్ చేయటం తీవ్రమైన నేరమని పునరుద్ఘాటించారు. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రమాదానికి కారణమైతే, భారతీయ న్యాయ సంహిత --2023లోని సెక్షన్ 105 (కల్పబుల్ హోమిసైడ్ నాట్ అమౌంటింగ్ టు మర్డర్) కింద కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఈ నేరానికి గరిష్ట శిక్ష 10 ఏళ్ల జైలు శిక్ష, జరిమానా విధించే అవకాశం ఉంది. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ముమ్మరంగా సాగుతున్నాయి. జనవరి 2026 నాటి నివేదికల ప్రకారం, నూతన సంవత్సర వేడుకల సమయంలో నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్‌లో సుమారు 433 మందిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదయ్యాయి.

# కూకట్ పల్లి సర్వే నెంబరుతో ఖానామెట్ చెరువు కబ్జా

**కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ సీపీఐ ఆందోళన..కబ్జాల నుండి కాపాడకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్న సిపిఐ రాష్ట్ర నాయకులు పానుగంటి పర్వతాలు అధికారుల నిర్లక్ష్యంపై టి.రామకృష్ణ మండిపాటు**



శేరిలింగంపల్లి నీలగిరి వార్త..(నేటి శుభోదయ):శేరిలింగంపల్లి మండల పరిధిలోని ఖానామెట్ చెరువును కొంతమంది బిల్డర్లు కబ్జా చేసి దానికి కూకట్ పల్లి సర్వే నెంబరు జత చేసి చెరువులు కబ్జా చేసి అక్రమ నిర్మాణం చేస్తున్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఐ రాష్ట్ర నాయకులు పానుగంటి పర్వతాలు, టి.రామకృష్ణ డిమాండ్ చేశారు. శేరిలింగంపల్లి లోని భూములకు కోట్ల రూపాయల విలువ ఉండడంతో అక్రమ కబ్జాదారులు ఇట్టి భూములపై కన్ను వేసి లేని సర్వే నెంబర్లను సృష్టించి చెరువులను నాలాలను కుంటలను కనుమరుగు చేసి వేలకోట్ల రూపాయలను అర్జిస్తున్నా.. ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతున్నా అధికారులు నిమ్మకు నేరెత్తినట్టు వ్యవహరించడం ఏమిటని వారు నిలదీశారు. ఖమ్మం జిల్లా వెలగమట్లలో మన హైదరాబాదులో పేదలు నిర్మాణం చేసుకున్న పూరి గుడిసెలను రాత్రికి రాత్రే కూల్చేసిన హైడ్రా అధికారులు ధనవంతులు నిర్మాణం చేస్తే ఇండ్లు కనబడడం లేదా అని వారు ప్రశ్నించారు. హైడ్రాకు చిత్తశుద్ధి ఉంటే అక్రమ కబ్జాదారులపై కొరడా జులిపించి తక్షణమే కూల్చివేసి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని లేకపోతే వారితో హైడ్రా కుమ్మక్ అయిందని ప్రజలు నమ్మే అవకాశాలు ఉన్నాయని అన్నారు. చిత్తశుద్ధి నిరూపించుకోవడానికి అయినా హైడ్రాధికారులు ఈ అక్రమ కబ్జాదారులపై కేసులు పెట్టి అరెస్టులు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ అక్రమ కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అలాగే హైడ్రాధికారులను కలిసి అప్పటికి చర్యలు తీసుకోకపోతే కోర్టుకు సైతం వెళ్తామని అన్నారు. నిరసన కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కె. చందు యాదవ్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు కే. వెంకటస్వామి, పార్టీ నాయకులు తుపాకుల రాములు, ఖాసీం, వెంకటేష్, జెట్టి శ్రీను, తిరుపతయ్య, కిరణ్, బాలస్వామి, అజయ్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, లింగాల కమల్ రాజు



ఎర్రుపాలెం, నేటి శుభోదయ ::: ఎర్రుపాలెం మండలం రేమిడిచర్ల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు బొర్ర నరసింహారావు మేనకోడలు సునీత వివాహం వంశీ తో మండలంలోని జమలాపురం గ్రామంలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో గురువారం జరిగింది. ఈ వివాహ వేడుకలో బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, ఖమ్మం జడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజు తో కలసి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ శీలం కవిత, పార్టీ నాయకులు మహదేవపురం గ్రామ సర్పంచ్ వాసిరెడ్డి నాగేశ్వరరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగిశెట్టి కోటేశ్వరరావు, షెగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, కుడుముల మల్లిఖార్జున్ రెడ్డి, మొండితోక జయకర్, మోరంపూడి ప్రసాద్, మధిర మున్సిపల్ కౌన్సిలర్ యన్నం శెట్టి అప్పారావు, యన్నం శ్రీనివాస రెడ్డి, తిరుపతిరావు, నారాయణ రెడ్డి, యరమల కృష్ణారెడ్డి, అరిగే శ్రీనివాసరావు, హుస్సేన్, మాజీ ఎంపీటీసీ రామకృష్ణ, కొటారి రాఘవరావు, తోట శ్రీను, సాంబశివరావు సహ పలువురు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాల్లో ఆక్స్ ఫర్డ్ విద్యార్థుల విజయభేరి



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం స్థానిక స్టేషన్ రోడ్ లోని ఆక్స్ ఫర్డ్ స్కూల్ విద్యార్థులు పదవ తరగతి పరీక్షా ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ ప్రిన్సిపల్ జాపర్ అలీ మతీన్, వైస్ ప్రిన్సిపాల్ అయేషా సిద్దీకా తెలిపారు. పాఠశాలకు చెందిన విద్యార్థులు నేహా శివ చందన 579 మార్కులు, బి దివ్య 574 మార్కులు, ఎస్కే ఉజ్వానా 574 మార్కులు, మీ ప్రణీత్ 572 మార్కులు, సుమయ్య ఖాతూన్ 571 మార్కులు, వైభవ్ మణికంఠ 570 మార్కులు, లక్ష్మి చౌదరి 569 మార్కులు, ఎండి ఉస్మా అలిఫియా 567 మార్కులు, సిద్రా తంకీన్ 566 మార్కులు, నేత్ర శ్రీ 558 మార్కులు, ఎస్.కె నూరున్నిసా 557, ఎస్ కే సనా అఫ్రీన్ 557 మార్కులు, ఎండి అబ్దుల్ రావుఫ్ 553, ఎండి షైజబ్ అలీ 553, ఎస్కే ముస్కాన్ 551, ఎస్.కె వజీర్ బి 551 ఎండి ఇర్షాద్ 551, జి హిమశ్రీ 54...

## ఉపాధి కూలీల పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలి


**- విబిజి రాంజీ బిల్లు రద్దు చేయాలి**

**: యర్రా శ్రీనివాసరావు వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు**



ఖమ్మం, నేటి శుభోదయ ::: కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో వ్యవసాయ కూలీలకు, రైతులకు తీవ్రమైనటువంటి నష్టం జరుగుతుంది దేశంలోనే ఉపాధి రంగానికి వ్యవసాయ కార్మికులకు అధిక సంఖ్యలో ఉన్నటువంటి రైతు కూలీలకు బడ్జెట్ లో నిధులు కేటాయించడంలో లోటు జరుగుతుంది మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం రద్దుచేసి నేడు వి బి జి రాంజీ బిల్లు తీసుకువచ్చి ఉపాధి కార్మికులకు తీవ్ర నష్టం చేస్తున్నారు అని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీనివాసరావు అన్నారు. గురువారం రఘునాధపాలెం మండలం ఎంపీడీవో కి ఉపాధి కూలీ సమస్యలపై మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ప్రధాని నరేంద్ర

## కలెక్టర్ దివాకర ను కలిసిన గ్రానైట్ ఫ్యాక్టరీ అసోసియేషన్ నేతలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: బదిలీపై నూతనంగా వచ్చిన ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ని గురువారం ది జిల్లా గ్రానైట్ ఫ్యాక్టరీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పాటిబండ్ల యుగంధర్, ప్రధాన కార్యదర్శి కమర్తపు గోపాల్ రావు, కోశాధికారి పరమేశ్వర్ రెడ్డి, ఈసి మెంబర్ పెరుమాళ్ళ పల్లి రవికుమార్, మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా పలు అంశాలపై ఇరువురు చర్చించారు. అందుకు కలెక్టర్ సానుకూలంగా స్పందించి మీకు అండగా ఉంటాం అని భరోసా కల్పించారు.

## హైదరాబాద్‌లో పెరిగిన 'టావర్' సర్జరీలు

**గతేడాదితో పోలిస్తే 34 శాతం వృద్ధి....**



శేరిలింగంపల్లి నేటి శుభోదయ : నగరంలో తక్కువ కోతతో చేసే అధునాతన గుండె శస్త్రచికిత్సలు గతేడాదితో పోలిస్తే 34 శాతం పెరిగాయి. ముఖ్యంగా 60 ఏళ్లు పైబడిన వారిలో గుండె ప్రధాన కవాటం ఇరుకుగా మారే అయోర్టిక్ స్టెనోసిస్ సమస్యకు ట్రాన్స్‌క్యాథెటర్ అయోర్టిక్ వాల్వ్ రీప్లేస్‌మెంట్ (టావర్) చికిత్స విధానం ప్రాధాన్యం సంతరించుకుంది. హైదరాబాద్‌లో ప్రస్తుతం ఏటా 350 నుంచి 400 వరకు టావర్ సర్జరీలు జరుగుతున్నాయి. ఆయాసం, అలసట, ఛాతీలో అసౌకర్యం వంటి లక్షణాలను వృద్ధాప్య సమస్యలుగా భావించి నిర్లక్ష్యం చేయరాదని ఏఐజీ హాస్పిటల్స్ కార్డియాక్ క్యాత్ ల్యాబ్ డైరెక్టర్, ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ అనుజ్ కపాడియా, క్యాత్ ల్యాబ్ కో-డైరెక్టర్, సీనియర్ కార్డియాలజిస్ట్ డాక్టర్ స్వరూప్ భరడి సూచించారు. ఆధునిక వైద్య సదుపాయాలు, నిపుణులైన వైద్య బృందాల కృషితో గతంలో శస్త్రచికిత్సకు అత్యంత ప్రమాదకరంగా భావించిన రోగులకు సైతం ఇప్పుడు టావర్ విధానం ద్వారా సురక్షితంగా వైద్యం అందిస్తున్నామని, తద్వారా రోగులు త్వరగా కోలుకుంటున్నారని వారు వివరించారు.

# నేడే రాజేంద్రనగర్ జర్నలిస్ట్ క్రికెట్ టోర్నమెంట్



రాజేంద్రనగర్,ఏప్రిల్ 30(నేటి శుభోదయ):సమాజా శ్రేయస్సు కోసం ఎంతటి కష్టమైన భయపడకుండ ముందుకు సాగుతు విధి నిర్వాహణలో ముందుండి పనిచేసే వారు జర్నలిస్టులు ఆటవిడుపుగా రాజేంద్రనగర్ క్రికెట్ టోర్నమెంట్ పేరుతో రాజేంద్రనగర్ జర్నలిస్టులు శుక్రవారం క్రికెట్ టోర్నమెంట్ మ్యాచ్ నిర్వహింస్తున్నారు.జర్నలిస్టు కుటుంబ సభ్యులకు వివిధ రకాల పోటీలను సైతం నిర్వహించడం జరుగుతుందన్నారు.దీంతో రాజేంద్రనగర్ జర్నలిస్టులు అందరి ఐక్యతకు జిల్లాలోని మంచి గుర్తింపు వచ్చింది. అంతేకాకుండా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్,మైలార్దేవ్పల్లి మాజీ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి,రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తిక్ రెడ్డిల క్రికెట్ టోర్నమెంట్ కు సహాయ సహకారాలు ఎంతగానో దోహదపడుతుందాని జర్నలిస్టులు తెలిపారు.రాజేంద్రనగర్ జర్నలిస్టులు ఎంతో ఐక్యలతో ఆడుతున్న క్రికెట్ టోర్నమెంట్ కొన్ని సందర్భాల్లో మనస్పర్థలు వచ్చిన వాటన్నిటినీ పక్కన పెట్టి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న క్రికెట్ టోర్నమెంట్ రాబోవు జర్నలిస్టులకు మార్గదర్శకంగా నిలుస్తుందని తెలిపారు.శుక్రవారం జరుగు రాజేంద్రనగర్ జర్నలిస్టు క్రికెట్ టోర్నమెంట్ను విజయవంతం చేయాలని పలువురు జర్నలిస్టులు సూచించారు.










## - కార్మిక లోకానికి మేడే శుభాకాంక్షలు
## తెలిపిన ఎం పి వద్దిరాజు రవిచంద్ర



ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా శ్రామిక, కార్మిక లోకానికి బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఉత్పత్తి రంగంలో భాగమై తమ చెమటను దారబోసి సంపదను సృష్టిస్తున్న కార్మికులు,శ్రామికుల కృషి ,త్యాగాలు వెలకట్టలేనివని తన మే డే సందేశంలో ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు తన పదేళ్ల సుపరిపాలనలో కార్మికులు,శ్రామికుల సంక్షేమానికి, అభ్యున్నతికి విశేష ప్రాధాన్యత ఇచ్చారని ఆయన కొనియాడారు. సింగరేణి, ఆర్టీసీ,భవన నిర్మాణాలలో పనిచేసే శ్రామికులు,అసంఘటిత రంగ కార్మికులు,ఆటో డ్రైవర్లు, దినసరి కూలీలు,బీడీ కార్మికుల సంక్షేమానికి కేసీఆర్ పలు కార్యక్రమాలు ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేశారని ఎంపీ వద్దిరాజు వివరించారు.

## పదవ తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు జూన్ 5 నుండి ప్రారంభం



పెద్దపల్లి, ఏప్రిల్ -30, నేటిశుభోదయ :పదవ తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు జూన్ 5 నుండి ప్రారంభం కానున్నట్లు జిల్లా విద్యా శాఖాధికారి ధికారి జి. శారద గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.పదవ తరగతి మార్చి 2026 పరీక్షల ఫలితాల అనంతరం ఫెయిలైన విద్యార్థుల కోసం నిర్వహించబడే ూాజ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు జూన్ 5 నుండి జూన్ 12, 2026 వరకు ప్రతి రోజు ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు నిర్వహించబడతాయని, పరీక్షల నిర్వహణకు సమయం పరిమితంగా ఉన్నందున రీకౌంటింగ్, రీవెరిఫికేషన్ ఫలితాలను వేచి చూడకుండా అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించబడతాయని, మార్చి 2026 ఎస్ఎస్సి పరీక్షల్లో ఫెయిల్ అయినవారు, అలాగే 2015 సీస్ ప్యాటర్న్‌లో ఫెయిల్ అయిన అభ్యర్థులు ఈ పరీక్షలకు హాజరు కావచ్చని తెలిపారు. అభ్యర్థులు తమ పరీక్ష ఫీజును సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయుల ద్వారా ఆన్లైన్ (సైబర్ ట్రేసురీ ) ద్వారా చెల్లించాలని సూచించారు. పరీక్ష ఫీజు చెల్లింపు ప్రక్రియ ఏప్రిల్ 30 నుండి ప్రారంభమై మే 14వరకు కొనసాగుతుందని తెలిపారు. హెడ్ మాస్టర్లు ఈ - ఎన్ ఆర్ ను మే 15లోపు జిల్లా విద్యాశాఖ అధికారి కి సమర్పించాల్సి ఉంటుందని, జిల్లా విద్యాధికారులు చీ= ను మే 16లోపు ప్రభుత్వ పరీక్షల కార్యాలయానికి ఆన్లైన్ ద్వారా పంపించాలని పేర్కొన్నారు.ఆలస్య రుసుము రూపాయలు 50తో సంబంధిత సబ్జెక్టు పరీక్ష ప్రారంభానికి 2 రోజుల ముందు వరకు దరఖాస్తులు స్వీకరించబడతాయని, అభ్యర్థులు గడువులను కచ్చితంగా పాటించి సమయానికి ఫీజు చెల్లించి దరఖాస్తులు సమర్పించాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మేడేకు కార్మికుల కదలిక. బోనకల్‌లో భారీ ర్యాలీకి పిలుపు

**కార్మిక ఐక్యతే శక్తి... మేడే వేడుకల్లో పాల్గొనండి: బానోతు కొండ**

**పోరాటాల పండుగ మేడే... కార్మికులకు నాయకుల పిలుపు**

**బోనకల్‌లో మేడే జెండా పండుగ ఘనంగా నిర్వహణకు సన్నాహాలు**

**పనికి విరామం... పోరాటానికి ప్రాధాన్యం: మేడే సందేశం**



బోనకల్, ఏప్రిల్ 30:ప్రపంచ కార్మికుల ఐక్యతకు ప్రతీకగా నిలిచే మేడే దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు బోనకల్ మండలంలో కార్మిక సంఘాలు సన్నద్ధమవుతున్నాయి. 140వ మేడే సందర్భంగా కార్మికులు, కర్షకులు, శ్రామికులు పెద్దఎత్తున పాల్గొనాలని భవన నిర్మాణ రంగం మాజీ నాయకులు బానోతు కొండ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బానోతు కొండ మాట్లాడుతూ... మేడే అనేది ప్రపంచ కార్మికులకు అత్యంత ముఖ్యమైన పండుగ అని పేర్కొన్నారు. కార్మికుల పోరాట ఫలితంగా వచ్చిన హక్కులను గుర్తు చేసుకునే రోజు ఇదని, ఆ రోజున పనులకు వెళ్లకుండా పండుగలా జరుపుకోవాలని సూచించారు. కార్మికులు ఐక్యంగా ఉంటేనే సమస్యలు పరిష్కారం అవుతాయని ఆయన స్పష్టం చేశారు.



ముందుగా గ్రామంలో భవన నిర్మాణ కార్మికులు, ఆటో కార్మికులను కలిసి ర్యాలీకి ఆహ్వానించారు. సిఐటియు నాయకులు గుగులోతు నరేష్, బోయినపల్లి వీరబాబు, తెల్లాకుల శ్రీనివాస్, ఉప్పర శ్రీను తదితరులు పాల్గొన్నారు.సిఐటియు నాయకులు మాట్లాడుతూ రేపు ఉదయం 8 గంటలకు గ్రామపంచాయతీ కార్యాలయం నుంచి సిఐటియు కార్యాలయం వరకు ర్యాలీ ప్రారంభమవుతుందని తెలిపారు. అనంతరం సిఐటియు కార్యాలయం వద్ద మేడే జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ రంగ నాయకులు బుజ్జి మేస్త్రి, షేక్ సిలార్, షేక్ మీరా, గుంటి శ్రీను, పర్సబోయిన శ్రీను, ఆటో యూనియన్ అధ్యక్షుడు శ్రీకాంత్ సహా కార్మికులు పాల్గొన్నారు.

## మే డే శుభాకాంక్షలు...మంజుల పత్తిపాటి

పిడికిలి బిగించి ఎదిగే ప్రతి క్షణం
శ్రమకు జెండా ఎగరే ప్రతి వేళ..
మంజుల పత్తిపాటి హృదయం
పలుకుతోంది
కార్మికుడే నిజమైన వీరుడు అని..!

కడుపు నింపే అన్నం వెనుక దాగిన
కష్టాలను
ప్రతి ఇంటి నిర్మాణం వెనుక ఉన్న వారి
శ్రమ గాథలను పదాలుగా మలిచే
మంజుల పత్తిపాటి కలం చెబుతోంది..
కార్మికుడే సూర్యుడు ఈ భూమికి అని..!

వారి చెమట చుక్క పడిన నేలపై
మన జీవితం మొలకెత్తింది అని
గుర్తుంచుకో..!

వారి అలసిన చేతులు ఆగిన క్షణంలో
ప్రపంచం నిలిచిపోతుంది అని
గుర్తుంచుకో..!

కష్టజీవి ముఖంలో నవ్వు చూడాలని
పదాలను దీపాలుగా వెలిగిస్తూ...
వారి జీవితాల్లో దీపావళి
కాంతులు చూడాలని
మంజుల కలం కన్నీరు
కార్చింది..!

కాలికుండతో అన్నం వండే
మంటల్లో..
వారి కడుపు ఖాళీగా ఉన్న
రాత్రుల్లో..
వారి పేగుల చప్పుడు
వినిపించిన ప్రతిసారి
మంజుల కలం కన్నీరు
కార్చింది..!

ఆమె చెమటతోనే నిలుస్తుంది సమాజం
ఆమె శక్తితోనే ముందుకు సాగుతుంది
ప్రపంచం
కానీ.... ఏమీ ఆశించక
కుటుంబం నవ్వులే తనకు పండుగ అని
భావించే నిజమైన శ్రామికురాలు
మహిళా..!

పొయ్యి వెలిగించే ప్రతి మంటలో
తన కన్నీళ్లను గుండెల్లో దాచుకుని
తన కలలు గిన్నెల్లో మరిగిపోతున్నా
కూడా...
చిరునవ్వు మాత్రం తగ్గని నిజమైన
శ్రామికురాలు మహిళా..!

చెమట చుక్కలతో స్వప్నాలు నిర్మించే
శ్రామికులకు
వందనాలు తెలియజేస్తూ అంతర్జాతీయ
కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు?.



శ్రామికురాలు
మంజుల
పత్తిపాటి
మాజీ ఆలేరు
వ్యవసాయ మార్కెట్
కమిటీ డైరెక్టర్
యాదాద్రి
భువనగిరి జిల్లా
తెలంగాణ రాష్ట్రం
చరవాణి
9347042218.

## మాజీ సైనికుల రావలసిన ఆర్థిక పరమైన అంశాల గురించి మొదటిసారిగా ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్కతో వాకబు

**తెలంగాణా సైనిక సంక్షేమ శాఖ డైరెక్టర్ బ్రిగేడియర్ యన్.ఆర్.బాబు.**



రంగారెడ్డి,ఏప్రిల్ 30(నేటి శు భోదయ):తెలంగాణా సైనిక సంక్షేమ శాఖ నూతనంగా నియమించబడిన డైరెక్టర్ బ్రిగేడియర్ యన్.ఆర్.బాబు,మాజీ సైనికుల రావలసిన ఆర్థిక పరమైన అంశాల గురించి మొదటిసారిగా ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్కతో వారి క్యాంపు కార్యాలయములో కలిసి వారికి పూల గుత్యాన్ని అందించి వారితో మాట్లాడటం జరిగింది.ఈ సందర్భంగా తెలంగాణా సైనిక సంక్షేమ శాఖ డైరెక్టర్ వారు రెండవ ప్రపంచ యుద్ధములో పనిచేసిన వారికి ఆర్థిక సహాయం కొన్ని బకాయిలు ఉన్నాయని వాటిని వెంటనే విడుదల చేయాలని, యుద్ధవితంతువులకు, గ్యాలంటరి అవార్డు సాధించిన వారికి ఇవ్వాల్సిన పారితోషికం త్వరగా ఇంపించాలని వారి దృష్టికి తేవడం జరిగింది.ఉప ముఖ్యమంత్రి వెంటనే స్పందించి వెంటనే వాటికి నిధులు విడుదల చేయాలని ఆదేశించారు.అదేవిదంగా జిల్లా కార్యాలయాలకు రావలసిన బకాయిలను విడుదల చేయాలని కోరిన్నారు దానికి కూడా ఉప ముఖ్యమంత్రి వెంటనే సానుకూలంగా స్పందించిన్నారు.మాజీసైనిక కార్పొరేషన్ తెలంగాణలో ఏర్పాటు చేయుటకు సహకరించాలని కోరిన్నారు.తెలంగాణా సైనిక సంక్షేమ శాఖలోని అధికారుల కాళీలను భర్తీ చేయుటకు ఫైనాన్స్ అనుమతి ఇప్పించాలని కోరిన్నారు.ఆర్థిక పరమైన అన్ని విషయాలలో ఉప ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి చర్యలు చేపడతమని చెప్పినందుకు వారికి ధన్యవాదములు తెలిపినారు.ఈ సమావేశంలో లో రంగారెడ్డి,హైదరాబాద్ ప్రాంతీయ సైనిక సంక్షేమ అధికారి శ్రీనేష్ కుమార్ నోరి కూడా పాల్గొన్నారు.

## మేడేను విజయవంతం చేయండి.

**భవన నిర్మాణ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలి భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు నర్రగిరి కార్మికులకు పిలుపు.**



రాజేంద్రనగర్,ఏప్రిల్ 30(నేటి శు భోదయ):అంతర్జాతీయ కార్మిక దినం మేడేను విజయవంతం చేయాలని మేడే కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర సమితి సభ్యుడు నర్రగిరి పిలుపునిచ్చారు.గురువారం శంషాబాద్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.141వ మేడేను శంషాబాద్ మండలంలో పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు ముఖ్యఅతిథిగా పాల్గొంటారని గిరి తెలిపారు.విలేకరుల సమావేశంలో ఏఐటీయూసీ మండల కార్యదర్శి జిలకర రాజు,అధ్యక్షుడు నరేష్ నాయక్,మండల నాయకుడు శ్రీను పాల్గొన్నారు.

# చర్ల సీహెచ్‌సీలో ఆరు నెలల్లో 100 శస్త్రచికిత్సలు

**స్థానిక గిరిజనులకు వరంగా మారిన ప్రభుత్వాసుపత్రి.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 30,( నేటి శు భోదయ),భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల పరిసర ప్రాంతాలకు వైద్య సేవల్లో కీలకమైన చర్ల ప్రభుత్వ ఆసుపత్రి గత ఆరు నెలల్లో 100 ట్యూబెక్టమీ శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహించి మరో మైలురాయిని సాధించింది.గతంలో చర్ల ఆసుపత్రిలో ఆపరేషన్ థియేటర్ లేకపోవడంతో ట్యూబెక్టమీ వంటి శస్త్రచికిత్సల కోసం రోగులు 56 కి.మీ దూరంలోని ఏరియా ఆసుపత్రి భద్రాచలం వరకు వెళ్లాల్సి వచ్చేది. దీంతో రోగులపై ఆర్థిక భారం, శారీరక ఇబ్బందులు అధికంగా ఉండేవి. ప్రస్తుతం సిజేరియన్ వంటి ప్రధాన శస్త్రచికిత్సల తో పాటు అత్యాధునిక టిఫా స్కానింగ్ సేవలు కూడా అందుబాటులోకి రావడం గమనార్హం.భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు సూచన మేరకు అప్పటి జిల్లా కలెక్టర్ శ్రీ జితేశ్ పాటిల్ ప్రత్యేక దృష్టి సారించి ఆరు నెల క్రితం చర్ల ఆసుపత్రిలో నూతన ఆపరేషన్ థియేటర్ ను ఏర్పాటు చేసి అవసరమైన పరికరాలు సమకూర్చారు. అలాగే మాతృ సేవలకు అవసరమైన ప్రసూతి, పిల్లల, మత్తు వైద్య నిపుణులను నియమించారు. దీంతో స్థానికంగా అన్ని వైద్య సేవలు అందుబాటులోకి వచ్చి గిరిజన ప్రాంతాల ప్రజలకు పెద్ద ఊరట లభించింది.

### జిల్లా కలెక్టర్ అంకిత్ ప్రత్యేక దృష్టి:

ప్రస్తుతం జిల్లా కలెక్టర్ శ్రీ అంకిత్ చర్ల ఆసుపత్రిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఇటీవలే ఒక రేడియాలజిస్ట్ వైద్య నిపుణురాలిని నియమించారు. అలాగే అత్యవసర సేవలు నిరంతరంగా అందుబాటులో ఉండేలా ముగ్గురు ఎంబీబీఎస్ వైద్యులు, ముగ్గురు శానిటేషన్ సిబ్బందిని ఏర్పాటు చేశారు.

### మరింత విస్తృత సేవల దిశగా కృషి -- డీసీహెచ్ఎస్ డా. రవి బాబు:


డీసీహెచ్ఎస్ డా. రవి బాబు మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ నేతృత్వంలో భద్రాచలం శాసనసభ్యులు డా. తెల్లం వెంకట్రావు మద్దతుతో మరింత విస్తృత వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా 100 ట్యూబెక్టమీ శస్త్రచికిత్సల మైలురాయి సాధించినందుకు చర్ల ఆసుపత్రి వైద్య బృందం డా. కె. శ్రావణి, డా. కె. శివ రామకృష్ణ ప్రసాద్ మరియు ఆపరేషన్ థియేటర్ సిబ్బందిని అభినందించారు. అవసరమైన మద్దతు అందించిన జిల్లా కలెక్టర్ శ్రీ అంకిత్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఓపీ గదుల ఏర్పాటు, పరికరాల మంజూరు చేసిన ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీ రాహుల్‌కు ధన్యవాదాలు తెలిపారు. చర్లలో నిర్మాణంలో ఉన్న 30 పడకల నూతన భవనం పూర్తయిన తర్వాత మరింత మెరుగైన వైద్య సేవలు అందించగలమని పేర్కొన్నారు.

### హర్షం వ్యక్తం చేస్తున్న స్థానిక ప్రజలు:

చర్ల ఆసుపత్రిలో అందుతున్న సేవల పట్ల పరిసర ప్రాంతాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ప్రతి చిన్న అవసరానికీ భద్రాచలం వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదని, ఇప్పుడు ఆ అవసరం లేకపోవడం సంతోషకరమని తెలిపారు. ముఖ్యంగా గర్భిణి మహిళలకు చర్ల ఆసుపత్రి ఎంతో అనుకూలంగా మారిందని, దీంతో ఆర్థిక భారం మాత్రమే కాకుండా ప్రయాణ ఇబ్బందులు కూడా గణనీయంగా తగ్గాయని పేర్కొన్నారు.

## సమాజ అభివృద్ధి లో కార్మికుల పాత్ర గణనీయం

**– విజ్ఞాన్ లో ఘనంగా అంతర్జాతీయ కార్మిక దినోత్సవం**




ఖమ్మం, ఇల్లందు, నేటి శు భోదయ ::: సమాజ అభివృద్ధి లో కార్మికుల పాత్ర గణనీయమని,దేశ ఆర్థిక వ్యవస్థ కు వెన్నుముక గా నిలిచే కార్మికుల కష్టాన్ని గుర్తించాల్సిన అవసరం అందరిపై ఉందని సీనియర్ జర్నలిస్ట్ ఎస్ వి సూర్యనారాయణ పేర్కొన్నారు. ఇల్లందు లోని విజ్ఞాన్ విద్యాసంస్థలో గురువారం నిర్వహించిన సమావేశం లో ప్రధాన వక్త గా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ వివిధ రంగాల్లో కార్మికులు పడుతున్న శ్రమను గుర్తించి వారిని గౌరవించడం కార్మికదినోత్సవ ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు.' మే డే' పుట్టుక కు ముఖ్య కారణం 8 గంటల పని దినం కోసం జరిగిన పోరాటమని అన్నారు.1886 లో అమెరికా లోని షికాగో లో అధిక పనిగంటలకు వ్యతిరేకంగాకార్మికులు పెద్ద ఎత్తున సమ్మె చేపట్టారని, శాంతియుత ప్రదర్శన హింసాత్మకరూపు దాల్చటం తో పలువురు కార్మికులు ప్రాణాలు కోల్పోయారని ఆయన వివరించారు.ఈ పోరాటం లో అమరులైన కార్మికుల జ్ఞాపకార్థం 1889 లో పారిస్ లో జరిగిన అంతర్జాతీయ మహాసభ లో మే 1 వ తేదిని ప్రపంచ కార్మిక దినోత్సవంగా ప్రకటించారని, భారతదేశం లో తొలిసారి గా 1923 మే 1 వ తేదీన మద్రాస్ లో కార్మిక దినోత్సవం జరుపుకున్నారని దీనికి లేబర్ కిసాన్ పార్టీ ఆఫ్ హిందూస్తాన్ నాయకత్వం వహించిందని తెలిపారు. శ్రమైక జీవన సౌందర్యానికి ప్రతీక గా నిలిచే కార్మికులందరికి సూర్యనారాయణ శుభాకాంక్షలు తెలియజేసారు.

## మండల వ్యాప్తంగా ఎర్రజెండా పండుగ నిర్వహించాలి


**– ప్రతి కూడలిలో ఎర్రజెండాను ఆవిష్కరించి కార్మిక ఐక్యతను చాటాలి**

**– సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవి బాబు**




**మధిర, నేటి శుభోదయ ::: 141వ మేడే వేడుకలను మధిర మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించి జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు పిలుపునిచ్చారు. మేడే పండుగను పురస్కరించుకుని పార్టీ శ్రేణులు, ప్రజాసంఘాల నాయకులు ప్రతి కూడలిలో ఎర్రజెండాను ఆవిష్కరించి కార్మిక ఐక్యతను చాటాలని కోరారు.కార్మికుల హక్కుల రక్షణ కోసం,వారి సంక్షేమం కోసం సిపిఐ ఎల్లప్పుడూ ముందుంటుందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.**

## బీరప్ప గుడి పునర్నిర్మాణానికి లక్ష రూపాయల విరాళం.



నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి: – మెలిగిరిపేట సర్పంచ్ షాబుద్దీన్. సదాశివపేట మండలంలోని మేలిగిరిపేట గ్రామ సర్పంచ్ బీరప్ప గుడి పునర్నిర్మాణంలో భాగంగా గుడి నిర్మాణానికి సర్పంచ్ షాబుద్దీన్ తన వంతు విరాళం లక్ష రూపాయలు ఆలయ కమిటీ కి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ షాబుద్దీన్ మాట్లాడుతూ గుడి నిర్మాణానికి తన వంతు విరాళం ఇవ్వడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. ఆలయ కమిటీ సభ్యులు షాబుద్దీన్ కు కృతజ్ఞతలు తెలియజేస్తూ మీరు సదా సంతోషంగా ఆరోగ్యంగా క్రితం ప్రజలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ షాప్ దగ్గరికి ఉన్నత స్థాయికి ఎదగాలని అత్యున్నత పదవులను అలంకరించాలని ఆకాంక్షించడం జరిగింది అన్నారు.ఈ కార్యక్రమంలో గొల్లవిటల్, గొల్ల మల్లన్న, గొల్ల మాణిక్యం, గొల్ల సురయ్య, గొల్ల లక్ష్మయ్య గొల్ల నారాయణ, గొల్ల సంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంగన్ వాడీ భవనాన్ని ప్రారంభించిన మేయర్ పునుకొల్లు నీరజ



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 6 వ డివిజన్‌లోఖానాపురం స్థానికుల సహకారంతో దాతలు అందించిన నిధులతో బేస్‌మెంట్ స్థాయి వరకు నిర్మాణం పూర్తి అయిన అంగన్‌వాడీ భవనం మిగిలిన పనులను ప్రభుత్వం పూర్తి చేసింది. ఈ భవనాన్ని గురువారం నగర మేయర్ పునుకొల్లు నీరజ చేతుల మీదుగా ప్రారంభించారు.భవన నిర్మాణానికి సహకరించిన దాతలకు మేయర్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ ప్రాంతంలో మూడు అంగన్‌వాడీ కేంద్రాలు ఉండటంతో చిన్నారులకు కేంద్రం సమీపంలోనే అందుబాటులోకి రావడం వల్ల తల్లిదండ్రులకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో చిన్నారులకు గుడ్లు, బాలామృతం తదితర పోషకాహార పదార్థాలను మేయర్ చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో మేయర్‌తో పాటు స్థానిక కార్పొరేటర్ నాగండ్ల కోటేశ్వరరావు, డి ఇ ధరణి కుమార్, ఏ ఇ యాకుబ్ వలి, అంగన్‌వాడీ సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.




# అడవుల నుంచి నగరాలకు వామపక్ష తీవ్రవాద పట్టణ రూపాంతరం

హైదరాబాద్, నేటి శుభోదయ ::: ఒడిశాలోని రాయగడలో గిరిజనుల నిరసన, నోయిడాలో కార్మికుల ఆందోళన – ఇటీవల జరిగిన ఈ రెండు ఘటనలు ఒకే విధమైన లక్షణాన్ని సూచిస్తున్నాయి. వామపక్ష తీవ్రవాదం ( ఎల్ డబ్ల్యూ ఈ ) సమస్య కేవలం బస్తర్ అడవులతోనే ముగిసిపోలేదని, అది ఇప్పుడు పట్టణ ప్రాంతాలకు విస్తరిస్తోందని ఇవి స్పష్టం చేస్తున్నాయి. నేపథ్యం: రాయగడ నుండి నోయిడా వరకుఏప్రిల్ 7న, ఒడిశాలోని రాయగడ జిల్లా కాశీపూర్ సమీపంలో గిరిజన గ్రామస్తులకు, పోలీసులకు మధ్య జరిగిన ఘర్షణల్లో కనీసం 40 మంది భద్రతా సిబ్బంది, 25 మంది గ్రామస్తులు గాయపడ్డారు. విశ్వసనీయ నిఘా వర్గాల సమాచారం ప్రకారం, ఈ నిరసనల వెనుక సిపిఐ (మావోయిస్టు) అనుబంధ సంస్థల హస్తం ఉన్నట్లు తెలుస్తోంది. దీనికి కొన్ని రోజుల ముందే నోయిడాలో జరిగిన కార్మికుల నిరసన హింసాత్మకంగా మారింది. ఈ కేసులో ప్రధాన నిందితుడు ఆదిత్య ఆనంద్ – ఎన్ఐటి లో చదువుకున్న ఇంజనీర్. ఇతనికి 2022 నుండి లక్నో కేంద్రంగా పనిచేసే 'మజూర్ బిగుల్' అనే కార్మిక సంస్థతో సంబంధాలు ఉన్నట్లు తేలింది. విచారణలో దిశా స్టూడెంట్ ఆర్గనైజేషన్, రివల్యూషనరీ వర్కర్స్ పార్టీ ఆఫ్ ఇండియా, నవజవాన్ భారత్ సభ వంటి వామపక్ష పట్టణ సంస్థలతో కూడా అతనికి సంబంధాలు ఉన్నాయని బయటపడింది. పైకి ఇవి విడివిడి ఘటనలుగా కనిపించినప్పటికీ, వీటి వెనుక ఉన్న లోతైన వ్యూహం ఆందోళన కలిగిస్తోంది. మార్చి 31, 2026న భారతదేశం సాయుధ నక్సలిజం ముగిసిందని అధికారికంగా ప్రకటించినప్పటికీ, మావోయిస్టు ఉద్యమం పూర్తిగా కనుమరుగవలేదు. అది అడవుల్లోని తన పాత రూపాన్ని వదిలి, నగర వాతావరణానికి అనుగుణంగా కొత్త రూపాన్ని సంతరించుకుంటోంది. వ్యూహాత్మక మార్పు: యాదృచ్ఛికం కాదు పట్టణ మావోయిజం అనేది అనుకోకుండా జరుగుతున్న మార్పు కాదు. ఇది మావోయిస్టుల పాత "మాస్ లైన్" సిద్ధాంతానికి (ప్రజల్లో అసంతృప్తిని రాజేసి మద్దతు పొందడం) ఇచ్చిన ఆధునిక రూపం. సైనికపరంగా ఎదురుదెబ్బలు తగిలిన తర్వాత అనుసరిస్తున్న వ్యూహం ఇది. గతంలో పట్టణ నెట్వర్క్ కేవలం లాజిస్టిక్స్, ఆర్థిక సాయం, న్యాయ పోరాటాలకు మాత్రమే పరిమితమయ్యేది. కానీ 2026 తర్వాతి పరిస్థితుల్లో, ఇది కేవలం సహాయక వ్యవస్థగా కాకుండా, ఉద్యమ పునరుద్ధరణకు ప్రధాన వేదికగా మారుతోంది. నోయిడా ఘటన ఈ కొత్త వ్యూహానికి నిదర్శనం. క్యూ ఆర్ కోడ్ల ద్వారా నిరసనకారులను వాట్సాప్ గ్రూపుల్లోకి చేర్చడం, అక్కడ భావోద్వేగపూరిత సందేశాలతో వారిని హింసకు ప్రేరేపించడం వంటివి జరిగాయి. ఇది సహజంగా వచ్చిన ఆగ్రహం కాదు; ఒక పద్ధతి ప్రకారం సృష్టించిన అలజడి. అడవుల్లో మావోయిస్టులు అనుసరించే సమాచార వ్యవస్థకు ఇది డిజిటల్ రూపం. నగరాలు: కొత్త నియామక కేంద్రాలు పట్టణ భారతదేశంలో ప్రస్తుతం నెలకొన్న మూడు పరిస్థితులు ఈ సిద్ధాంత వ్యాప్తికి అనుకూలంగా ఆశల ఉచ్చు (అస్ప్రేటన్స్ ట్రాప్ ): మొదటి తరానికి చెందిన విద్యావంతులైన యువత తమ అంచనాలకు తగ్గ ఉద్యోగ అవకాశాలు లేక తీవ్ర నిరాశలో ఉన్నారు. ఈ అసంతృప్తిని తీవ్రవాదం వైపు. డిజిటల్ గ్యాప్ స్మార్ట్‌ఫోన్లు, ఇంటర్నెట్ ద్వారా సమాచారం అందరికీ చేరుతున్నా, ఆర్థిక అసమానతలు ఇంకా తొలగలేదు. ఈ అంతరాన్ని ఉపయోగించుకుని ప్రభుత్వంపై ద్వేషం పెంచేందుకు తీవ్రవాద సంస్థలు ప్రయత్నిస్తున్నాయి. పరిష్కారం కాని సమస్యలు: గిరిజన భూముల వివాదాలు, అటవీ హక్కులు, కాంట్రాక్ట్ కార్మికుల ఇబ్బందులు ఇంకా కొనసాగు తున్నాయి. రాయగడ వంటి చోట్ల ఈ సమస్యలే మావోయిస్టులకు పెట్టుబడిగా మారుతున్నాయి. చరిత్ర నేర్పే పాఠం పెరూలోని సైనింగ్ పాత్', టర్కీలోని ' డి హెచ్ కె పి – సి ' వంటి సంస్థలు కూడా గ్రామీణ ప్రాంతాల్లో పట్టు కోల్పోయిన తర్వాత పట్టణ నెట్వర్క్‌గా రూపాంతరం చెందాయి, సైనిక విజయాలు సిద్ధాంతాన్ని పూర్తిగా తుడిచిపెట్టలేవు. ఆ సిద్ధాంతం తన రూపాన్ని మార్చుకుని మళ్లీ వస్తుంది. భారతదేశంలో నగరాల్లో ఉన్న విద్యావంతులైన మద్దతుదారులను గుర్తించడం, పర్యవేక్షించడం భద్రతా బలగాలకు పెద్ద సవాలు. నూతన వ్యూహం అవసరం అడవుల్లో మావోయిస్టులను అణిచివేసేందుకు వాడిన 'సెర్చ్ ఆపరేషన్లు' నగరాల్లో పనికి రావు. ఇక్కడ నిఘా వ్యవస్థ బలోపేతం కావాలి. డిజిటల్ ఫోరెన్సిక్స్ ద్వారా సోషల్ మీడియాలో జరుగుతున్న ర్యాడికలైజేషన్ను అరికట్టాలి. అన్నింటికంటే ముఖ్యంగా, పాలనలో లోపాలను సరిదిద్దాలి. కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు, భూ హక్కులు, యువతలో ఉన్న ఆశాభంగాన్ని పరిష్కరించినప్పుడే ఈ సమస్యకు శాశ్వత ముగింపు లభిస్తుంది. 2026 మార్చి 31తో ఒక యుద్ధం ముగిసింది, కానీ మరో యుద్ధం ప్రారంభమైంది. బస్తర్లో తుపాకీ పట్టిన మావోయిస్టు భద్రతా సమస్య అయితే, నగరంలో స్మార్ట్‌ఫోన్, న్యాయ పరిజ్ఞానంతో వ్యవస్థను సవాలు చేసే నిర్వాహకుడు అంతకంటే క్లిష్టమైన పాలనా సమస్యగా వుంది.